
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 323 పేజీలు: 12 వెల: 6.50

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# 'క్వాంటం'లో ఏపి కీలకం

## అమెరికాకు సిలికాన్ తరహాలో భారత్‌కు క్వాంటం వ్యాలీ
## రెండేళ్లలో అమరావతి నుంచే క్వాంటం పరికరాల ఉత్పత్తి
## పరిశోధనలో నోబెల్ సాధిస్తే 100కోట్లు ఇస్తా
## 'టాక్ బై సిబిఎన్'లో సిఎం చంద్రబాబు



**విజయవాడ డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ దేశంలో క్వాంటం టెక్నాలజీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం సహా దాని అనుబంధ రంగాల్లో నిపుణులను తయారు చేసేలా తాము కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఏపీ ప్రభుత్వం, వైసర్, క్యూబిట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా వేల మంది టెక్ విద్యార్థులతో ముఖ్యమంత్రి క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి నిర్వహిస్తున్న అతిపెద్ద శిక్షణా కార్యక్రమంలో డిజిటల్ మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన విజన్‌ను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమానికి క్వాంటం ప్రోగ్రామ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్న వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అమెరికా నుంచి వైసర్ సంస్థ ప్రతినిధులు, క్యూబిట్, ఐబీఎం సంస్థల ప్రతినిధులతో పాటు ఆంధ్రాయూనివర్సిటీ సహా వేర్వేరు ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలల విద్యార్థులు, ప్రొఫెసర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. క్వాంటం మెకానిక్స్, అల్గారిథమ్స్ లాంటి అంశాల్లో 10 లక్షల మంది నిపుణుల్ని, క్వాంటం సాఫ్ట్వేర్, హార్డ్ వేర్ రంగాల్లో 3లక్షల మందిని, అడ్వాన్స్‌డ్ రీసెర్చిలో 1 లక్ష మంది నిపుణుల్ని తయారు చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు. క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ'ఐటీ విప్లవం అందిపుచ్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటీ నిపుణుల్ని తయారు చేసి ప్రపంచానికి అందించాం. సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హబ్ గా ఎదిగింది. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, అరవింద్ కృష్ణ లాంటి భారతీయులే గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నారు. విశాఖలోనూ ఇప్పుడు గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. గతంలో ఐటీఈఎస్ లాంటి సేవల్ని వివిధ దేశాలకు ఇక్కడి నుంచే అందించాం. విశాఖ ఇప్పుడు డేటా సెంటర్లకు గ్లోబల్ హబ్ గా మారుతోంది. ఇక్కడి నుంచే సబ్ సీ కేబుల్ లాంటి వ్యవస్థ కూడా ఏర్పాటు అవుతోంది. అమరావతి నాలెడ్జి ఎకానమీ, క్వాంటం వ్యాలీగా ఉంటుంది. తిరుపతి స్పేస్ సిటీగా నిర్మితం అవుతుంది. అనంతపురం, కడప లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ ఏరో స్పేస్ కేంద్రాలుగా ఉంటాయి. విశాఖ చెన్నై, చెన్నైబెంగుళూరు, బెంగుళూరు హైదరాబాద్ >>2

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో
# భారీగా ఎసిబి సోదాలు

### 4 చోట్ల క్రిమినల్ కేసులు
### పలు కీలకపత్రాలు, దస్తావేజులు స్వాధీనం
### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎసిబి అధికారులు విచారణ

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. ఆకస్మిక తనిఖీల్లో 4 చోట్ల క్రిమినల్ కేసులు ఏసీబీ అధికారులు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి చెందిన 14 ఇళ్లలో సోదాలు చేపట్టారు. నవంబరు 5,6 తేదీల్లోనూ పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. గత నెలలో సిబ్బంది నుంచి అధికారులు పెద్దమొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు. విశాఖ జగదాంబ సెంటర్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ మోహనరావు, ఇద్దరు సిబ్బంది ఇళ్లలో సోదాలు చేశారు. విజయనగరం జిల్లా భోగాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ పందిళ్లపల్లి రామకృష్ణ, ఐదుగురు సిబ్బంది ఇళ్లలో సోదాలు నిర్వహించగా అనంతపురం జిల్లా చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రసాద్‌బాబు, ఇతరులపై ఇళ్లలో సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ పంజా విసిరింది. తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. కార్యాలయంతో పాటు విజయవాడ భవానీపురంలో నివాసం ఉంటున్న ఇంఛార్జ్ సబ్ రిజిస్టర్ మహమ్మద్ ఇంట్లో తనిఖీలు చేశారు. కొండపల్లిలో జూనియర్ అసిస్టెంట్ దివ్య నివాసంలోనూ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. విజయనగరం జిల్లాలోని భోగాపురం, ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, నెల్లూరు జిల్లాలోని స్టోన్‌హౌస్‌పేట, విశాఖపట్నం జిల్లాలోని మధురవాడ, పల్నాడు జిల్లా నరసరావుపేట తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనిశా అధికారులు తనిఖీలు >>2

# వ్యర్థాల నుంచి ఇంధనం

### వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు
### కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూలులో ప్లాంట్ల ఏర్పాటు
### మంత్రి నారాయణ సమక్షంలో కుదిరిన ఒప్పందాలు



**విజయవాడ, డిసెంబరు 23, ప్రభాతవార్త** ప్రతినిధి రాష్ట్రంలోని ప్రముఖ మున్సిపాలిటీ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను ఇందనంగా మారుస్తూ శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూలు మున్సిపల్ ప్రాంతాల్లో స్థాపించబడనున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి, వాటిని ఇంధనంగా మార్చే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణాల శుభ్రత, పునరుత్పత్తి శక్తి వనరుల అభివృద్ధి సాధనకు వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషించనున్నాయి అని అన్నారు. ఈ ఒప్పందాల ప్రకారం నెల్లూరు, కడప, కర్నూలు ప్లాంట్లకు ఏపీఎస్పీడీసీఎల్, కాకినాడ ప్లాంట్‌కు ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదిరాయన్నారు. డిస్కంల తరఫున ఆంధ్రప్రదేశ్ పవర్ పర్చేజ్ కోఆర్డినేషన్ కమిటీ ప్రభుత్వం తరఫున స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ సమన్వయం చేపట్టాయన్నారు. ఈ ప్లాంట్లు జిందాల్ మరియు ఆంటోని లారా కంపెనీల ఆధ్వర్యంలో నిర్మాణం మరియు నిర్వహణ జరుగనున్నాయన్నారు. కాకినాడ (రామేశ్వరం)లోని 21 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 957 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యేప్రాజెక్టను మరియు నెల్లూరు (దొంతాలి)లో 9 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 604 టన్నులు వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 12 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టను జిందాల్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కడప (కొలుములపల్లి)లో 18 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విదంగా 781 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టను మరియు కర్నూలు (గార్వేయపురం) లో 13 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 751 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టను ఆంటోని లారా కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నాలుగు ప్లాంట్లు ప్రతి రోజూ సుమారు 3,093 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలనుప్రాసెస్ చేయనున్నాయన్నారు. టెండర్ల దశలో విజయవాడ, తిరుపతి ప్లాంట్లు 1600 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయనున్నాయన్నారు. ఇప్పటికే గుంటూరు, విశాఖపట్నం లలో ఆపరేషన్‌లో ఉన్న ప్లాంట్ల ద్వారా 2800 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయడం జరుగుచున్నదని, తద్వారా 35 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం ఈ ఎనిమిది ప్లాంట్లు కలిపి 7,493 టన్నుల చెత్తను శక్తిగా మారుస్తూ 119 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. >>2



## వైకుంఠ దర్శనాలకు
# భారీ ఏర్పాట్లు

### టోకెన్, టిక్కెట్‌లేని భక్తులకు సర్వదర్శనం, ప్రత్యేక దర్శనాలు రద్దు: టిటిడి ఇఒ సింఘాల్

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు పకడ్బందీ ఏర్పాట్లుచేసినట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు తెరచి వుంచే వైకుంఠద్వార దర్శనాలకు సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. రెండునెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రత ఏర్పాట్లు, అన్నప్రసాదాలు, వసతి, క్యూలైన్ల నిర్వహణ,పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. మంగళవారం తిరుమల ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం అనంతరం ఆలయం వెలుపల ఇఒ సింఘాల్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి ,సామాన్య భక్తులకు పెద్దపీటవేస్తూ కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠఏకాదశి, 31 వైకుంఠద్వాదశి పర్వదినాలతోబాటు జనవరి 1వతేదీ సామాన్యభక్తులకు ఇడిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు జారీచేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఐదురోజులపాటు ఇడిప్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించామన్నారు. మొదటి మూడురోజులకు 1.89లక్షలమంది భక్తులను ఇడిప్‌ద్వారా ఎంపికచేసి స్లాట్‌ల వారీగా టోకెన్లుకేటాయించామన్నారు.

**నిర్దేశిత సమయానికే దర్శనానికి రావాలి:** వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడురోజులకు టోకన్లు పొందిన భక్తులు నిర్ధేశించిన తేదీ, సమయానికి తిరుమలలో క్యూలైన్లకు చేరుకోవాలన్నారు. సమయం ప్రకారమూ భక్తులు దర్శనానికి వస్తే రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని చెప్పారు.

**టోకెన్,టిక్కెట్ లేనిభక్తులకు సర్వదర్శనంలో:** జనవరి 2వతేదీ నుండి 8వరకు ఎలాంటి దర్శన టిక్కెట్, టోకెన్ లేని భక్తులకు వైకుంఠమ్ 2 నుండి సాధారణసర్వదర్శనంలో అనుమతించి స్వామి వారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని ఇఒ సింఘాల్ తెలిపారు. చివరి వారంరోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాలకు, శ్రీవాణి టిక్కెట్‌లు ఆన్‌లైన్‌లో జారీచేయడం జరిగిందన్నారు.

స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలు కల్పించామని, ఇందుకు ఆన్‌లైన్‌లో రోజుకు ఐదువేల టోకెన్లు 30వతేదీ జారీచేయనున్నట్లు చెప్పారు. అన్నప్రసాదాలు విరివిగా అందించేలా ఏర్పాట్లుచేశామన్నారు. భద్రతపరంగా తిరుమలలో 3,500మంది పోలీసులు, 1,150మంది టిటిడి విజిలెన్స్ అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేశామన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ద్వారా ఎప్పటికప్పుడు క్యూలైన్లను, తిరుమలలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందించామని ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు.



## మార్చి 16 నుంచి
# టెన్త్ పరీక్షలు
### హాజరు కానున్న 6.23లక్షల విద్యార్థులు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో మార్చి 16 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగునున్నాయి, 2025-26విద్యాసంవత్సరంలో 6.23 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారు. నామినల్ రోల్, పరీక్ష ఫీజు చెల్లింపు దాదాపుగా పూర్తి కావడంతో ప్రభుత్వ పరీక్షల విభాగం తుది జాబితాను రూపొందించింది. ఈ సంవత్సరం అత్యధికంగా కర్నూలు జిల్లా నుంచి 33,930 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఆ తర్వాత 31,979 మంది అనంతపురం జిల్లా నుంచి పరీక్షలు రాయనున్నారు. 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల టైమ్‌టేబుల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసింది. >>2

## 'పల్లె వెలుగు'కు
# ఎసి బస్సులు!

### వచ్చే యేడాది కొత్తగా 1450ఎలక్ట్రిక్ బస్సులు
### పుష్కరాల కోసం గోదావరి జిల్లాల్లో ముందుగా ఛార్జింగ్ స్టేషన్లు

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త:** ఏపిఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు'కు చెందనివైనా తప్పనిసరిగా ఏసివే ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1450బస్సులు కూడా ఈవినే కొనుగోలుచేయాలని స్పష్టం చేశారు.రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని గోదావరి జిల్లాల్లో ఈవి చార్జింగ్ స్టేషన్లు ముందుగా ఏర్పాటు చేయాలని వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపిఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్డు మ్యాప్‌పై సచి వాలయంలో మంగళవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు.వచ్చే ఐదేళ్ళలో 8819డిజీల్ బస్సులస్థానంలో ఈవి బస్సులను ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.ఇంకా 8ఏళ్ళ కన్నా ఎక్కువ కాల పరిమితి ఉన్న బస్సులను ఈవీలుగా మార్పిడి చేయాలని నిర్ధేశించారు.ప్రయాణీలకు అవసరాలు తీర్చేలా,సౌకర్యాలు మెరుగయ్యేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు.స్త్రీశక్తి -మహిళలకు ఉచిత బస్సుప్రయాణ పథకంతో తలెత్తిన రద్దీకీ తగినట్లుగా నూతన బస్సులు ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు.

**పర్యావరణ రహితంగా ప్రజా రవాణా:** రాష్ట్రంలో పర్యావరణహితమైన ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈవి బస్సులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. 2030నాటికి దశలవారీగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్, సీఎన్జీ బస్సులను మాత్రమే నిర్వహించాలన్నారు.దీంతో కాలుష్యం >>2



# నింగిలోకి నేడే 'బ్లూ బర్డ్'
### ఉదయం గం.8.54కు రాకెట్ ప్రయోగం

**సూళ్లూరుపేట, డిసెంబరు23 ప్రభాతవార్త:** ఇస్రో మరో మైలురాయిని అధిగమించేందుకు సిద్ధమవుతోంది. ఇస్రో బాహుబలిగా పేరొందిన ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన వాణిజ్య ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2 ఈ నెల 24న శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఉదయం 8గంటల 54 నిమిషాలకు నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి తుదిపరీక్షలు నిర్వహించి ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగుతోంది. 24గంటల అనంతరం బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రయోగం జరగనుంది.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం
# 'కరెంటోళ్ల జనబాట'
### వినియోగదార్ల సమస్యలకు సత్వర పరిష్కారం



**తిరుపతి, డిసెంబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి సర్కిల్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల్లోని వినియోగదారులకు 24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం, లోవోల్టేజ్ సమస్యను అధిగమించడం, విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడడం ప్రధానంగా కరెంటోళ్ళ జనబాటకు ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి శ్రీకారం చుట్టారు. వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది. వినియోగదారులతో విద్యుత్‌శాఖ మమేకమై తొలి రోజు 28,672 సమస్యల గుర్తించారు. ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వినూత్నంగా ప్రవేశపెట్టిన కరెంటోళ్ళ జనబాట కార్యక్రమం సంస్థ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లోని 464 గ్రామాల్లో మంగళవారం ప్రారంభమైంది. సంస్థ రూపొందించిన వినూత్న కార్యక్రమం కరెంటోళ్ళ జనబాటను రాష్ట్ర ఇంధన శాఖామంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇటీవల లాంఛనంగా ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య, కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ స్థాయిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తమ సిబ్బందితో నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతోంది. అదేవిధంగా సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆయా గ్రామాల్లో కరెంటోళ్ళ జనబాటను పర్యవేక్షించడం జరుగుతుంది. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్దేశిత గ్రామాల్లో 11 కెవి, ఎల్‌టి, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించడం, విద్యుత్తు లైనుకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, వాలిపోయిన స్తంభాలను సరిచేయడం, కిందకి వేలాడే విద్యుత్తు లైనులను సరి చేయడం, ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా కంచెను ఏర్పాటు చేయడం తదితర సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయి. ఆయా సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పీఎం సూర్యఘర్ పథకం పై అవగాహన కల్పిస్తున్నట్లు శివశంకర్ లోతేటి తెలిపారు.



డార్జిలింగ్ ప్రమాదంలో
## లాన్స్ నాయక్ రాజశేఖర్ మృతి
శోకసముద్రంలో ఆలమూరు
2లో



## 'సుప్రీం' ఎసిజిగా కనకమేడల రవీంద్రకుమార్

## భారత్, పాక్ యుద్ధం ఆపింది నేనే
9లో
మళ్లీ చెప్పిన ట్రంప్

24-12pg2exHMNWJQE 2_24-12pg2exHMNWJQE.qxd 23/Dec/25 11:49 PM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ‘క్వాంటం’లో ఏపి కీలకం

>> కారిడార్లు అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా మారుతున్నాయి. ఏపీని క్వాంటంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తున్నాం. వచ్చే 20 ఏళ్లలో దేశవ్యాప్తంగా రాష్ట్రాభివృద్ధికి ఇప్పుడే కార్యరూపం ఇస్తున్నాం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ద్వారా ఓ ఎకో సిస్టమ్ ను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష ్యం. భారత్ లో నైపుణ్యాలు ఉన్నప్పటికీ, క్వాంటం రంగంలో మరింత పెట్టుబడులు రావాల్సి ఉంది. నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా పెద్ద ఎత్తున ఈ రంగంలో పెట్టుబడులు, పరిశ్రమలు కల్పన కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఐటీ విప్లవం లాగా ప్రపంచవ్యాప్తంగా క్వాంటం విప్లవాన్ని కూడా భారతీయులు అందిపుచ్చుకోవాల్సి ఉంది. వైద్యం, విద్యుత్, సుస్థిర వ్యవసాయం, ఫైనాన్షియల్ మోడలింగ్, మెటీరియల్స్ డిస్కవరీ, వెదర్ ఫోర్ కాస్టింగ్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలు మానవాళికి ఉపకరిస్తాయి. ఏఐ, క్వాంటం, శాటిలైట్, డ్రోన్ లాంటి టెక్నాలజీలతో వివిధ రంగాల్లో సుస్థిర సాధించే అవకాశం ఉంటుంది. అతి తక్కువ వ్యయంతోనే ప్రజలకు సేవలు అందించవచ్చు. క్వాంటం టెక్నాలజీ ద్వారా పరిశోధనలకు ఆకాశమే హద్దు.“ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**మన పరిశోధనలు నోబెల్ స్థాయికి చేరేలా క్వాంటం టెక్నాలజీ** ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించాం. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వంద కోట్లు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నాం. మన పరిశోధనలు ఆ స్థాయిలో ఉండేలా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఉపకరిస్తుంది. అందుకే అమరావతిలో క్వాంటం ఎకోసిస్టం వచ్చేలా ప్రణాళిక చేశాం.

**మూడు దశాబ్దాల క్రితమే ఐటీ విజన్ తో విప్లవాత్మక మార్పు:** 25 ఏళ్ల క్రితం ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. అమెరికాకు సిలికాన్ వ్యాలీ లాగే భారత్ క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉంది. క్రీస్తు పూర్వం 2500లోనే భారతీయులు అర్బన్ ప్లానింగ్ చేశారు. ఆయుర్వేద, తక్షశిల, నలంద యూనివర్సిటీలు, సిల్క్ రూట్ లాంటి అంశాలే దీనికి నిదర్శనం. గణితంలో జీరోను, అడ్వాన్స్డ్ అస్ట్రానామీ లాంటి రంగాల్లో ఎప్పుడో నైపుణ్యాన్ని భారతీయులు సాధించారు. 2 వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం భారత్ నుంచే వచ్చేది. ఇప్పుడు 4వ అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా భారత్ ఉంది. ఈ కార్యక్రమానికి ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్లు ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ కామకోటి, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్ సహా వివిధ సంస్థల నిపుణులు హాజరయ్యారు. క్వాంటం టెక్నాలజీ ప్రోగ్రామ్‌ను సమర్థంగా నిర్వహిస్తున్న ఐటీశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, సీఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్నలను ముఖ్యమంత్రి అభినందించారు.



# లక్నో వారణాసి హైవేపై యాక్సిడెంట్

## దట్టమైన పొగమంచుతో ఢీకొంటున్న వాహనాలు

**లక్నో, డిసెంబరు23:** ఉత్తరాది రాష్ట్రాల్లో చలితీవ్రత పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరాఖండ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దట్టంగా పొగమంచు కురుస్తోంది. ఈ పొగ మంచు కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. తాజాగా పొగమంచు తీవ్రతకు విజిబిలిటీ పడిపోవడంతో లక్నోవారణాసి హైవేపై ప్రమాదం చోటు చేసుకుంది. పలు వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. ఉత్తర ప్రదేశ్ లోని అమేథీ జిల్లాలో గల జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ పొగమంచుకు రోడ్డుపై వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో అమేథీసుల్తాన్‌పూర్ మలుపు సమీపంలో ఓ ట్రక్కు రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీ కొట్టింది. ఆ తర్వాత మరో మూడు ట్రక్కులు, ఒక కారు, బస్సు ఒకదానికొకటి ఢీ కొన్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వివేక్ సింగ్ తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా16 మంది గాయపడ్డట్లు చెప్పారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఢీకొన్నవాహనాలను యంత్రాల సాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ నేపథ్యంలో వాహనదారులకు పోలీసులు కీలక విజ్ఞప్తి చేశారు. పొగమంచు పరిస్థితుల కారణంగా విజిబిలిటీ సరిగా లేదని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# టెక్సాస్‌లో కుప్పకూలిన మెక్సికో నేవీ చిన్నవిమానం



**టెక్సాస్, డిసెంబరు 25:** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. టెక్సాస్‌లోని గాల్వెస్టన్ సమీపంలో మెక్సికన్ నేవీకి చెందిన చిన్న విమానం కూలింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉండటం గమనార్హం. యాక్సిడెంట్‌లో గాయపడిన వారిని వైద్యం కోసం తరలిస్తున్న సమయంలో విమానం కూలిపోయిందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 8 మంది ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు మెక్సికన్ నేవీకి చెందిన సిబ్బంది కాగా, మిగిలిన నలుగురు సాధారణ పౌరులు. ప్రమాదంలో గాయపడిన చిన్నారిని చికిత్స కోసం తరలిస్తుండగా విమానం కూలిపోయిందని అధికారులు వెల్లడించారు. విమానం కూలిపోయిన వెంటనే అమెరికా కోస్ట్ గార్డ్, స్థానిక పోలీసు విభాగాలు, అత్యవసర సేవా బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. గాల్వెస్టన్ బే ప్రాంతంలో విజిబులిటీ తక్కువగా ఉండటం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే అసలు కారణంపై ఇంకా స్పష్టత రాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు సంయుక్తంగా దర్యాప్తు ప్రారంభించాయి. కాగా, మృతుల కుటుంబాలకు మెక్సికన్ ప్రభుత్వం సంతాపం ప్రకటించింది.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై పెచ్చుమీరుతున్న దాడులు

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటర్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బంగ్లాదేశ్‌లో చోటుచేసుకుంటున్న హింస పట్ల యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుటెర్రస్ ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ వ్యక్తిని కొట్టి చంపిన ఘటన పట్ల ఆయన రియాక్ట్ అయ్యారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలు ఆందోళన కలిగిస్తున్న విషయం వాస్తవమే అని యూఎన్ సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్న అంశంపై స్పందన కోరగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ అయినా మరే ఇతర దేశమైనా, మెజార్టీకి చెందని ప్రజలు సురక్షితంగా ఉండాలని, బంగ్లాదేశీయులందరూ సేఫ్‌గా ఉండాలని, దేశంలోని ప్రతి పౌరుడు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని విశ్వాసంతో ఉన్నట్లు దుజారిక్ తెలిపారు. బంగ్లాదేశ్‌లోని అనేక మీడియా సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మీడియా సంస్థలను టార్గెట్ చేయడంలో తమ జీవన హక్కు ప్రమాదంలో పడినట్లు బంగ్లా జర్నలిస్టులు ఆరోపించారు. బంగ్లా మీడియా ప్రస్తుతం దీన అవస్థలో ఉన్నదని, భావస్వేచ్ఛను హరించారని జర్నలిస్టులు పేర్కొన్నారు. ఢాకాలో ఉన్న ప్రోతమ్ ఆలో, ద డెయిలీ స్టార్ వార్తాపత్రికల ఆఫీసులకు నిప్పు పెట్టిన ఘటన నేపథ్యంలో పలువురు ఎడిటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫీసులకు నిప్పుపెట్టిన సమయంలో చాలా మంది జర్నలిస్టులు లోపలే చిక్కుకుపోయారని, పోలీసులు ఫైర్ సర్వీసులను రాకుండా అడ్డుకున్నారని ఎడిటర్లు ఆరోపించారు.

# మార్చి 16 నుంచి టెన్త్ పరీక్షలు

>> 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సమయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు. మార్చి 16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘికశాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న ఓఎస్ఎస్సీ సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం విద్యార్థుల్లో 94 మంది ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాయనున్నారు. అయితే పరీక్షలకు ఇన్విజిలేటర్ల కేటాయింపులో ప్రభుత్వ పరీక్షల విభాగం ఈ ఏడాది కొత్త మార్పులు చేపట్టింది. పరీక్షల నిర్వహణకు ఆన్‌లైన్ విధానం ద్వారా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు పరీక్షల విధులను కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు డిజిటల్ రూపంలో లీప్ యాప్ ద్వారా సిబ్బందికి అందజేస్తారు. మూల్యాంకనంలో మార్కుల లెక్కింపులో తప్పులు లేకుండా ఉండేందుకు ఈ సారి ట్యాబ్‌ల ద్వారా మార్కులు నమోదు చేయడానికి సర్వం సిద్ధం చేశారు. సహాయ ఎగ్జామినర్ నమోదు చేసిన మార్కులను చీఫ్ ఎగ్జామినర్ మరోసారి పరిశీలిస్తారు. గత పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మార్కుల నమోదులో తప్పులు, కూడికలు వెలుగు చూడడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పరీక్షలకు ఇన్విజిలేటర్ల కేటాయింపులో ప్రభుత్వ పరీక్షల విభాగం ఈ ఏడాది కొత్త మార్పులు చేపట్టింది. పరీక్షల నిర్వహణకు ఆన్‌లైన్ విధానం ద్వారా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు పరీక్షల విధులను కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు డిజిటల్ రూపంలో లీప్ యాప్ ద్వారా సిబ్బందికి అందజేస్తారు. మూల్యాంకనంలో మార్కుల లెక్కింపులో తప్పులు లేకుండా ఉండేందుకు ఈ సారి ట్యాబ్‌ల ద్వారా మార్కులు నమోదు చేయడానికి సర్వం సిద్ధం చేశారు. సహాయ ఎగ్జామినర్ నమోదు చేసిన మార్కులను చీఫ్ ఎగ్జామినర్ మరోసారి పరిశీలిస్తారు. గత పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మార్కుల నమోదులో తప్పులు, కూడికలు వెలుగు చూడడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది పదో తరగతి ప్రశ్నాపత్రంలో కొన్ని మార్పులు చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం సమీక్ష, జ్ఞానం అంచనా, విశ్లేషణ (పరాఖ్) విధానంలో ఈ ఏడాది పదో తరగతి ప్రశ్నపత్రాల్లో స్వల్ప మార్పులు చేశారు. ఈ నేపథ్యంలో బ్లూప్రింట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడంతో పాటు ఇప్పటికే పాఠశాలలకు పంపించారు.

# ‘పల్లె వెలుగు’కు ఎసి బస్సులు!

>> తగ్గడమే కాకుండా సంస్థపై ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు.ఈ బస్సుల మెయింటెనెన్స్ ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించాలన్నారు.స్వయం సమృద్ధి సాధించేలా రైల్వే శాఖ తరహాలో ఏపిఎస్ఆర్టీసీ కార్గో రవాణాపై మరింత దృష్టి పెట్టాలన్నారు.పీఎం-ఈ బస్ సేవా పథకం కింద 750ఈ-బస్సులు రాష్ట్రానికి అందిస్తుందని అలాగే తిరుమల-తిరుపతికి మరో 300ఈ-బస్సులు ఇచ్చేందుకు కూడా కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. థింక్ గ్యాస్ సంస్థ భాగస్వామ్యంతో చిత్తూరు-వెల్లూరు మార్గంలో నడిపే డీజిల్ బస్సులను సిఎన్జీగా మార్చే పైలట్ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమైందని అధికారులు చెప్పారు.

# పన్నుల కోసం జనాభాను పెంచొద్దు: హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారిక జనాభా లెక్కలకు ప్రభుత్వాలు వేర్వేరు నిర్వచనాలు చెప్పడానికి వీల్లేదని హైకోర్టు పేర్కొంది. చట్టంలో నిర్దేశించిన జనాభా నిర్వచనాన్ని మార్పులు చేర్పులు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అధికారిక జనాభా లెక్కల ఆధారంగానే బార్లకు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను వసూలు చేయాలంది. శాస్త్రీయ ప్రామాణికతను పాటించి తీరాలని తేల్చి చెప్పింది. 2011 తర్వాత జనాభా గణన జరగలేదని చెప్పి ఆ సంఖ్యను ఎట్టిపరిస్థితుల్లోనూ పెంచడానికి వీల్లేదంది. చట్ట ప్రకారం అందుబాటులో ఉన్న 2011 జనగణననే ప్రామాణికంగా తీసుకునే రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఖరారు చేయాలంది. 50 వేల కన్నా తక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలో రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.35 లక్షలను వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు తీర్పు వెలువరించారు. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 50 వేలు కంటే తక్కువగా ఉన్నందున సదరు ట్యాక్స్‌ను రూ.55 లక్షల నుంచి రూ.35 లక్షలకు సవరించాలంటూ లక్ష్మీ ్మ వెంకటేశ్వర రెస్టారెంట్ అండ్ బార్ యజమాని సిజి వెంకట సుబ్బయ్య చేసిన అభ్యర్థనకు కడప జిల్లా ఎక్సైజ్ అధికారి జారీ చేసిన ప్రొసీడింగ్స్ చెల్లవని తేల్చింది. వాటిని రద్దు చేసింది. ఎక్సైజ్ ట్యాక్స్‌ను రూ.35 లక్షలకు సవరించాలని పిటిషనరు సుబ్బయ్య వినతిని మరోసారి పున్ణపరిశీలన చేసి 6 వారాల్లో చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 2011 లెక్కల ప్రకారం 45,790 మంది. జనాభా 50 వేలకు పైబడి ఉందంటూ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.55 లక్షలుగా ఎక్సైజ్‌శాఖ అధికారులు ఖరారు చేయడాన్ని సుబ్బయ్య హైకోర్టులో సవాల్ చేసిన కేసులో తీర్పు వెలువడింది. మున్సిపల్ కమిషనరు జనాభా పెరుగుదలను 1.9 శాతంగా లెక్కించి మొత్తం జనాభాను 56,310గా నిర్ధారించడాన్ని తప్పుపట్టింది. ఈ లెక్కలకు ఏ విధమైన శాస్త్రీయ ప్రామాణికత లేదని తేల్చింది. అధికారిక జనాభా లెక్కలకు కొత్త నిర్వచనం ఎలా చెబుతారని ప్రశ్నించింది. తమ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుని పిటిషనరు వినతిని 6 వారాల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది.



మంగళవారం పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తున్న మాజీ సిఎం జగన్

# ప్రతి ఒక్కరూ పోరాటపటిమతో ముందుకు వెళ్లాలి

## దారుణంగా వ్యవహరిస్తోన్న కూటమి ప్రభుత్వం: ప్రజా దర్బార్‌లో మాజీ సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు 23 ప్రభాత వార్త :** ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకొని ముందుకు సాగాలి అని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల మూడు రోజులు పర్యటనలో భాగంగా మంగళవారం 4 గంటలకు జగన్ బెంగుళూరు నుంచి పులివెందులకు చేరుకున్నారు. పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో జగన్ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తో కలిసి కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమై వారి బాధలు, కష్టాలు, సమస్యలు వినీ నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని జగన్ సూచించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే సుధా, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, కోరముట్ల శ్రీనివాసులు, బద్వేల్ వైకాపా ఇంచార్జ్ గోవింద్ రెడ్డి ,మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ,జిల్లా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్:** ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం పాల్గొనన్నారు. ఇడుపులపాయలోని ప్రార్థన మందిరంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ముఖ్య నేతలు పాల్గొని వచ్చే స్థానిక ఎన్నికల గురించి, జిల్లాలో జరుగుతున్న రాజకీయాలపై చర్చించనున్నారు.

# ఏకకాలంలో సబ్‌రిజిస్ట్రార్, మరో వ్యక్తి ఇళ్లల్లో ఎసిబి సోదాలు

## తెల్లవారుజామునే సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్, మరో వ్యక్తి అదుపులోకి

**చిలమత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజుల క్రితం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువైందని ముఖ్యమంత్రి పేషీకి ఫిర్యాదులు వెళ్లడంతో ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏసిబి అధికారులు పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సోదాల్లో అప్పుడు కార్యాలయంలో పట్టుబడిన అధికారులతో పాటు సబ్‌రిజిస్ట్రార్లకు సంబంధీకులైన వ్యక్తులు జరిపిన ఫోన్‌పే లావాదేవీలపై అనధికార చెల్లింపులు అంటూ ఏసిబి అధికారులు గుర్తించి విచారిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అప్పటి సత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్‌గా వున్న ప్రసాద్‌బాబును అనంతపురంలోని తన ఇంటిలో మంగళవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకోగా అతని మద్దతుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న చిలమత్తూరుకు చెందిన ఓ వ్యక్తిని తన ఇంటిలోనే అదుపులోకి తీసుకుని విచారించారు. దాదాపు ఏడు ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా అటు సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబు ఇంటిలో ఇటు ప్రైవేటు వ్యక్తి ఇంటిలో వేర్వేరుగా ఏసిబి అధికారులు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. సబ్‌రిజిస్ట్రార్‌కు మద్దతుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంటిలో సోదాలు నిర్వహించిన ఏసిబి అధికారులు ఆ వ్యక్తి కుటుంబసభ్యులకు చెందిన బ్యాంకు పాసుపుస్తకాలను, బాధితుని ఫోన్‌ను మరింత విచారణకై ఏసిబి అధికారులు వెంట తీసుకెళ్లారు. ప్రైవేటు వ్యక్తి ఇంటిలో ఏసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో ఆదాయానికి మించిన ఆస్తులు ఏవైనా వుంటే బహిరంగంగా ఏసిబి అధికారులు తెలిపేవారు. కాగా అలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడం తోనే పాసుపుస్తకాలు, ఫోన్‌ను వెంట తీసుకెళ్లారని ఇక్కడ అర్థమవుతోంది. రాష్ట్ర చరిత్రలో అవినీతికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించే ఏసిబి అధికారులు తాజాగా మద్దతుగా వున్న వ్యక్తి ఇంటిపై సోదాలు నిర్వహించడం సంచలనంగా మారింది. ఈ సోదాల్లో ఏసిబి ఇన్‌స్పెక్టర్ జయమ్మ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంలో కేసు నమోదైందా లేదా అన్నది ఏసిబి అధికారుల నుండే తెలియాల్సి ఉంది.



చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్‌గా వున్న ప్రసాద్‌బాబు ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్న ఏసిబి అధికారులు

# భారీగా ఎసిబి సోదాలు

>> చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ ఆకస్మిక దాడులు చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారులు మెరుపు దాడులు చేశారు. బయట వ్యక్తులను అనుమతించకుండా కార్యాలయం గేట్లు కూడా మూసేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కూడా తనిఖీ చేస్తున్నామని ఏసీబీ అధికారులు వివరించారు. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో విజయనగరం జిల్లా భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది ఇళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సబ్ రిజిస్ట్రార్ పందిళ్లపల్లి రామకృష్ణ సహా ఆరుగురు సిబ్బంది ఇళ్లలో తనిఖీలు చేసి పలు కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనధికార విధులు నిర్వహించే కనకరాజు ఇంటి నుంచి రూ.15 లక్షలు క్యాష్, 12 బ్యాంక్ పాసు పుస్తకాలతో పాటు ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. 20 రోజుల కిందట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేసిన తనిఖీల్లో అనిశా అధికారులకు, సబ్‌రిజిస్ట్రార్‌కు చెందిన ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించిన కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. వాటి ఆధారంగా సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ సహా మిగిలిన సిబ్బంది ఇళ్లల్లో ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబు అనంతపురంలో నివాసం ఉంటున్నారు. చిలమత్తూరులో ఉంటున్న సోమశేఖర్ అనే వ్యక్తి ద్వారా సబ్ రిజిస్ట్రార్‌కు నగదు లావాదేవీలు ఉన్నాయనే విషయమై గతంలో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాలతో ఇవాళ మళ్లీ ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. అనంతపురంలోని ప్రసాద్ బాబు ఇంట్లో, చిలమత్తూరు ఉంటున్న సోమశేఖర్ నివాసంలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నగదు బ్యాంకు లావాదేవీలు, ఇతర రికార్డులను పరిశీలించారు. డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలోని రాజహంస గోల్డ్ హోమ్స్‌లో ఉన్న చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు ఇంట్లో కూడా ఏసీబీ తనిఖీలు చేపట్టారు. బ్యాంకు లావాదేవీలు,ఇతర రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం ఆయా రికార్డుల ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. వీటి ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# వ్యర్థాల నుంచి ఇంధనం

>> రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధ శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్త ఈ ఏడాది అక్టోబరు 2కల్లా పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజూ సేకరించబడే చెత్తను ఎప్పటి కప్పుడు ప్రాసెస్ చేసి ఇంధనంగా మార్చే ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందాలు కురుర్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఈడిపి ఎండి కమలాకర్ బాబు, ఏపీపీసీసీ చీఫ్ జనరల్ మేనేజర్ డి. రాజేంద్ర ప్రసాద్, ఏపీఎస్పీడీసీఎల్ ఫ్ జనరల్ మేనేజర్ బి. ఉమాపతి, ఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎల్. మహేంద్రనాథ్, పిపిసిసి జనరల్ మేనేజర్ పి.ప్రభాకర్, జిందాల్ వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్ అధ్యక్షుడు ఎం.వి.చారి,ఆంటోని లారా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎన్.నారాయణరావు పాల్గొన్నారు.

# డార్జిలింగ్ ప్రమాదంలో లాన్స్ నాయక్ రాజశేఖర్ మృతి

## శోకసముద్రంలో ఆలమూరు

**పెనుమంట్ర, ప్రభాతవార్త:** మండలంలోని పొలమూరు చెందిన లాన్స్ నాయక్ రాజశేఖర్ పశ్చిమబెంగాల్ డార్జిలింగ్ సమీపంలోని టీస్టా నదిలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. గుండె నిండా దేశభక్తి త్యాగం నిండిన రక్తం ఈ జెండా అంటే అంకిత భావం కలబోసిన రూపమే నాయక్. సోమవారం శీతాకాలపు శిక్షణ నిర్వహిస్తుండగా ఇండియన్ ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న జవాన్ రాజ శేఖర్ మృతదేహాన్ని సుదీర్ఘ రెస్క్యూ ఆపరేషన్ తరువాత కనుగొన్నట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. దీంతో శేఖర్ సొంత గ్రామం ఆలమూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. బుధవారం ఆయన మృతదేహం స్వగ్రామానికి తరలించనున్నారు. ప్రమాదానికి సంబంధించి ఆర్మీ అధికారులు విచారణ చేపట్టనున్నారు. విజయవాడ నుండి మృతదేహాన్ని బుధవారం తీసుకువస్తారు. ఆయనకు సెల్యూట్ చేస్తూ ఆయన దేశ సేవలు చిరస్మరణీయమని చాటుతూ భారీ ర్యాలీని కూడా ఏర్పాటు చేశారు.

# ‘సుప్రీం’ ఎసిజిగా కనకమేడల రవీంద్రకుమార్

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలుఅప్పగించింది. సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం వహించే అదనపు సొలిసిటర్ జనరల్ గా ఆయనను మోదీ సర్కార్ నియమించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ పదవికి దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన న్యాయపదవుల్లో ఒక్కటిగా గుర్తింపు ఉంది.కనకమేడల రవీంద్ర కుమార్ నియామకం న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవానికి, సామర్థ్యానికి గుర్తింపుగా రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి.రాజకీయ జీవితంతో పాటు న్యాయరంగంలోనూ చురుకైన పాత్ర పోషించిన ఆయనకు ఇప్పుడు దేశస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించిన న్యాయ అంశాలపై కనకమేడల రవీంద్ర కుమార్ కీలక పాత్ర పోషించనున్నారు. రాజ్యాంగపరమైన కీలక వివాదాల్లో ప్రభుత్వ వాదనను ఆయన బలంగా వినిపిస్తారని కేంద్రం భావిస్తోంది. తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌ని కీలక పదవి వరించింది. సుప్రీం కోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్‌గా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆయన నియమితులవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## వారం - వర్జ్యం

24-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చవితి మ.1.08, మూల కార్తె
శ్రవణ ఉ.7.07, వర్జ్యం : ఉ.11.19-12.59
దు.ఉ.11.45 - 12.30
శుభసమయం : ఉ.9.30-10.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఇంటియందు శుభకార్యాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. పుస్తక పఠనం యందు ఆసక్తిగా వుంటారు. వస్త్రలాభం.

**వృషభం:** పాలసీ రెన్యువల్ పట్ల అప్రమత్తత వహించండి. చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు.సభలలో పాల్గుంటారు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆప్తుల నుండి సహాయ సహకారాలు అందు కుంటారు.

**సింహం:** సంబంధ బాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి. మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వాహనయోగం కలదు.

**కన్య :** అనుకోని అవకాశాలు దగ్గరకు వస్తాయి. దూరపు ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. సోదరుల కలయిక.

**తుల :** కాలానుగుణంగా పరిస్థితులను మార్చుకోగలుగుతారు. వృత్తి, ఉద్యోగాలు, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వస్త్రలాభం.

**వృశ్చికం:** కుటుంబ పురోభివృద్ధి. సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. స్పెక్యులేషన్ లాభించదు.

**ధనుస్సు:** కార్యాలయంలో సెలవు కోసం మీరు చేసే యత్నాలు ఫలవంతం కాకపోవచ్చు. ప్రయాణాలు.శుభకార్యాలలో పాల్గొంటారు.

**మకరం:** మధ్యవర్తితత్వాలు చేయడం, మానుకోవడం చెప్పదగిన సూచన. శుభ ఆహ్వానాలు అందుకుంటారు.వాహనయోగం.

**కుంభం:** ప్రయాణాలలో వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు పాటించడండి. నూతన పదవీ ప్రాప్తి కలుగుతుంది.ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆ పరిచయాలు మీకు అనుకూలంగా మారుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

24-12Pg3fBT 3 VJA_24-12Pg3fBT.qxd 24/Dec/25 12:16 AM Page 1



## ప్రభుత్వ రంగంలోని నిర్మాణ పనులకు సిమెంటు ధరలు తగ్గింపు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతి** నిధి: ప్రభుత్వ రంగంలో కొనసాగుతోన్న నిర్మాణ పనులకు వినియోగించే సిమెంటు ధరలను తగ్గిస్తూ ఏపీ గవర్నమెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. జీఎస్టి 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే పనులకు ఈ తగ్గింపు వర్తిస్తుంది. పిపిసి, ఒపిసి, పిఎస్సి తరహా సిమెంటుపై తాజా ధరలను ప్రకటించారు. పిపిసి సిమెంట్ ధర గతంలో బస్తా రూ.260 ఉండగా, దానిని ఇప్పుడు రూ.240గా ఖరారు చేశారు. అలాగే ఒపిసి సిమెంటు ధర రూ.270 ఉండగా, దానిని రూ.249, పిఎస్సి సి సిమెంటు ధర రూ.250 ఉండగా, దానిని రూ.231కు తగ్గించారు. అయితే ఉత్తరాంధ్ర జిల్లాలుగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మాత్రం తగ్గింపు తక్కువగా ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ జిల్లాల్లో పిపిసి సిమెంటు రూ.250, ఒపిసి సిమెంటు రూ.259, పిఎస్సి సిమెంటు రూ.241గా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది.

# తొలి మూడురోజులు టోకెన్లున్న భక్తులకే వైకుంఠ దర్శనం !



తిరుమలకొండకు వచ్చినా మిగిలిన భక్తులకు దర్శనాలు ఇవ్వం

అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాట్లు : చైర్మన్ నాయుడు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు తొలిమూడురోజులు డిసెంబర్ 30,31,జనవరి 1న దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతినిస్తామని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు స్పష్టమైన ప్రకటన చేశారు. ఆ మూడురోజులు ఎలాంటి టోకెన్లు లేని భక్తులు తిరుమలకొండకు వచ్చినా దర్శనాలు కల్పించ లేమని, ఆలయంలోపలకు అనుమతించడం కుదరని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ,దర్శనాలు టోకెన్లున్న వారికి మాత్రమేనని చైర్మన్ నాయుడు తేల్చిచెప్పారు. తిరుమలకు సాధారణంగానే భక్తులు వచ్చినా పైన ఏర్పాట్లు, విద్యుత్ అలంకరణలు, అదనపు ముస్తాబు చూసుకోవచ్చున్నారు. భక్తులను ఎవరినీ తిరుమలకు రావద్దని చెప్పడం లేదని, అయితే టోకెన్లు ఉన్న వారికి మాత్రమే దర్శనాలు ఉంటాయని భక్తులకు స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తులను అనుమతించే విషయం, ఏర్పాట్లు, వదంతులుపై మంగళ వారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బిఆర్‌నాయుడు మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకున్న చర్యలు, పటిష్టమైన విధానం అమలు,ఏర్పాట్లుపై వివరించారు. కొంతమంది సామాజిక మాధ్యమాల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశిన తిరుమలకు భక్తులు రావద్దని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అయితే టోకెన్లు లేని భక్తులకు దర్శనాలు చేయించలేమనే చెబుతున్నామన్నారు. గత ఏడాది చోటుచేసుకున్న సంఘటనలతో ఈ ఏడాది పూర్తిగా ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు జారీచేయడం జరిగిందన్నారు. తొలి మూడు రోజులకు 1.89లక్షల మంది సామాన్యభక్తులకు ఇ డిప్ ద్వారా టోకెన్లు కేటాయించామన్నారు. టోకెన్లలో ఉన్న వివరాల మేరకు భక్తులు ఆయారోజుల్లో నిర్ధేశిత సమయానికి రావాలని సూచించారు. గత మూడునెలల నుండి వైకుంఠ దర్శనాలకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలతో ఉన్నామన్నారు. ఇప్పటినుండే భక్తులకు విస్తృతస్థాయిలో అవగాహన ,చైతన్యం కల్పించేలా ప్రచారం చేయడం జరుగుతుం దన్నారు. తిరుమలకు నేరుగా భక్తులు వచ్చినా టోకెన్లు లేకుంటే దర్శనాలు ఉండవనేది తెలుసుకోవాలన్నారు. తిరుమలకు వచ్చి చిన్నపాటి ఇబ్బందులుకు గురికావద్దని ఆయన విజ్ఞప్తిచేశారు. భక్తులకు సేవచేయడానికి పద్ధతి ప్రకారం విధానాలను అమలుచేస్తున్నామన్నారు. తిరుమలకు వచ్చి ప్రశాంతంగా, సాఫీగా ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఎవరైనా అనవసరంగా రెచ్చగొట్టేలా ప్రయత్నిస్తే పోలీసులు, టిటిడి విజిలెన్స్ విభాగాలు ముందుచూపుతో వ్యవహరిస్తాయని చైర్మన్ తెలిపారు. ఉన్నంతవరకు అవకాశాన్ని బట్టి టోకెన్లు ఉన్న వారికే దర్శనాలు కల్పిస్తామని దీనిపై తెలుగురాష్ట్రాలు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో మరింతగా విస్తృతంగా ప్రచారం చేస్తామని, ఫ్లెక్సీలు, కరపత్రాలు, గోడపత్రికలతో జనంలోకి తీసుకెళతామని చైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు.

మీడియా ప్రతినిధులు కూడా వైకుంఠద్వార దర్శనాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశికి శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంకు సుగంధద్రవ్యాలు తీసుకెళుతున్న అధికారులు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాత వార్తప్రతి నిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలి యుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం ముందు ముందు మంగళవారం ఉద యం కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనంరామనారాయణరెడ్డి, టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నరేష్‌కుమార్, శాంతారాం,సదాశివరావు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 10గంటలకు ప్రోటోకాల్ విఐపిలకు బ్రేక్ దర్శనం చేయించి నంతరం 11గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఏడాదిలో వైకుంఠ ఏకాదశి,ఉగాది ఆస్థానం, ,ఆణివార ఆస్థానం,వార్షిక బ్రహ్మోత్సవాలు ముందువచ్చే మంగళవారాల్లో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు జడ్జిలు



**తిరుమల,డిసెంబర్ 23పభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, జస్టిస్ అరవింద్‌కుమార్ దర్శించుకున్నారు.ఉదయం నైవేద్యవిరామ సమయంలో ఆలయంలోనికి చేరుకుని న్యాయమూర్తులు శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలి

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలా మరింతగా అభివృద్ధిచెందాలని వేడుకున్నట్లు రాష్ట్ర మంత్రుల కమిటీ ఆకాంక్షించింది. సిఎం చంద్రబాబు నాయుడుకు మరింత శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని కోరామన్నారు. రాష్ట్రప్రజ లను భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

# జీవవైవిధ్య కేలండర్ ఆవిష్కరించిన సిఎం



జీవవైవిధ్యం కీలకంశంగా శాసనసభా వ్యవస్థ ప్రచురించిన క్యాలెండరును ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసన సభా వ్యవస్థ ప్రచురించిన 2026 సంవత్సర కేలెండర్‌ను సీం చంద్రబాబు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో మంగళవారం స్పీకర్ అయ్యన్న పాత్రుడుతో కలిసి ముఖ్యమంత్రి వాల్ కేలెండర్, టేబుల్ కేలెండర్, డైరీలను ఆవిష్కరించారు. జీవ వైవిద్యం ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం థీమ్‌తో కేలండర్.. జీవవైవిధ్యం - ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్‌తో ఈ కేలెండర్ రూపొందించారు. తూర్పు కనుమలు, విశాలమైన గడ్డి మైదానాలు, కోరింగా మడ అడవులు, సుదీర్ఘ బంగాళాఖాత తీర ప్రాంతం... ఇలా ఆంధ్రప్రదేశ్‌లోని విభిన్న ఆవరణ వ్యవస్థలకు చెందిన పన్నెండు వన్యప్రాణుల చిత్రాలతో కేలెండర్ తయారు చేశారు. ప్రకృతి వారసత్వం, కళా సంప్రదాయం, ఆధునికతలను మేళవింపు చేశారు. సాంప్రదాయ కలంకారీ శైలిలో అత్యంత సుందరంగా చిత్రాలను తీర్చిదిద్దారు. ఈ చిత్రాలు రూపొందించేందుకు ఏఐని వినియోగించామని అసెంబ్లీ స్పీకరు అయ్యన్న పాత్రుడు,సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర సీఎం చంద్రబాబుకు వివరించారు.ఇందుకు స్పందించిన ప్రకృతిని కాపాడుకోవాలనే మన సమిష్టి బాధ్యతను ఈ కేలెండర్ గుర్తుచేస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన వన్యప్రాణి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఉండటం సంతోషించాల్సిన విషయమని తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ...పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ పట్ల శాసనసభకు ఉన్న నిబద్ధత, వన్యప్రాణులు, ప్రకృతిని కాపాడాల్సిన ఆవశ్యకతపై సమాజాన్ని చైతన్యపరిచేందుకు ప్రజాప్రతినిధుల సభ చేస్తున్న ప్రయత్నంగా 2026 కేలెండర్‌ను రూపొందించినట్లు స్పీకర్ తెలిపారవివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్‌ను చక్కగా డిజైన్ చేశారని సీఎం అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ గురించి ఈ క్యాలెండర్ గొప్ప సందేశాన్ని ఇస్తోందని, అలాగే వాతావరణ మార్పుతో కలిగే పరిణామాలనూ వివరిస్తోందని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మన సమిష్టి బాధ్యతను ఈ కేలెండర్ గుర్తుచేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన వన్యప్రాణి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఉండటం సంతోషించాల్సిన విషయమని తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ...పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ పట్ల శాసనసభకు ఉన్న నిబద్ధత, వన్యప్రాణులు,

ప్రకృతిని కాపాడాల్సిన ఆవశ్యకతపై సమాజాన్ని చైతన్యపరిచేందుకు ప్రజాప్రతినిధుల సభ చేస్తున్న ప్రయత్నంగా 2026 కేలెండర్‌ను రూపొందించినట్లు స్పీకర్ తెలిపారఈ ాార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, శాసన పరిషత్ పాల్గొన్నారు.



## సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్‌లో తిరుపతి ఎస్వీయూ ఫైన్‌ఆర్ట్స్‌విద్యార్థుల ప్రతిభ

యూనివర్సి టీక్యాంపస్(తిరుపతి),ప్రభాతవార్త: తమిళనాడు చెన్నైనగరంలో జరిగిన 39వ దక్షిణభారత యూత్‌ఫెస్టివల్-2025లో తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్స్ అందుకున్నారు. హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ నిర్వహించిన యూత్‌ఫెస్టివల్‌లో ఎస్వీయూ ఫైన్‌ఆర్ట్స్ కేటగిరిలో విద్యార్థులు ప్రతిభను చూపారు. ర్యాలీలో నాల్గవస్థానం, క్లాసికల్ ఫెర్క్యూషన్‌లో తృతీయబహుమతి ప్రతీప్.కె, పోల్క్/ట్రైబల్‌డ్యాన్స్‌లో నాల్గవ స్థానం, వాద్‌వివాద్(హిందీ డిబేట్‌లో)నాల్గవ స్థానం, క్లేమోడలింగ్‌లో కె.తేజ మొదటిస్థానం, రంగోలిలో ఎం.వీరాంజనేయులు మొదటి స్థానంలో నిలిచారు.

# పాతకేసు తిరగేస్తున్నారు!

- గోవిందరాజస్వామి ఆలయంలో భారీగా బంగారం స్వాహాపై దర్యాప్తు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో మూడేళ్ళక్రిందట ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనుల్లో భారీగా 50కిలోల వరకు బంగారం మాయమైన ఉదంతంపై తాజాగా టిటిడి విజిలెన్స్‌అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు. 2020లోనే తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఉత్సవమూర్తుల కిరీటం దొంగతనం జరగడం, ఆ ఉదంతంలో మహారాష్ట్ర భక్తుడు పట్టుబడటం తెలిసిందే. అప్పట్లోనే ఈ వరుస ఆరోపణలతో బంగారు మాయమైందనే ఘటన వెలుగుచూసింది. ఆ తరువాత రెండేళ్ళకు ఆలయంలో బంగారుతాపడం పనులు చేపట్టినా అప్పటికే బంగారుమాయంపై అప్పట్లో టిటిడి పాలకమండలి పెద్దలు, టిటిడి అధికారులు ఈ ఘటనపై నామమాత్రంగా విచారణ చేపట్టి మిన్నకుండిపోయారు. గతంలోనే ఈ ఆరోపణల్ని అప్పటి టిటిడి అధికారులు కొట్టివేశారు. దీంతో ఆలయంలో బంగారుమాయంపై ఉద్యోగసంఘాలు అనుమానం వ్యక్తం చేసినా ఎవరికివారే సైలెంట్‌అయ్యారు. ఇప్పుడు తాజాగా టిటిడిలో గత అవినీతి అక్రమాలపై టిటిడి పాలకమండలి దర్యాప్తు జరిపిస్తున్న సమయంలో గోవిందరాజస్వామి ఆలయంలో బంగారూమాయంపై వాస్తవాలు ఎంతవరకు ఉన్నాయనే నిగ్గుతేల్చేందుకు టిటిడి పాలకమండలి విజిలెన్స్‌విచారణకు ఆదేశించింది. 2022-2023 మధ్యకాలంలో గోవిందరాజస్వామి ఆలయ విమానగోపురానికి బంగారుతాపడం పనులు చేసేందుకు టిటిడి వందకిలోల బంగారం కేటాయించింది. తొలుత ఈ బంగారాన్ని ఆలయానికి వెనుకవైపు ఉన్న పాత హుజూర్‌ఆఫీస్ బంగారుఖజానా(ట్రెజరీ)లో భద్రపరిచారు. అక్కడ పొరలుగా(లేయర్లుగా )బంగారు తాపడం చేయాల్సి ఉంది. ఇందుకు తొమ్మిదిపొరాలుతో తాపడం పనులు చేపట్టాలి. అయితే అప్పట్లోనే ఈ కాంట్రాక్టర్, కార్మికులు రెండు పొరలతో బంగారుతాపడం చేసేసి చేతులు దులుపేసుకున్నారు.దీనిపై దాదాపు సగం బంగారం మాయమైందని అప్పట్లోనే బలమైన ఆరోపణలు ఉద్యోగులు వ్యక్తం చేశారు.కానీ విచారణ మాత్రం జరగలేదు. సబ్‌లీజుకు పనులు చేపట్టేలా అప్పటి ఆలయ అధికారులు చూశారనేది టిటిడి విజిలెన్స్‌తిరుపతి విభాగం విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇప్పుడు ఉద్యోగుల నుండి అందిన ఫిర్యాదులపై దృష్టి పెట్టింది.



ఏలేటి రాజు, ఏలేటి అంజిబాబు(ఫైల్‌ఫొటో)

## అదుపు తప్పిన వేగం

**పెనుమంట్ర ప్రభాతవార్త** మితిమీరిన వేగంతో వాహనాన్ని నడిపి ప్రమాదంలో ముగ్గురునిమృత్యువు కబాలించింది. విలాసాల కొరకు అత్యంత వేగంగా నడిపే వాహనాలు పిల్లలకు కొనివ్వడంతో ప్రమాదనికి కారణమని స్థానికులు భావిస్తున్నారు. చేతికి అందిన కొడుకు ప్రమాదంలో దుర్మరణం కావడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. పెనుమంట్ర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుమంట్ర మండలం పొలమూరు లోని సోమవారం అర్ధరాత్రి మితిమీరిన వేగంతో వాహనం నడుపుతూ సిమెంట్ గోడను ఢీకొని ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. పొలమూరు లూథరన్ చర్చి వద్ద నిర్వహించిన యూత్ క్రిస్మస్ కు వచ్చిన స్నేహితుని ఇంటి వద్ద దించేందుకు జూక్ బైక్ పై వెళుతుండగా మార్గ మధ్యలో అదుపుతప్పి బస్టాండ్ సమీపంలో కూరగాయల దుకాణం నుండి దూసుకుని వెళ్లి గోడను ఢీకొని సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఏలేటి రాజు(19), ఏలేటి అంజిబాబు(22), కోళ్ల సత్యనారాయణ(21) మృతి చెందారు.ఈ సంఘటనపై పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్ సంఘటన స్థలానికి పరిశీలించి ,కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వేగంగా బైక్ నడు పుతూ గోడను ఢీకొన్న ప్రమాదంలో పొలమూరు కి చెందిన ఏలేటి అంజి బాబు, ఏలేటి రాజు, కోళ్ల సత్యనారాయణ మృతి చెందడంతో పొలమూరులో విషాదఛాయి దాలనుకున్నాయి. ఏలేటి అంజి బాబుకు భార్య,కుమార్తె ఉన్నారు. భార్య గర్భవతి కావడంతో ఆ కుటుంబంలో మరణించాడనే వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు తన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఏలేటి రాజు పొలమూరు లోని పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. ఏలేటి భాస్కర్ రావుకు ఒక్కడే కుమారుడు కావడంతో గంపెడు ఆశలు పెట్టుకున్న కొడుకు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయని రోధించడంతో కన్నీరు పర్యంతమయ్యారు.




సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్2026 పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు.

## సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2026 పోస్టర్ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

- సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాకెట్ తయారీ పోటీలు

**విజయవాడ, డిసెంబర్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులు, కాలేజీ యువతలో రాకెట్ల తయారీ నైపుణ్యాలను వెలికి తీసేలా సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ పోటీలను రాష్ట్రప్రభుత్వం నిర్వహించనుంది. దీనికి సంబంధించి సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2ö26 పోస్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో ఫైనల్స్ జరగనున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా, పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. కాలేజీ స్థాయిలో కెమికల్ రాకెట్రీ, పాఠశాల స్థాయిలో హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కెమికల్ రాకెట్రీ విభాగంలో 16 ఏళ్లకు పైబడిన వారు, హైడ్రో రాకెట్రీ విభాగంలో 6 నుంచి 12 ఏళ్ల మధ్య వయసున్న వారు పాల్గొననున్నారని తెలిపారు.

వార్త

మిక్కిలి ధనంకానీ, గొప్ప విద్య కానీ, గొప్పఅధికారం కానీ పొందినప్పటికీ గర్వంలేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-అరిస్టాటిల్

# ఆదాయ వనరుగా ఇ-వ్యర్థాలు

ఇ-వ్యర్థాలతో అనర్థాలు ఉన్నట్లు ఈ మధ్య కాలంలో కొంత సమాచారాన్నిచ్చి ప్రభుత్వమే హెచ్చరిస్తోంది. కాగా ఇవేవ్యర్థాలు వేలం వేస్తే ప్రభుత్వానికి బోలెడంత రాబడి వచ్చింది. దీంతో సృష్టిలో వ్యర్థమైనవేనీ ఉండవని తేలిపోయింది.పనికి రానివని బయట వదిలేసిన ఈవ్యర్థాలు వల్ల అనర్థాలతో పాటు, వాటిని అమ్మేస్తే కొనుక్కునే వాళ్ళుకూడాఉంటారని తేటతెల్లమవుతోంది. ఈ వేలంలో వ్యర్థాల విక్రయంతో కేంద్రానికి రూ.2200కోట్ల రాబడులు వచ్చాయి. ప్రభుత్వ విభాగాల్లో తొలగించిన ఈవేస్ట్, ఇతర వ్యర్థాలను తొల గించడం లేదా వేలం ద్వారా మొత్తం రూ.2200 కోట్ల రూపాయలు రాబట్టగలిగింది. గత ఏడాది కూడా మంచి ఆదాయమే వచ్చింది.2021 డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబరు నెలాఖరు వరకూ నిర్వహించిన బిడ్డింగ్ ప్రక్రియలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, వివిధ ప్రభుత్వ శాఖల్లో వ్యర్థాలన్నింటినీ ఈవేలం వేయడంతో రూ.220 కోట్లు సమకూరింది. ప్రభుత్వ ఈ మార్కెట్స్(జిఇఎం) ఈ ప్రక్రియ నిర్వహించగా, మొత్తం 13 వేలకు పైగా వేలాలు నిర్వహిస్తే సుమారు 23వేలమంది కన్నా ఎక్కువ సంఖ్యలో రిజిస్టరు బిడ్డర్లు పాల్గొన్నారు. అలాగే 17 వేల మంది వేలం పాటదారులు కూడా ఈ నాలుగేళ్ల వ్యవధిలో ప్రభుత్వ స్క్రాప్‌ను కొనుగోలు చేసారని అంచనా. లక్నోలో అలిగంజ్లో 100కు పైగా ఈడబ్ల్యుఎస్ ప్లాట్లను ఎస్బిఐ వేలం వేస్తే సుమారు రూ.3453 కోట్లు రాబడులు వచ్చాయి. అలాగే నేషనల్ జూలాజికల్ పార్క్‌లో కూడా అత్యధిక బిడ్ వచ్చింది. జిప్సమ్ వేలంలో 3.35 కోట్లు ఆరావళి జిప్సమ్ మినరల్స్ ఇండియా కంపెనీ 216 కాలం చెల్లిన వాహనాలు జమ్ము డివిజన్లోను, బోర్డర్ రోడ్స్‌సంస్థలో సాల్వేజ్ ఉత్పత్తులు,గుల్మర్ దార్మిటరీని ఐదేళ్లకాలానికి లీజు వంటివి ఈ వేలంలోనే జరిగాయి.ఇలా ప్రభుత్వ శాఖల్లో వృధాఅయిన వ్యర్థాలు, గవర్నమెంట్ ఈ మార్కెట్స్ వేలం ద్వారా విక్రయిస్తోంది. మొత్తం ఈ వ్యవస్థను ఇకపై జిఇఎం పర్యవేక్షించడంవల్ల పారదర్శకతతో పాటు రికవరీ రాబడులు కూడా అత్యధికంగానే ఉంటున్నాయి. భారతదేశంలో విసర్జన వ్యర్థాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం స్పష్టంగా ఒకే సంఖ్యలో ఇవ్వడం కష్టం, ఎందుకంటే ఇది పలు వివిధ కారకాలు, విధానాలు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై ఆధారపడి ఉంటుంది. అయితే, ఆ ఆదాయం భారతదేశంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి, ప్రభుత్వం ఎక్స్టెండెడ్ ప్రొడ్యూసర్ రస్పాన్సిబిలిటీవిధానం ప్రారంభించింది. ఈ విధానం ప్రకారం, ప్లాస్టిక్ ఉత్పత్తి చేసేవారు వాటి సేకరణ, పునర్వినియోగానికి బాధ్యులవుతారు. ఈ విధానం ద్వారా, ఉత్పత్తి చేసే వారికి చెల్లించాల్సిన ఫీజులు, క్రీడా పథకాలు, పునర్వినియోగ కేంద్రాల స్థాపన వల ప్రభుత్వానికి ఆదాయంఅందిస్తాయి. భారతదేశంలో వ్యర్థాల నుంచి శక్తిని ఉత్పత్తి చేసే పథకాలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ఈ ప్రాజెక్టుల ద్వారా ఆదాయం పొందుతాయి. వాటి ద్వారా పన్నులు కూడా ప్రభుత్వానికి వస్తాయి. శహరీ వ్యర్థాల నిర్వహణ నగరాల్లోని వ్యర్థాల నిర్వహణకు సంబంధించి, మునిసిపల్ సంస్థలు వసూలు చేసే ఫీజులు కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరు పన్నులు, ఫైనాన్స్ అండ్ గ్రాంట్స్ రూపంలో ఆదాయం అందిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భాగస్వామ్యం ఉంటుంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం ,ప్లాస్టిక్ ఉత్పత్తులపై ఉన్న పన్నులు, నూతన పథకాల ద్వారా వచ్చిన ఆదాయం ఇలాంటి మార్గాలలో కేంద్ర ప్రభుత్వం ఆదాయం పొందుతుంది. దేశంలో విసర్జన వ్యర్థాల నుంచి ప్రత్యక్షంగా ఎలాంటి ఒక అంచనా ఇవ్వడం కష్టం. అయితే, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ప్రధానంగా పన్నులు, ఫీజులు, పెట్టుబడులు, శక్తిఉత్పత్తి ప్రాజెక్టుల ద్వారావస్తుంది. విసర్జన వ్యర్థాల నిర్వహణ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆదాయం పొందుతుంది. అవి స్థానికప్రభుత్వాలు, ప్రైవేట్ రంగసంస్థలు,పునర్వినియోగ ప్రక్రియలు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై ఆధారపడి ఉంటాయి. ప్లాస్టిక్ ఉత్పత్తి చేసే కంపెనీలు వాటి సేకరణ, రీసైక్లింగ్ బాధ్యతను తీసుకోవాలి. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం పలు ఫీజులు, పన్నులు వసూలు చేస్తుంది. ప్రస్తుతం, దేశంలో 2.5మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తే, ఈ వ్యర్థాల నిర్వహణకు అవసరమైన వనరుల కోసం 10వేల కోట్ల రూపాయల వరకు ఆదాయం వచ్చిందని అంచనా. దేశంలో ప్రతి యేటా 50మిలియన్ టన్నుల మునిసిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి.వ్యర్థాల నిర్వహణ పథకాలు ద్వారా 8వేల కోట్లు పైగా ఆదాయం దేశవ్యాప్తంగా ప్రణాళిక, నిర్వహణ ద్వారా సమీకరించబడుతుంది. నగరాల నుండి సేకరించే వ్యర్థాల నిర్వహణసేవలు, రీసైక్లింగ్, పునర్వినియోగం ద్వారా మునిసిపాలిటీలు స్థానిక ప్రభుత్వాలు ఆదాయం సేకరిస్తాయి. నగరాల నుండి శహరీ వ్యర్థాల నిర్వహణ కోసం సేకరిం చబడే ఫీజులు కూడా కేంద్రానికి వస్తాయి. ప్రతి నగరంలో పర్యావరణ పరిరక్షణ కోసం నగర సంస్థలు, మునిసిపాలిటీలు వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ కోసం ఫీజులు వసూలు చేస్తాయి. ప్రభుత్వం ప్లాస్టిక్ ఉత్పత్తులపై పన్నులను విధించింది. ప్లాస్టిక్ వాడకం తగ్గించ డానికి తీసుకున్న చర్యలు ద్వారా పన్నులు, ఫీజులు, గ్లోబల్ గ్రీన్ బాండ్లు, తదితర మార్గాలలో ఆదాయం సేకరించబడుతుంది. ఈ పన్నులు, ఫీజులు వెయ్యి కోట్ల రూపాయల వరకు వసూలు అవుతాయి. 20వేల కోట్ల రూపాయల వరకు సేకరించబడుతున్న ఆదాయం దేశాభివృద్ధికే.

మాట్లాడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

అందరికీ ఆశలు ఉంటాయి.కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు.చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### కల్పిత సమాచారం

యుట్యూబ్, గూగుల్ ఓపెన్‌చేయగానే అనేకకల్పిత సమాచారం వస్తోంది.సినిమాలు హిట్టా ఫట్టా,ఏనటిప నటుడు లేక మరెవరితో ఇక్కడ రాయలేని విధంగా చనువుగా ఉంటున్నది. ముఖ్యంగా రిటైరైన ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత ఫించను పెంచింది. మరీ ముఖ్యంగా ఇ .పి.ఎస్ 95 రిటైరీలకు దశాబ్దంపైగా ఎదుగు బొదుకు లేని వెయ్యి రూపాయలఫించన్ను 7500,9000కుపెంచిందని ప్రధాని, ఆర్థిక మంత్రి ఫోటోలతో ఈ సోషల్ మీడియాలు ప్రతిరోజు ప్రసారం చేయడంవలన 7080 ఏళ్ల పైబడిన ప్రభుత్వ దృష్టిలో ఈ పనికిరాని ఓట్లవిషయంలో మెజారిటీ లేని కొన్ని లక్షల మంది ఐ.పి.ఎస్95 రిటైరీలు మీడియా రిపోర్టులు చూసి మురిసిపోయి ఆ తరువాత మోసపోయా మని చింతిస్తున్నారు. ప్రభుత్వానికి ఈ మోసపూరిత సమాచారం తెలుసున్నా ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తున్నది

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రభుత్వం చొరవ చూపాలి

ఆంధ్రప్రదేశ్‌లోని ఎపిపియస్సి పోటీ పరీక్షల అభ్యర్థుల జీవితం అగమ్యగోచరంగా ఉంది. నోటిఫికేషన్లు వచ్చి రెండేళ్ల గడుస్తున్నా గ్రూప్1,గ్రూప్ 2పరిపాలన, న్యాయపరమైన కారణాల వల్ల నోటిఫికేషన్లు ఆటకెక్కాయి. ప్రభుత్వం చిత్తశుద్ధితో చిక్కుముడులు విప్పి ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

- జి.వి.సాయికుమార్ గుంత, పెనుగొలను

### వికలాంగులను నియమించాలి

ఇటీవలకాలంలో తెలంగాణ రాష్ట్రంలో12,700 గ్రామాలకు గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిఅయినాయి. త్వరలో ఎంపీటీసీ.జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిగ్రామపంచాయతీలో ఒక వికలాంగుడిని నామినేటెడ్ చేయాలి. వికలాంగుల సమస్యలు. హక్కులు చట్టాలు. 2016 వికలాంగుల హక్కుల చట్టం వారిపై వివక్షత గురించి గ్రామ పంచాయతీల ద్వారా ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి తెలియజేయడంకోసంవికలాంగులకు సామాజిక న్యాయంలో భాగంగాప్రతిపంచాయతీలో ఒక వికలాంగుడిని నామినే టెడ్ చేసి ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా నియమించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### గ్రామీణ ఉపాధికి కొత్త దిశ

దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థకు కీలకమైన ఉపాధి హామీ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన మలుపు చోటు చేసుకుంది. (వికసిత్ భారత్ – గ్రామీణ ఉపాధి, ఆజీవికా మిషన్) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో ఇది చట్టబద్ధ రూపం దాల్చింది. ఈ కొత్తచట్టం ద్వారా గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల ఉపాధిహామీ కల్పించనున్నట్లుప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు అమలులో ఉన్న పథకాలతో పోలిస్తే ఇది ఒక కీలక మార్పుగా భావించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కొరత, వలసలు, ఆదాయ అసమానతలు వంటి సమస్యలు ఎన్నాళ్లుగానో కొనసాగుతున్నాయి.ఈనేపథ్యంలో ఉపాధి హామీ రోజులను పెంచడం ద్వారా గ్రామీణ ప్రజలకు కొంత ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ఈచట్టం ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు,వ్యవసాయ కూలీలు,మహిళలు, నిరుద్యోగ యువతకు ఇది ఉపశమనంగా మారే అవకాశం ఉంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### డిజిటల్ ఆరోగ్య రికార్డులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన పౌరులందరికీ డిజిటల్ ఆరోగ్య రికార్డులను రూపొందించాలని తీసుకున్న నిర్ణయందేశం మొత్తానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా నిలుస్తుంది. ప్రస్తుత ఆరోగ్య రంగంలో చికిత్స అందించడంపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నాము,అయితే ఇలాంటి వ్యవస్థలద్వారా వ్యాధులు రాకుండా ముందుగానే అరికట్టే నివారణా ఆరోగ్య చట్రం వైపు మనం అడుగులు వేయవచ్చు. ఒకవేళ దేశంలోని అన్నిరాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ఇటువంటి డిజిటల్ విధానాలను అవలంబిస్తే, భారతదేశ ఆరోగ్యరంగం ఒకసమగ్రమైన మార్పును చవిచూస్తుంది. ఈ జాతీయ స్థాయి ఆరోగ్య రికార్డుల వల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం సాధ్యమవుతుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బస్సు చార్జీలు తగ్గించాలి

జంట నగరాలైన హైదరాబాద్,సికింద్రాబాద్‌లో బస్సు చార్జీలు రెండు మూడు స్టాపులకు ఐదునుండి పదిరూపాయల చొప్పున పెంచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం అవుతుంది. నెలకు అదనంగా ఐదు వందల రూపాయల పై చిలుకుపడే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న చార్జీలలో యాభై శాతం పెంచారు. కావునా వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని పెంచిన చార్జీలు తగ్గించాలి.

- ఎం. సురేష్, నాగర్‌కర్నూల్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ దౌత్యవిధానానికి మెరుగులద్దిన '25'

***భారత్ విషయానికి వస్తే 2025 సంవత్సరం ఒక విధంగా జయప్రదంగానే నడిచిందని చెప్పవచ్చు. పహల్గాం లాంటి సంఘటనల నేపథ్యంలో మరొక్కసారి భారత్ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా మల్చుకొని చైనా, రష్యా స్నేహాలను బలోపేతం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ వైఖరిలో మార్పు లేకపోయినా, నేపాల్ శ్రీలంక లాంటి దేశాలు క్రమక్రమంగా భారతదేశమే నమ్మదగ్గ దేశంగా భావించే స్థితికి చేరుకుంటున్నాయి. ఆర్థిక పురోభివృద్ధి ఇండియాను ప్రపంచ దేశాల్లో పైమెట్టు మీద 2025 సంవత్సరం ఉంచగలిగింది. జనాభాలో ప్రథమ స్థానంలో ఉండటంతో మానవ వనరులు కలిగిన బలమైనదేశంగా గుర్తించ బడటం ఒక విధంగా లాభదాయకంగా మారింది. ప్రధాని మోడీ అంతర్జాతీయస్థాయిలో ప్రధాన నాయకులలో ఒకరిగా గుర్తించబడే ఎత్తుకు ఎదగటం విశేషం. విదేశీ పర్యటనలు ఎన్నో చేసి భారత్ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడానికి ప్రధాని చేస్తున్న కృషి అభినందించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉండే అంతర్గత వ్యవహారాల ప్రస్తావన పార్టీల విద్వేషాలు ఈవిశ్లేషణలో వేలెత్తిచూపటం తగదేమో!***



రావులపాటి సీతారాం రావు

రెండువేల ఇరవైఐదు డిసెంబరు నెల చివరకు వచ్చే సరికి ఈ యేడాది జరిగిన సంఘటనలు జ్ఞాపకం రాక తప్పదు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జనవరి నెలలో రెండవసారి అధ్యక్షుడిగా పదవి స్వీకరించిన తర్వాత గ్లోబల్ వ్యవస్థను దాదాపు చిన్నాభిన్నం చేసినంత పని చేశారు. మొదటి టర్మ్‌లో 45వ అధ్యక్షుడిగా (2017-2021) ఉన్నప్పుడు తెగింపు నిర్ణయాలూ, చర్యలూ పరిమితంగానే ఉండేవి. 47వ అధ్యక్షుడిగా రెండవసారి రిపబ్లిక్ పార్టీ నుంచి ఎన్నికయిన తర్వాతనే డోనాల్డ్ ట్రంప్ చరిత్ర గతినే మార్చేస్తానని అనేక దేశాల పరిస్థితులలో, రకరకాల ప్రయోగాలు చేసి వణుకు పుట్టించిన మాటవాస్తవం. టారిఫ్ విధానాలతో భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీశాడు.ప్రధానితో స్నేహాన్ని బలహీనపర్చుకున్నారు. మొదటిసారి ట్రంప్ ఎన్నికయినప్పుడు బిజినెస్ మాన్‌గా వ్యవహరించలేదు.రెండవసారి పక్కా బిజినెస్ మాన్‌గానే కాకుండా పక్కా లోకల్‌గా వ్యవహరించారు. బిజినెస్ మాన్‌గా చమురు గనుల మీద దృష్టిసారించారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల గొడవలలో పెద్ద మనిషిగా వ్యవహరిస్తానని నమ్మబలికి రెండు దేశాల నాయకుల మధ్యఉన్న అసలు గొడవ చమురు గనులే అని, అందులో లాభసాటి వ్యాపారం చేయాలని భావించడం వల్లనే సమస్యను తెగకుండా, పుతిన్, జెలెన్‌స్కీలతో ఆటఆడుకొని, సమస్యను యధాతథంగా ఉంచగలిగాడు. రష్యా, ఇదివరకటిలా బలమైన దేశం కాకపోవడంవల్ల ట్రంప్ ఆటలు హెచ్చుగా సాగాయి. పుతిన్ దేశాధ్యక్షుడిగా 2036 సంవత్సరం వరకూ ఉండేవిధంగా 2020 సంవత్సరంలో రాజ్యాంగం సవరించి ఆ వెసులుబాటును కల్పించుకున్నా పదవిని కాపాడుకోవటం కోసం ఎప్పుడు ఏది అవసరమో అది చేయడంలోనే నిమగ్నుడై ఉండటం పుతిన్ ప్రత్యేకత. భారత్ ప్రధానిమోడీతో మాత్రం స్నేహాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ కొనసాగిస్తూనే ఉండటం విశేషం.ఇజ్రాయిల్, పాలస్తీనల మధ్యగొడవులు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్, గాజా పేర్లు ఆ గొడవలు తెలిసిన వారికి చిరపరిచితమే. 2025లో సంఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. డోనాల్డ్ ట్రంప్ ఈదేశాల వ్యవహారాల్లో యధావిధిగా శల్య సారథ్యం చేయటం మానుకోలేదు. బంగ్లాదేశ్ పరిస్థితి షేక్‌హసీనా దేశం నుంచి నిష్క్రమించటంతో మరింత దిగజారింది. ఆర్మీ చేతుల్లోకి వెళ్లిన తర్వాత అక్కడ దేశాన్ని పాలిస్తున్న నాయకులు ఆటబొమ్మలుగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు కొత్త తలనొప్పి బంగ్లాదేశ్ అనిశ్చిత పరిస్థితివల్ల ఏర్పడింది. (2025లో) ఈ సమస్యకు అనుబంధంగా అఫ్ఘానిస్థాన్ వ్యవహారం కూడా చెప్పుకోవచ్చు.గుడ్డిలో మెల్లలా తాలిబన్ల పాలనలోకి వచ్చిన తర్వాత భారత్‌తోనే స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనే పనిలో ఈ సంవత్సరం చివరిలో చేయసా



గారు.పాకిస్థాన్‌తో అనూహ్యంగా గొడవల్లోపడ్డారు. పాకిస్థాన్ చేతుల్లోంచి ఒకప్పటి తాలిబన్ ఉగ్రవాదులు జారిపోవటం 2025లో భారత్‌కు కలిసి వచ్చిన అంతర్జాతీయ వ్యవహారంగా చెప్పుకోవచ్చు. నేపాల్, శ్రీలంకలతో భారత్ విదేశాంగ విధానంలో మార్పులు అంతగా ప్రస్ఫుటంగా లేవు. కానీ ఇప్పటికీ సరిహద్దుల్లో ఉన్న ఈ దేశాలు భారత్‌తో పూర్తిగా ఇదివరకటి మాదిరి స్నేహాన్ని అవలంబించకపోవటం ఇబ్బందిగా విదేశాంగ విధానంలో కొనసాగుతూనే ఉన్నది. స్థూలంగా విశ్లేషిస్తే భారత్ పొరుగు దేశాలు నిరంతరం శాంతిని కోరుకొనే భారత్‌తో ఇబ్బందికరంగా స్నేహాన్ని కొనసాగించడానికి కారణం ఒక విధంగా పాకిస్థాన్, చైనా దేశాలే. రావణ కాష్ఠంలా కాశ్మీర్ సమస్య భారత్ పాకిస్థాన్‌ల మధ్య రలుగుతూనే ఉన్నది. 2025సంవత్సరంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులను కాల్చివేయడంతో మరొకసారి సమస్య పరా కాష్ఠకు చేరుకుంది. భారత్ ప్రధాని మోడీ నేతృత్వంలో ఆ విషాన్ని, విషాదాన్ని దిగమింగుతూనే నిశ్శబ్దంగా ఆపరేషన్ సిందూర్ రూపంలో ఇండియా ఆర్మీ పాకిస్థాన్ ఉగ్రవాదంపై కోలుకోలేని విధంగా గట్టి దెబ్బతీసింది. దానితో అంతర్జాతీయస్థాయిలో భారత్ యుద్ధ చతురతతోపాటు, బలమైన నైపుణ్యంగల ఆర్మీగా పేరు తెచ్చుకుంది. పాకిస్థాన్‌కు సహాయపడాలని ప్రయత్నించిన చైనాకు తీవ్ర ఆశాభంగం కలిగింది. చైనా ఆయుధాలు, యుద్ధ విమానాలు కేవలం వాటి పనితనాన్ని'రిహార్సల్స్'గా ఒక ప్రయోగం లాగానే ఉపయో గపడ్డాయి కానీ పాకిస్థాన్ గౌరవ ప్రతిష్టలు యుద్ధభూమిలో ఏమాత్రం కాపాడలేకపోయాయి. చైనా వాస్తవ పరిస్థితులను గమనించి, భారత్‌తో స్నేహసంబంధాలను మెరుగుపర్చుకొనే ప్రయత్నాలను2025 చివరి నెలలో మొదలుపెట్టి కొంతవరకు సానుకూలవైఖరితోనే భారత్‌తో వ్యవహరించటం ఒక శుభపరిణామంగా భావించక తప్పదు. రష్యా ఎప్పటిమాదిరే భారత్‌కు అనుకూలంగా తను వ్యక్తపరచ టంతో భారత్, చైనా, రష్యా, చైనాలో సమ్మిట్లు ఏర్పాటు చేసుకొని కలయికను దాదాపు ప్రకటించాయి. ఇది అంతర్జాతీయంగా ప్రస్తుతానికి ఒక నూతన పరిణామంగానే భావిం చవచ్చు. ఎంతవరకు ఈ సేహ్నాబంధం కొనసాగుతుందో తెలియదు. కానీ ప్రస్తుతానికి పాకిస్థాన్ తెంపరితనానికి ముకుతాడు వేసినట్లుగానే భావించాలి. ముఖ్యంగా 2025చివర్లో ఈ పరిణామంతో భారత్ ఆసియాలో ఒక బలమైన దేశంగా పరిగణనలోకి వచ్చింది. భారత్ విషయానికి వస్తే 2025సంవత్సరం ఒక విధంగా జయప్రదంగానే నడిచిందని చెప్పవచ్చు. పహల్గాం లాంటి సంఘటనల నేపథ్యంలో మరొక్కసారి భారత్ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా మల్చుకొని చైనా, రష్యా స్నేహాలను బలోపేతం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ వైఖరిలో మార్పు లేకపోయినా, నేపాల్ శ్రీలంక లాంటి దేశాలు క్రమక్రమంగా భారతదేశమే నమ్మదగ్గ దేశంగా భావించే స్థితికి చేరుకుంటున్నాయి. ఆర్థిక పురోభివృద్ధి ఇండియాను ప్రపంచ దేశాల్లో పైమెట్టు మీద 2025 సంవత్సరం ఉంచగలిగింది. జనాభాలో ప్రథమ స్థానంలో ఉండటంతో మానవ వనరులు కలిగిన బలమైన దేశంగా గుర్తించ బడటం ఒక విధంగా లాభదాయకంగా మారింది. ప్రధాని మోడీ అంతర్జాతీయస్థాయిలో ప్రధాన నాయకులలో ఒకరిగా గుర్తించబడే ఎత్తుకుఎదగటం విశేషం. విదేశీ పర్యటనలెన్నో చేసి భారత్ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయడానికిప్రధాని చేస్తున్న కృషి అభినందించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎప్పు డు ఉండే అంతర్గత వ్యవహారాల ప్రస్తావన పార్టీల విద్వేషాలు ఈ విశ్లేషణలో వేలెత్తిచూపటం తగదేమో! •

# వినియోగదారుల చట్టాల పట్ల అవగాహన అనివార్యం!

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచంలో నేడే జన్మించిన శిశువు నుంచి పండుముసలి వరకు ప్రతి ఒక్కరు వినియోగదారుడే.వినియోగదారుడే వ్యాపారానికి కేంద్ర బిందువు. నేటి డిజిటల్ యుగంలో ఈ వ్యాపారాలు పెరుగుతున్న వేళ వినియోగదారులు అప్రమత్తంగా ఉండవల్సిన అగత్యం ఏర్పడింది. ఒక వస్తువును కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు సరైన న్యాయం పొందడం కనీస అవసరం. 1960ల నుంచే వినియోగదారుల చైతన్య ఉద్యమాలు ప్రారంభం కావడం, దినదినం తీవ్ర రూపం దాల్చడం, వినియోగదారుల మండలి/ఫోరంలు ఏర్పడడం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు రావడం గమనిస్తున్నాం. వినియోగదారులకు చట్టం కొన్ని నిర్దిష్టమైన హక్కులను కల్పించింది. సంరక్షణ హక్కు (రైట్ టు సేఫ్టీ), సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్మేషన్), ఎంపిక హక్కు (రైట్ ఛూజ్), వివరణ పొందే హక్కు(రైట్ టు బి హర్డ్), ఫిర్యాదుల పరిష్కార హక్కు(రైట్ టు సీక్ రిడ్రెస్సల్), వినియోగదారుల విద్యాహక్కు(రైట్ టు కన్స్యూమర్ ఎడ్యుకేషన్) అనబడే ఆరు హక్కులను భారత వినియోగదారుల పరిరక్షణ చట్టం, 1986 కల్పించడం హర్షదాయకం. వినియోగదారులకు సంబంధించిన అతి ముఖ్యమైన ఈ చట్టం 24 డిసెంబర్ 1986న పార్లమెంట్ ద్వారా చేయబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా 24 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం (నేషనల్ కన్స్యూమర్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025 ఇతివృత్తంగా సుస్థిర జీవనశైలి వైపు అడుగులు (ఏ జెస్ట్ ట్రాన్సీషన్ టు సస్టేనబుల్ లైఫ్ స్టైల్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. వినియోగదారుల దోపిడీ, స్వార్థపరమైన వ్యాపారుల అనైతిక విక్రయ పద్ధతులు, వినియోగదారుల అభిరుచులను తమకు అనుకూలంగా మార్చుకోవడం, మోసపోయిన వినియోగదారులకు తిరిగి న్యాయం అందించడం, జరిగిన నష్టానికి/ అసౌకర్యానికి పరిహారం పొందడం, అనారోగ్యకర వ్యాపార పద్ధతులను అరికట్టడం,అవసరమైనప్పుడు వినియోగదారుల ఫోరం/మండలిని ఆశ్రయించడం లాంటి వెసులుబాట్లను వినియోగదారులకు చట్టం కల్పించడం ముదావహం. జాతీయ వినియోగదారుల హక్కులదినం వేదికగా పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విద్యాలయాలు, పౌర సమాజంలో వినియోగదారుల హక్కుల పట్ల కార్యశాలలు /సెమినార్లు/ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వినియోగదారుల హక్కులకు భంగం కలిగినప్పుడు మూడు అంచెల వ్యవస్థ కలిగిన పరిహార మార్గాలను చట్టం కల్పించింది. పరిహార విలువ ఒక కోటి రూపాయల లోపు ఉన్నప్పుడు జిల్లాస్థాయి వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు ఫిర్యాదు చేయడం, రూ: 1 నుంచి రూ: 10 కోట్ల వరకు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు, రూ: 10 కోట్లు దాటితే జాతీయ వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు ఫిర్యాదులు చేసి ఉచితంగా న్యాయం పొందవచ్చు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 1986 తర్వాత కొన్ని సవరణలతో మరో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 2019ని తీసుకురావడంతో వినియోగదారుడికి న్యాయం జరగడానికి చట్టమే ఒక పదునైన ఆయుధంగా అందించడం జరిగింది. ఐరాస కూడా ప్రతి ఏటా మార్చి నెలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం పాటించుట కొనసాగుతున్న విషయం మనకు తెలుసు. ప్రతి పౌరుడు ఒక వినియోగదారుడిగా తమ హక్కులను తెలుసుకొని, మోసపోకుండా, న్యాయబద్ధమైన సేవలను పొందడానికి అవసరమైన కనీస వినియోగదారుల అవగాహనను కలిగి ఉండాలి. మనల్ని మనమే చట్టం ద్వారా రక్షణ పొందుతూ అనైతిక వ్యాపార పోకడలకు అడ్డుకట్ట వేయాలి. వినియోగదారుల చైతన్య ఉద్యమాల ద్వారా సామాన్య జనాలకు వినియోగదారుల హక్కుల గూర్చి అవగాహన కల్పించాలి. వినియోగదారుడిని మన చట్టాలు శక్తివంతం చేసాయని, వాటి నీడన సురక్షితంగా జీవనయానం సాగించాలని కోరుకుందాం. అడుగ డుగున అప్రమత్తతతో ఉందాం. నైతికత గీత దాటిన వ్యాపారవేత్తలకు లేదా కంపెనీలకు లేదా సేవలకు చట్ట తీవ్రతను పరిచయం చేద్దాం. •

# యువతలో నైపుణ్యం పెరిగితేనే 'వికసిత భారతం'

గోరంట్ల శివరామకృష్ణ

ఏ దేశానికైనా నైపుణ్యాలతో కూడిన యువత ప్రధాన బలం. ప్రపంచంలో అత్యధిక యువజనాభా గల దేశం మనదే. ప్రపంచ యువజనాభా 180కోట్లుగా ఉంటే..అందులో 28 శాతం వాటా మనదే. మరి మన యువతలో ఉండాల్సినంత ఉత్తేజం, ఉత్సాహం ఉన్నాయా?అంటే వెంటనే జవాబు వచ్చే పరిస్థితి లేదు. అటు ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలన్నింటిలోనూ ఇదే దుస్థితి. మరోవైపు,21వ శతాబ్దపు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రపంచ యువతను ఉమ్మడి లక్ష్యాల వైపు నడిపించగలిగితేనే ప్రపంచాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికవేత్తలు స్పష్టం చేస్తున్నారు.ఈ క్రమంలో ప్రతిదేశంలోనూ అక్కడి పరిస్థితులు, అవకాశాలు,పరిమితుల ప్రాతిపదికగా యువత కోసం ఒక నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను ఆయా ప్రభుత్వాలు రూపొందించుకోవాలని వారు సలహాఇస్తున్నారు.దేశీయ అవసరాలు తీర్చుకుంటూనే, ప్రపంచ అవసరాలకు తమ మానవవనరులను సిద్ధం చేసే రీతిలో ప్రభుత్వాలు ఈప్రణాళికను సిద్ధం చేయగలిగితే ఈ గ్లోబల్ యుగంలో ఉపాధి కొరతను అధిగమించటమేగాక ప్రపంచ అవసరాలు తీరుతాయనేది వారు సూత్రీకరిస్తున్నారు. ఇక మనదేశం విషయానికి వస్తే ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్ర సంకల్పమున్న యువతకు సరైన మార్గ నిర్దేశకత్వం లభిస్తే అద్భుతాలు సృష్టించొచ్చని నాటి వివేకానందుడి మొదలు నేటి వరకు పలువురు చెబుతునూ ఉన్నారు. ప్రశ్నను ఆయుధంగా మలచుకుని, తర్కంతో వినూత్న ఆవిష్కరణలు చేయగల సామర్థ్యం యువభారతానికి ఉందని నేటి భారత విజయాలు చెబుతున్నప్పటికీ.. కొన్ని అనివార్యతలు ఈ సానుకూల పరిణామానికి అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి. ప్రపంచపు అతిపెద్ద జనశక్తిగా ఉన్న భారతదేశంలో పేదరికం కారణంగా నేటికీ అందరికీ విద్య అనేది నినాదంగా మిగిలిపోయింది.దేశంలో ప్రాథమిక విద్య మొదలు అన్ని స్థాయిలలో మూసధోరణిలోసాగుతున్న విద్యా వ్యవస్థలను సంస్కరించటంతోబాటు యువత భవిష్యత్‌కు దారులు పరిచే మన విశ్వవిద్యాలయాల్లోని బోధన, పరిశోధనా పరమైన వసతులను మెరుగుపరచాలని రెండు దశాబ్దాలుగా విద్యావేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గత పదేళ్లుగా ఈ దిశగా కొంత సానుకూల పరిణామాలు చోటు చేసుకుంటున్నా ఈ వ్యవస్థలు ఇంకా పూర్తిగా గాడిన పడలేదనేది కాదనలేని వాస్తవం. ప్రపంచ మార్కెట్లో బోలెడన్ని ఉపాధి అవకాశాలున్నప్పటికీ, వాటిని అందిపుచ్చుకోగల నైపుణ్యాలు మన యువతకు లేకపోవటంతో నేటికీ దేశంలో యువత ఉపాధి అనేది పెద్ద సమస్యగా మారింది. ఇంత పెద్ద దేశంలో కేవలం ఢిల్లీ, హర్యానాలలో మాత్రమే రాష్ట్ర స్థాయిలో స్కిల్ వర్సిటీలుండగా, ఇటీవలే తెలంగాణలోనూ అలాంటి ప్రయత్నం జరుగుతోంది. వాస్తవానికి ప్రతి రాష్ట్రానికి ఇలాంటి వర్సిటీ అవసరముందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.భారత్‌లో 15-29ఏళ్ల మధ్య వయస్కులను యువతగా పరిగణిస్తుండగా, స్థూల దేశీయోత్పత్తిలో వీరి వాటా 34శాతంగా ఉంది. రాబోయే ఇరవయ్యేళ్ల కాలంలో యువ జనాభా విషయంలో మనదేశాన్ని మరే దేశమూ అందుకోలేదనే మాటలు ఒకవైపు సంతోషాన్ని, మరోవైపు



ఆందోళననూ కలిగిస్తున్నాయి. పనిచేయగల వయసులోఉన్న యువత పెద్ద సంఖ్యలో ఉండటం ఈసంతోషానికి కారణమైతే, వారికి ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన నైపుణ్య శిక్షణ అందటం లేదనే వాస్తవం ఆందోళనకు కారణమవుతోంది. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్నవారిలో 36.2శాతం, సంప్రదాయ వృత్తి విద్యా కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని చిన్నాచితకా కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారని జాతీయ గణాంకాలు చెబుతున్నాయి. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో నేటికీ వారి భాగస్వామ్యం 20 శాతమే! మహిళలకు అనువైన ఉద్యోగాల కల్పనలోనూ మన ప్రభుత్వాల వైఫల్యం, పురుషాధిక్య భావజాలం, మెరుగైన పని వాతావరణం, ఇంటి నుంచి పని ప్రదేశాలకు తగిన రవాణా సదుపాయాలు లేకపోవటం, పిల్లలు, కుటుంబం బాధ్యతలు పూర్తిగా కుటుంబంలోని మహిళల మీదనే పడటం వంటి అనేక కారణాలు మనదేశంలో మహిళాశక్తికి సమానావకాశాలను దూరంచేస్తున్నాయి. ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలు పెడుతుండగా, వారిలో సగం మంది తగిననైపుణ్యాలు లేవని జాతీయస్థాయి సర్వేలు చెబుతున్నాయి. మరోవైపు, తమ సంస్థలలో పనిచేయటానికి మెరుగైన మానవవనరులు దొరకటం లేదంటూ పలు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వాపోతున్నాయి. తగిన నైపుణ్యాలను యువతకు అందిస్తూ ఈఅగాధాన్ని పూడ్చటమే ఇప్పుడు మనప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు! మన దేశ కార్మికశక్తిలో 92 శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి,వారిని నిలకడగలఉపాధి బాటపట్టించటం అవసరం. అలాగే దేశశ్రమశక్తిలో ప్రాంతాల వారీగానూ స్పష్టమైన అంతరాలు కనిపిస్తున్నాయి. మన దేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళ నాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగా ఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తులకే పరిమితం అవుతుండగా, దక్షిణాది యువత టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీబాటపడుతున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ అంతరాలను సరిచేయవచ్చు. దేశంలో 2022 నాటికి 40కోట్ల యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి,భిన్నరంగాల్లో వారిని తిరుగులేని మానవ వనరులుగా మలచే లక్ష్యంతో2015లో మోడీసర్కారు తెచ్చిన నైపుణ్య భారత్ కార్యక్రమం కొన్నిరంగాలకే పరిమితం కావటం, తర్వాత వచ్చిన కొవిడ్ విపత్తుమూలంగాకొంతమేర మాత్రమే విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని మరోసారి సంస్కరించి,మరింత సమగ్రంగా ఈకార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో విద్యాసంస్థలను విధిగా భాగస్వాములను చేస్తూ అమల్లోకి తీసుకురావాల్సిన అవసరముందని విద్యా వేత్తలు గట్టిగా సూచిస్తున్నారు. అలాగే, 2016లో ప్రారంభ మైన స్టార్టప్ ఇండియా మూలంగా, అత్యధిక సంఖ్యలో అంకుర సంస్థలున్న మూడో దేశంగా భారత్‌ను మార్చినా స్టార్టప్‌లకు కావలసిన సదుపాయాలు, అనువైన వాతావరణం దేశంలో నేటికీ ఏర్పడలేదు. మనదేశంలో 94శాతానికిపైగా స్టార్టప్‌లు నిధులు,తగిన మార్కెట్ సదుపాయాలు, లాజిస్టిక్ కొరత మూలంగా ఆరంభమైన ఏడాదిలోపే మూతబడుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి.మరోవైపు,విశేషప్రతిభ గల నిపుణులంతా మెరుగైన ఉపాధి, పరిశోధనపేరుతో దేశం విడిచి పోవటంవల్ల కూడా దేశం భారీగానష్టపోతోంది.ప్రభుత్వాలు మేలుకొని, యువత నైపుణ్యాల మీద దృష్టి సారించాలి. •

## కోదండ రామస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ పూజలు

**తిరువూరు, డిశంబర్ 23, ప్రభాతవార్త :** తిరువూరు కోదండ రామస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ధనుర్మాస పూజా క్రతువులు ప్రత్యేకంగా నిర్వహించారు.



# విజయవాడ వార్త

## అంబరాన్నంటిన గణిత దినోత్సవ వేడుకలు

పెనమలూరుడిసెంబరు23 ,ప్రభాతవార్త : గణితశాస్త్రవేత్త రామానుజన్ జీవితం నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయమని గణిత ప్రొఫెసర్ మురళీమోహన్ అన్నారు.కామయ్యతోపులో గ్లోబల్‌కిడ్స్ పాఠశాల ఆవరణలో గణితదినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.గణిత ప్రదర్శన నమూనాలను ఏర్పాటుచేసి వాటి గూర్చి వివరిస్తూ విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మురళీమోహన్ మాట్లాడుతూ భారతీయమహానుభావ గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జీవితం, గణిత రంగానికి ఆయన చేసిన విశేష సేవలను ఆయన తెలిపారు.రామానుజన్ ఆలోచనలు నేటి విద్యార్థులు పుణికిపుచ్చుకోవాలని ఆశించారు. గణితంపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకలలో భాగ్యశ్రీ,నాగేంద్ర,శివపార్వతి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నగరంలో సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి : కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 23,ప్రభాతవార్త :** బందరు రోడ్డులో జరుగుతున్న సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని,ఇది కేవలం శాఖల సమన్వయంతోనే జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం ఆయన ఉద్యానవనం,ప్రజారోగ్యం, ఇంజనీరింగ్ శాఖాధిపతులు, సిబ్బంది తో టెలికాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు .శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని,ఉద్యానవన అధికారులు ఒకవైపు సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటేటప్పుడు రోడ్డుపైన మట్టిని వెంటనే పరిశుభ్రపర్చాలని జరుగుతుందన్నారు. ప్రస్తుతం నగరంలో ఎంజి రోడ్డులోని సెంట్రల్ మీడియన్లో సుందరీకరణ పనులు చేపట్టారని,అందులో భాగంగా వివిధ రంగుల బోగస్ విల్లా మొక్కలను పెడుతున్నారని, బెంజి సర్కిల్ నుండి పోలీస్ కంట్రోల్ రూం వద్ద ఉన్న ఈ మీడియన్లో దాదాపు 550 వరకు రంగురంగుల బోగస్ విల్లా మొక్కలను పెట్టడం ద్వారా నగర అందాన్ని పెంచుతున్నామన్నారు. అయోధ్యనగర్లో గల అల్లూరి సీతారామరాజు పార్క్,ఎల్బిఎస్ నగర్ లోని వికలాంగుల హాస్టల్ పార్క్,హనుమాన్‌పేటలో చిత్తూరు విశ్వేశ్వరయ్య పార్క్,వెటర్నరీ కాలనీలో వెటర్నరీ కాలనీ పార్క్,రామవరప్పాడు నుండి ఏలూరు రోడ్డు వెళ్ళే దారిలో పోలీస్ ఔట్ పోస్టు వద్ద సెంట్రల్ మీడియన్,రమేష్ హాస్పటల్ వద్ద గల నెల్సన్ మండేలా పార్క్,సితార నుండి గొల్లపూడి వెళ్ళే జంక్షన్, స్వాతిరోడ్డు,నందమూరి నగర్,కండ్రిక,నున్న,చిట్టినగర్ డివైడర్ తదితర ప్రాంతాల్లో పచ్చదనం పెంచి కాలుష్యాన్ని తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్ పెంచే విధంగా కూడ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రధానంగా మొక్కలు పెంచడమే ప్రథమ లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. మొక్కలను పెంచడమే కాకుండా వాటిని పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా ప్రతి రోజు మొక్కలకు నీరు పోయడం,నగరపాలక సంస్థ తయారుచేసిన ఎరువులు వేయడం ద్వారా మొక్కలను సంరక్షించుకుంటున్నామని అన్నారు. క్రమ క్రమంగా నగరంలో పాడైపోయిన మొకక్కలను తీసి హరితాన్ని పెంచి నగరాన్ని సుందరంగా ఆరోగ్యంగా చేస్తామని తెలిపారు.


## సైబర్ మోసాల నుండి ప్రజలను రక్షించేందుకు
## సైబర్‌భద్రత డిజిటల్ ఫోరెన్సిక్ ప్రయోగశాల ఎంతగానో ఉపయోగం

**పెనమలూరు డిసెంబరు23,ప్రభాతవార్త :** గ్రామస్థాయి నుండే ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహనకల్పించాలని సైబర్ నేరాలను అరికట్టడంలో టెక్నాలజీ అనుగుణంగా మార్పుచెందుతున్న పరిణామాలతో రెండు తెలుగురాష్ట్రాల్లో ఎక్కడలేని విధంగా ప్రప్రథమంగా సిద్ధార్థ యూనివర్సిటీలో నెలకొల్పడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.కానూరు సిద్దార్థ డీమ్డ్ యూనివర్సిటీలో సోమవారం సైబర్‌భద్రత డిజిటల్ ఫోరెన్సిక్ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిలుగా ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు, కె.వి.రావులు విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాల నుండి ప్రజలను రక్షించేందుకు సైబర్‌భద్రత డిజిటల్ ఫోరెన్సిక్ ప్రయోగశాల ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు శిక్షణ పొంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సైబర్‌కేంద్రం ఏర్పాటుకు కాకినాడ సీపోర్ట్ సిఎండి కె.వి.రావు1.36కోట్ల రూపాయలు అందజేయడం విశేషమని తెలిపారు. మన సెల్‌ఫోన్లను సైబర్‌నేరగాళ్ళు హ్యాకింగ్ చేస్తూ మనకు తెలియకుండానే మన బ్యాంకుఖాతాల్లో డబ్బులు మాయమౌతున్నాయని దీనిని అరికట్టటానికి పూనుకున్న సిద్ధార్థ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు నేటియువతరం రాష్ట్రఅభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. సైబర్‌నేరాలకు అడ్డుకట్టవేయడంపై శిక్షణ పొందితే బంగారు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం 13జిల్లాల్లోను సైబర్ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని త్వరలో ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల అధ్యక్షులు ఎం.రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు,ప్రో.వి.సి రత్నప్రసాదు, విభాగాధిపతులు పాల్గొన్నారు.



## వాడని కేబుల్,ఇంటర్నెట్ వైర్లను తొలగించండి : కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 23,ప్రభాతవార్త:** నగర పరిధిలో ఎక్కడైనా వేలాడుతూ ఉన్న కేబుల్,ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు,ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే,వాటిని వెంటనే తొలగించి, అందంగా ఉండేలా పునర్నిర్మించుకుందాం అని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. పౌరుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుంటూ,నగర సుందరీకరణలో భాగంగా అవసరం లేని వాడని కేబుల్ ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే వెంటనే తొలగించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళికాధికారులు మంగళవారం టిక్కిల్ రోడ్డులో కేబుల్ వైర్లను తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ అవసరం లేని, వాడని వైర్లను క్రమబద్ధీకరిస్తున్నామని,పౌరులు,కేబుల్ ఆపరేటర్లు అందరూ ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగర సుందరీకరణలో భాగస్వాములుగా కావాలని కోరారు.



## లైన్స్‌క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో ఘనంగా రైతు దినోత్సవం

**మైలవరం, డిశంబర్ 23, ప్రభాతవార్త :** లైన్స్‌క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద ఇద్దరు రైతులను సన్మానించారు. ఏడిఏ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఇద్దరు రైతులకు దాత గాట్ వైస్ చైర్మన్ లైన్స్ క్లబ్ నందిగామకు చెందిన లయన్ డాక్టర్ ఎర్రమరెడ్డి గాంధీ రైతు దినోత్సవం సందర్భంగా పవర్ స్ప్రేయర్లను ఏడిఏ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ప్రోగ్రాం కన్వీనర్ జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు అని రైతు దినోత్సవ సందర్భంగా రైతులను సన్మానించటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు చనుమోలు నాగభూషణం, చాంబర్ అఫ్ కామర్స్ మైలవరం అధ్యక్షులు చలువాది మధుసూదన్ రావు, లైన్స్ క్లబ్ సభ్యులు కొల్లి నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## కాలుష్యరహిత సమాజం ప్రతిఒక్కరి బాధ్యత

**కంకిపాడు డిసెంబరు23,ప్రభాతవార్త :** స్వర్గీయ కనకమేడల రంగారావు జ్ఞాపకార్థం ఉయ్యూరు జిల్లాపరిషత్ పాఠశాల ప్రాంగణంలో సైకిల్‌స్టాండుకొరకు షెడ్డు నిర్మాణం చేయడం అభినందనీయమని పెనమలూరు శాశనసభ్యులు బోడేప్రసాద్ అన్నారు.4లక్షల రూపాయలతో బాలికల సైకిల్‌స్టాండ్ కొరకు షెడ్డునిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ సర్పంచ్,మాజీ ఎమ్మెల్యేగా విశేష సేవలందించారన్నారు.50వ వర్ధంతి సందర్భంగా చంద్రమోహన్ కుటుంబసభ్యులు ప్రభుత్వ పాఠశాలలో మౌలికసదుపాయాలు సమకూర్చడం హర్షణీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి వడ్డేశోభనాద్రీశ్వరరావు,మాజీ ఎంఎల్‌సి రాజేంద్రప్రసాద్,తెదేపా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి,ఏఎంసి ఛైర్మన్ కొండాప్రవీణ్,కూనపరెడ్డి వాసు,ద్విజేంద్రబాబు,సుధాకర్‌లు పాల్గొన్నారు.



## మాజీ ప్రధానులు పి.వి.నరసింహారావు,చౌదరి చరణ్ సింగ్‌లకు ఘన నివాళులు

**తిరువూరు, డిశంబర్ 23, ప్రభాతవార్త :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్‌లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్‌రావు అధ్యక్షతన మన దేశ ప్రధాన మంత్రులుగా పనిచేసిన రాజకీయ చాణిక్యుడు, ఆర్థిక సరళీకరణ పితామహుడు, బహుభాషా కోవిదుడు స్వర్గీయ పి.వి. నరసింహారావు వర్ధంతి సందర్భంగా మరియు భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారిరువురు దేశానికి చేసిన సేవలను గూర్చి కొనియాడారు. కార్యక్రమంలో తిరువూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీవన్‌బాబు, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీదాస్, బి.సి.సెల్ రాష్ట్ర నాయకులు గంజాయి కృష్ణమోహన్, తిరువూరు మండల బి.సి.సెల్ అధ్యక్షులు పర్వతం రామారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ ఇంచార్జ్ చిన్నంశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంధం శ్రీనివాసరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




## స్టార్ కాంపైన్‌కు వంగవీటి రాధాబాబుకు తెదేపా మొండి చేయి..
### తిరువూరు నియోజకవర్గ కాపు మైనార్టీ వర్గాల ప్రజలు అసంతృప్తి

**ఎ కొండూరు, డిశంబర్ 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అరాచక విధ్వంసక పాలనను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం కూటమి పార్టీ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టటానికి టిడిపి స్టార్ క్యాంపైన్‌గా నియమించి అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా తనయుడు వంగవీటి రాధాబాబును పార్టీ అధికారంలోకి వచ్చాక రాధాబాబుకు మొండిచేయి చూపడం పట్ల ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మైలవరం నియోజకవర్గం కాపు సామాజిక వర్గంతో పాటు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల ప్రజలు హైకమాండ్ తీరును విమర్శిస్తూ తీవ్రంగా ఆక్షేపించారు. స్టార్ కాంపైన్‌గా ఉమ్మడి జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిలిపివేసి చేసి పార్టీ అధికార పగ్గాలు చేపట్టాక, కనీసం ఏ ఒక్క రాజకీయ పదవి ఇవ్వకపోవడంతో రాధాబాబు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుకు సైతం గురవడం బాధాకరమని వివిధ వర్గాల ప్రజలు హై కమాండ్ తీరును విమర్శించారు. ఇప్పటికైనా రాధాబాబు సేవలను గుర్తించి పార్టీ అధినేత సిఎం చంద్రబాబు, ఐటి మంత్రి లోకేష్‌బాబు ప్రకటిస్తున్న విధంగా పార్టీకోసం కృష్టపడిన వారికి పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని లేకపోతే పొలిట్‌బ్యూరో సభ్యులుగా నియమిస్తామని ప్రకటించిన విధంగా వంగవీటి రాధాబాబుకు రాష్ట్ర స్థాయిలో పార్టీ సముచిత స్థానం కల్పించి వారి సేవలను వినియోగించుకోవాలని తిరువూరు మైలవరం నియోజకవర్గాల్లోని కాపు సామాజిక వర్గంతో పాటు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల ప్రజలు పార్టీ అధినేత సిఎం చంద్రబాబుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి మంత్రి నారాయ లోకేష్‌బాబుకు విజ్ఞప్తి చేశారు.

## చీమలపాడు ట్యాంక్ బజార్ పంజ సెంటర్లో మురుగు

**ఎ కొండూరు, డిశంబర్ 23, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు పంజా సెంటర్ వద్ద సిసి రోడ్డుకు డ్రైనేజి సౌకర్యం లేక మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ మురుగుతో పాటు అక్కడే కృష్ణావాటరన పైప్‌లైన్ లీకేజీ వల్ల ఈ డ్రైన్ మురుగు నీటికి కృష్ణావాటర్ లీకేజీ తోడవడంతో మురుగునీరు సిసి రోడ్డుపై ప్రవహిస్తుండటంతో ప్రజలు వాహన చోదకులు పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవతున్నారు. గ్రామంలోని ట్యాంక్ బజార్ వద్ద ఉన్న డైరెక్ట్ పంపింగ్ స్కీమ్‌కు చెందిన పైప్‌లైన్ లీకేజి వల్ల పంపింగ్ స్కీమ్ వద్ద లీకేజీ వల్ల పైపు లైన్ ద్వారా కలుషిత తాగునీరు సరఫరా జరుగుతుందని ప్రజలు ఆరోపించారు. ఈ గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ పైప్‌లైన్ సుమారు 40 సంవత్సరాల క్రితం వేయడం వల్ల పైప్‌లైన్ పాడై లీకేజీలు ఏర్పడ్డాయని, అలాగే ట్యాంక్ బజార్ సిసిరోడ్డు అధ్వాన్నంగా మారడం డ్రైనేజీ లేక మురుగు నిల్వ ఉంటుందని, ఈ ట్యాంక్ బజార్‌కు కొత్త సిసి రోడ్డు కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని అలాగే క్రిస్మస్ సందర్భంగా దోమల నివారణ కుక్కల నివారణ కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని పారిశుధ్య చర్యలు మురుగు నివారణ దోమల నివారణకు పాగింగ్ బ్లీచింగ్ చల్లించాలని ఈ ప్రాంత ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు డిపివోకు డిఎల్‌పివోకు విజ్ఞప్తి చేశారు.



## లోక్ అదాలత్‌లో 90కి పైగా కేసుల పరిష్కారం
### మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్‌కు ప్రశంసా పత్రం

**మంగళగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ ప్రశంసా పత్రం అందుకున్నారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుని, లోక్ అదాలత్‌లో 90కి పైగా కేసులను పరిష్కారానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించినందుకు ఈ గౌరవం లభించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, రూరల్ ఎస్సై వెంకట్ అంకితభావం, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ప్రశంసించారు. న్యాయ ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు న్యాయం అందేలా చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న అనంతరం రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ, అంకిత భావంతో పనిచేసినందుకే ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ప్రోత్సహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు, డీఎస్పీ మురళీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజల శాంతి, భద్రతలే లక్ష్యంగా విధులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.



## జిల్లా తెదేపా అధ్యక్షురాలిగా గద్దె అనురాధ నియామకం

**ఎ కొండూరు, డిశంబర్ 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సతీమణి గద్దె అనురాధను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఫిరోజ్, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ తిరువూరు టౌన్ పార్టీ పరిశీలకుడు ఎస్ఎం ఫైజాన్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ మర్యాదపూర్వకంగా విజయవాడలో కలిశారు. ఈ సందర్భంగా పిరోజ్, ఫైజాన్, ఖలీల్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ గద్దె అనురాధ ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎంతో క్రమశిక్షణతో నిబద్ధతతో పనిచేసి జిల్లాని అభివృద్ధి పథంలో నడిపించారని అదే తరహాలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు తోడుగా అప్పటి నుండి నేటివరకు తెదేపా పటిష్టతకు అభివృద్ధికి నిబద్ధతతో క్రమశిక్షణయుతంగా పనిచేస్తుండటం వల్ల సిఎం చంద్రబాబు ఐటి మంత్రి నారా లోకేష్, విజయవాడ ఎంపి కేశినేని చిన్నిలు ఆమె సేవలను గుర్తించి జిల్లా పార్టీ పగ్గాలు అప్పగించారని గద్దె అనురాధ హయాంలో ఎన్‌టిఆర్ జిల్లాలో పార్టీ అభివృద్ధి పథంలో నడుస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ఫిరోజ్, ఫైజాన్, ఖలీల్‌లు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. నేతలు గద్దె అనురాధకు బొకే అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు గుండెపోటు
### బస్సు నిలిపివేత. ప్రయాణికులు సురక్షితం.

**పెదనందిపాడు డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** గుంటూరు పర్చూరు తిరిగే ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు. తిరుగు ప్రయాణంలో పర్చూరులో మంగళవారం ప్రయాణికులను ఎక్కించుకొని గుంటూరు వైపు వెళుతున్నది పెదనందిపాడు దాటి వరగాని దగ్గరికి వెళ్లేసరికి డ్రైవర్ కోటేశ్వరావుకి గుండెల్లో నొప్పి గా ఉండటంతో వెంటనే తను నడుపుతున్న బస్సు ను పక్కనే ఆపి . సమీపంలోని ఆర్ఎంపీ డాక్టర్ ఆలీ దగ్గరికి వెళ్ళగా వారు డ్రైవర్ కు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు వాహనంలో గుంటూరు లోని లలిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం డ్రైవర్ గుంటూరు ఆసుపత్రిలో కోలుకుంటున్నాడని తెలుస్తుంది. డ్రైవర్ కు గుండె నొప్పి పర్చూరులో బయలుదేరినప్పుడే సన్నగా ఉండవచ్చు అని డాక్టర్ చెప్తున్నారు. సకాలంలో డ్రైవర్ తను నడుపుతున్న బస్సు ను వరగానిలో ఆపి ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి వెళ్ళటం మంచి పని అయినది. ఆ సమయంలో బస్సు లో 64 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలుస్తుంది. డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సు ఆపడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్‌తో ఫ్యాషన్‌లో కొత్త విప్లవం

**విజయవాడ, డిశంబర్ 23, ప్రభాతవార్త :** . ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, ఫ్యాషన్ కళకు తెలిసిన పద్ధతులను అధిగమించి ఒక కొత్త అమోఘమైన కథను సమర్పిస్తూ ఈ సంవత్సరం ఎడిషన్ ను ముగించామని బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ప్రతినిధులు తెలిపారు. దిగ్గజపు హౌరా బ్రిడ్జి నాటకీయమైన నేపథ్యంలో, నగర చారిత్రాత్మక హుగ్లీ నదిని అద్భుతమైన రన్ వేగా మార్చే ఈ ముగింపు ఎడిషన్ డిజైనర్ అనామిక ఖన్నా ఏకేచే ప్రయోగాత్మకమైన కలక్షన్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన ఆకర్షణతో సంప్రదాయాన్ని అధిగమించి డిజైన్‌ను, ఫ్యాషన్‌ను తదుపరి యుగంలోకి తీసుకువెళ్లిందన్నారు.

## అమెజాన్ బజార్ నుండి అత్యంత స్వల్ప ధరలకు పండుగ సామగ్రి

**విజయవాడ, డిశంబర్ 23, ప్రభాతవార్త :** క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి పండుగల వేడుకలకు అత్యంత స్వల్ప ధరల్లో బహుమతులు, గృహాలంకరణ, పార్టీ ఔట్ ఫిట్స్, తప్పనిసరిగా ఉండవలసిన యాక్సెసరీలు, రెండు కోట్లకు పైగా ఉత్పత్తులను, సామాగ్రులను అందిస్తున్నట్లు అమెజాన్ బజార్ ప్రతినిధులు వెల్లడించారు. ఇంకా స్మస్ కాఫీ మగ్ బీచ్ థీమ్డ్ పెర్ల్ షెల్ ల్యాంప్, స్మాల్ ఎక్స్మాస్ ట్రీ ఫర్ టేబుల్టాప్, మెరీ క్రిస్మస్ ఉడెన్ టీ కోస్టర్స్, ఎల్ఈడీ స్నోఫ్లేక్ ఫెయిరీ స్ట్రింగ్ లైట్, ఆర్టిఫిషియల్ క్రిస్మస్ రెత్స్ గార్లాండ్స్, టీలైట్ డిజైనర్ క్యాండిల్ హోల్డర్ తదితరాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

## నేత్ర వైద్య చికిత్సలో ఆక్యులోప్లాస్టీ ప్రత్యేక విధానం

**అమరావతి, డిశంబర్ 23, ప్రభాతవార్త :** నేత్ర వైద్య చికిత్సలో ఆక్యులోప్లాస్టీ అనేది ప్రత్యేకమైన విధానమని, నేత్ర సంరక్షణలో ఆక్యులోప్లాస్టీ ఫేషియల్ కీలక పాత్ర పోషిస్తుందని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్ వీపీఈఐ)వైద్యులు, విజయవాడ క్యాంపస్ హెడ్, కన్సల్టెంట్ ఆక్యులోప్లాస్టి సర్జన్ డాక్టర్ అనసూయ గంగూలీ కపూర్ తెలిపారు. వైద్యశాల ప్రాంగణంలో సోమవారం ఆక్యులోప్లాస్టి ఫేషియల్ చికిత్సపై జరిగిన వర్క్ షాప్ లో ఆమె మాట్లాడుతూ కంటి రెప్పలో లోపాలు, కంటి నుంచి నీరు కారటం, కంటి పరిసరాలలోని లోపాలు, దృష్టి పని తీరు మరియు కంటి రూపాన్ని సవరించుటలో ఆక్యులోప్లాస్టి చికిత్స కీలక పాత్రను పోషిస్తుందన్నారు. కను రెప్పల లోపాలను, ప్టోసిస్, లాక్రిమల్ డిజార్డర్స్, కంటి గాయాలు, ట్యూమర్ వంటి వాటిని తమ హాస్పటల్లో ఆక్యులోప్లాస్టి సర్జరీ ద్వారా నివారిస్తామన్నారు. వృద్దాప్యంతో కంటి చుట్టూ ఏర్పడే వృద్ధాప్యపు చాయలను కూడ బొటోలినమ్ టాక్సిన్ ఇంజక్షన్లు మరియు డెర్మల్ ఫిల్లర్ సహాయంతో పరిష్కరిస్తామన్నారు.

## అపెక్స్ అల్టిమా ప్రొటెక్ క్యాంపెయిన్ ప్రారంభించిన ఏషియన్ పెయింట్స్

**అమరావతి, డిశంబర్ 23, ప్రభాతవార్త :** వాతావరణ పరిస్థితులు ఇళ్లను సవాలు చేస్తున్న సమయంలో తన కొత్త అపెక్స్ అల్టిమా ప్రొటెక్ క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు తెలిపారు. భారతదేశపు చెస్ దిగ్గజాలు విశ్వనాథన్ ఆనంద్, గుకేష్ దొమ్మరాజులతో కూడిన ఈ బ్రాండ్ సైన్స్, వ్యూహం, కథ చెప్పడంలో మిళితం చేసి గ్రాఫేన్ శక్తితో కూడిన ఇది మూడు అంశాలను వినూత్నంగా పరిచయం చేస్తున్నామన్నారు. గృహ యజమానులకు నిరంతర రక్షణ, నమ్మకం, దీర్ఘకాలం భరోసా, 12 సంవత్సరాల పని తీరు వారంటీతో అందిస్తున్నామని ఒగిల్వీ ఇండియా చీఫ్ క్లయెంట్ ఆఫీసర్ బీ రామనాథన్ పేర్కొన్నారు.

## కాలిఫోర్నియా బాదంతో క్రిస్మస్ పండుగ సంబరాలు ప్రత్యేకం

**విజయవాడ, డిశంబర్ 23, ప్రభాతవార్త :** క్రిస్మస్ పండుగను అత్యున్నత పోషకవిలువలు కల కాలిపోర్నియా బాదంతో ప్రత్యేకంగా జరుపుకోవాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఉత్సాహం, ఆహ్లాదం ,పండుగ ఆనంద వాగ్దానాన్ని తెస్తుంది. మీ హాలీడే భోజనాలను ఆరోగ్యకరమైన సమున్నత. మంచితనంతో బహుమతి సంప్రదాయాలను కొనసాగించాలన్నారు. సహజ సిద్ధమైన 15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తూ, శాశ్వత శక్తిని అందిస్తాయని, పోషకాహార, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి, బాలీవుడ్ స్టార్ సోహా అలీ ఖాన్‌లు వివరించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్నేషనల్ వర్క్‌ప్లేస్ గ్రూప్

**అమరావతి, డిశంబర్ 23, ప్రభాతవార్త :** హెచ్క్యూ, స్పేసెస్, రెగస్ వంటి బ్రాండ్లతో, విజయవాడలో బ్రిక్స్ అండ్ పాల్మ్స్ లో తన మొదటి హెచ్క్యూ బ్రాండెడ్ ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌తో విజయవాడలో తన తొలి హెచ్క్యూ కేంద్రం ప్రారంభించామని ప్రపంచ అతిపెద్ద వర్క్ ప్లాట్‌ఫారం అయిన ఇంటర్నేషనల్ వర్క్‌ప్లేస్ గ్రూప్ (ఐడబ్ల్యుజీ) ప్రతినిధులు వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ నగరాల్లో యాజమాన్య కార్యాలయ పరిష్కారాలకు, స్థానిక వ్యాపారాలకు ఇంటర్నేషనల్ వర్క్‌ప్లేస్ గ్రూప్ ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ను అనుసరించే ప్రీమియం వర్క్ స్పేస్ లు అందిస్తామన్నారు.

## అపెక్స్ అల్టిమా ప్రొటెక్ క్యాంపెయిన్ ప్రారంభించిన ఏషియన్ పెయింట్స్

**అమరావతి, డిశంబర్ 23, ప్రభాతవార్త :** వాతావరణ పరిస్థితులు ఇళ్లను సవాలు చేస్తున్న సమయంలో తన కొత్త అపెక్స్ అల్టిమా ప్రొటెక్ క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు తెలిపారు. భారతదేశపు చెస్ దిగ్గజాలు విశ్వనాథన్ ఆనంద్, గుకేష్ దొమ్మరాజులతో కూడిన ఈ బ్రాండ్ సైన్స్, వ్యూహం, కథ చెప్పడంలో మిళితం చేసి గ్రాఫేన్ శక్తితో కూడిన ఇది మూడు అంశాలను వినూత్నంగా పరిచయం చేస్తున్నామన్నారు. గృహ యజమానులకు నిరంతర రక్షణ, నమ్మకం, దీర్ఘకాలం భరోసా, 12 సంవత్సరాల పని తీరు వారంటీతో అందిస్తున్నామని ఒగిల్వీ ఇండియా చీఫ్ క్లయెంట్ ఆఫీసర్ బీ రామనాథన్ పేర్కొన్నారు.

## జోరుగా..హుషారుగా మంగళగిరి ప్రీమియర్ లీగ్4 పోటీలు

**మంగళగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ 4 పోటీలు జోరుగా.. హుషారుగా కొనసాగుతున్నాయి. 3వ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు 10 జట్ల మధ్య 5 మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో జేకేసీ యూత్ వర్సెస్ పీసీ వైల్డ్ థండర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో జేకేసీ యూత్ విజయం సాధించింది. రఫ్ రైడర్స్ చినకాకాని వర్సెస్ వారాహి వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో రఫ్ రైడర్స్ చినకాకాని జట్టు గెలుపొందింది.

### తహసీల్దార్ గోపాలకృష్ణకు కలెక్టర్ ప్రశంసలు

**తెనాలి టౌన్ డిసెంబర్23(ప్రభాతవార్త):** జీవీలు పునః ప్రారంభించిన తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం సందర్శించి తాసిల్దార్ కెవి. గోపాలకృష్ణను ప్రశంసించారు. సుమారు 100 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తాసిల్దార్ కార్యాలయం జీవీలు దాతల సహకారంతో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మరియు మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం జరిగింది ఈ సందర్భంగా నూతన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి కార్యాలయంలో నూతన హంగులతో ఏర్పాటైన పలు విభాగాలను ఆసక్తిగా తిలకించారు అనంతరం రికార్డ్ రూమ్ ని పరిశీలించి తాసిల్దార్ గోపాలకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా కార్యాలయానికి ఐఎస్ఓ. గుర్తింపురావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే ప్రభుత్వ కార్యాలయాన్ని ఒక కార్పొరేట్ స్థాయిలో నిర్మించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న తహసీల్దార్ కెవి. గోపాలకృష్ణను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజన సిన్హా మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







### 30న జాబ్ మేళా

**బాపట్ల,డిసెంబర్23,(ప్రభాతవార్త):** జాబ్ మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జాబ్ మేళా గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో ఈ నెల 30వ తేదీన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబ్ మేళాలు ద్వారా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి యం .మాధవి, మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, రవి కిరణ్ ఏ డి యస్ డి హారిక సౌగంధి ,తదితరులు పాల్గొన్నారు



## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఆర్థిక ప్రయోజనం

**రేపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరిస్తే రైతులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతుందని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ఎన్ఎఫ్ఎ బి.వి.శ్రీనివాస్ చెప్పారు. మంగళవారం భట్టి ప్రోలు మండల సమాఖ్య కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య





ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలను తెలియజేసేందుకు ప్రకృతి వ్యవసాయ విభాగం,డిఆర్‌డిఎ, వెలుగు, వ్యవసాయ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వలన ఆశించిన ఫలితాలు లభిస్తున్నట్లు వివరిం చారు.ప్రకృతి వ్యవసాయ విధానంలో 365 రోజులు నేలపై పంటలు పండించాలని ఆయన సూచించారు.దేశీయ విత్తనాలను ఎంపిక చేసు కోవాలన్నా రు.భూమిలో సూక్ష్మక్రిములు వ్యాప్తికి పిఎండిఎస్ సాగు చేస్తూ ఘన,ద్రవ,జీవామృతాలను వాడుకోవాల్సిన గురుతర బాధ్యతను రైతులు గుర్తించాలని ఆయన తెలియజేశారు.ఔషధ గుణాలు కలిగిన ఆకులతో తయారు చేసిన కషాయాన్ని ఉపయోగించి తెగుళ్ళు,పురుగులను నియంత్రించు కోవాలని శ్రీనివాస్ తెలిపారు.మొక్క పెరుగుదలకు పూత,పిందె సమృద్ధిగా రావడానికి కోడిగుడ్డు, నిమ్మరసం, వేప,బెల్లం ద్రావణాలను వినియోగిం చాలని ఆయన పేర్కొన్నారు. వెలుగు ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులు ప్రధాన జీవనాధారంగా వ్యవసాయ రంగాన్ని ఎంచుకున్నారని చెప్పారు.వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మారినప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యపడు తుందని ఆయన స్పష్టం చేశారు.పర్యావరణంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు, ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటలను రక్షించు కోవడానికి ప్రకృతి వ్యవసాయ విధానమే సరైన మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులు పొనుగంటి సూరిబాబు,కొక్కిగడ్డ శ్రీనివాసరావులను సన్మానించారు.ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ మండల ఎఫ్ఎంటిలు డి.యన్సీ రాణి, బాలాజీ, సురేష్,వెలుగు క్లస్టర్ కో ఆర్డినేటర్స్ పి.నరేంద్ర, కె.రజనీకుమారి, హానోక్,రత్న కిషోర్, ధనలక్ష్మి, వివోఎలు, విహెచ్‌ఎలు,గ్రామ సమైక్య ప్రతినిధులు, యానిమేటర్స్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ

**బాపట్ల,డిసెంబర్23,(ప్రభాతవార్త):** జాతీయ రహదారులపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. వార్షిక తనిఖీల భాగంగా మంగళవారం అద్దంకి రూరల్ సర్కిల్ పరిధిలోని మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ

- జాతీయ రహదారులపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి
- విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతంగా నిర్వహించాలి
- పోలీస్ సిబ్బంది అంకితభావంతో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, నిర్వహిస్తున్న క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు ఏ విధంగా జరుగుతోందో ఆరాతీసి సంబంధిత కేసు ఫైళ్లను గురించి ఆరా తీశారు. విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, సంబంధిత కోర్టులో అభియోగపత్రం దాఖలు చెయ్యాలన్నారు. జాతీయ రహదారులపై ఇతర ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయ్యాలని,గ్రామ సచివాలయ మహిళా పోలీసులు,



స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా సమావేశమై శాఖాపరంగా వారికి ఉన్న సమస్యలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ను ప్రధానంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ యొక్క ఆవశ్యకత పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రానున్న రోజులలో మంచు పడే అవకాశం ఉన్నందున, దానిని దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారిపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్‌కు ఏర్పాటు చేసిన ప్రదేశాలను వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా మేదరమెట్ల పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. స్టేషన్ పరిధిలో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరును, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించామన్నారు. నేషనల్ హైవే అథారిటీ, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్, పోలీస్ అధికారులు కలిసి బ్లాక్ స్పాట్స్‌ను సందర్శించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా బాపట్ల జిల్లాలో జాతీయ రహదారి నంబర్ 16పై ఉన్న మేదరమెట్ల, జె. పంగులూరు, మార్టూరు పోలీస్ స్టేషనల పరిధిలో బ్లాక్ స్పాట్స్, రోడ్డు ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ఈ రోజు ఉదయం నుంచి సందర్శించామన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర డీజీపీ రోడ్డు భద్రతకు సంబంధించి జారీచేసిన అనేక సూచనలు చేసిన నేపథ్యంలో, రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు



జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక రోడ్ సేఫ్టీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జాతీయ రహదారులపై తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలలో పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, జాతీయ రహదారులకు సంబంధించిన అధికారులు, టోల్ ప్లాజాలకు చెందిన సిబ్బంది కూడా ఉంటారన్నారు.ఈ బృందాలు విస్తృతంగా రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపడుతున్నాయన్నారు. జాతీయ రహదారి 16పై ప్రత్యేకంగా నాన్‌వేరింగ్ హెల్మెట్‌పై దృష్టి సారించామన్నారు. మేదరమెట్ల, జె. పంగులూరు, మార్టూరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో జాతీయ రహదారి ఆనుకుని ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు హెల్మెట్ లేకుండా జాతీయ రహదారిపై ప్రయాణం చేయరాదన్నారు.. అన్ని జాగ్రత్తలు పాటిస్తూ జాతీయ రహదారులపై ప్రయాణించాలన్నారు.ఎక్కడపడితే అక్కడ జాతీయ రహదారిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. తప్పని సరిగా ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించి మాత్రమే జాతీయ రహదారిపైకి రావాలని సూచించారు. ఇప్పటికే ప్రజలకు విస్తృత అవగాహన కల్పించామని తెలిపారు. టోల్ ప్లాజాల వద్ద ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో భారీ వాహనాలను ఆపి ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని రాత్రి రెండు గంటల నుంచి ఉదయం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నామని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, భారీ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెల నుంచి ఇప్పటి వరకు సుమారు 2200 బస్సులను తనిఖీ చేయడం జరిగిందని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చలానాలు విధించామని తెలిపారు. కొన్ని సందర్భాలలో మద్యం సేవించి ట్రావెల్స్ బస్సులు నడుపుతున్న బస్సు డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రత్యేకచర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్, అద్దంకి రూరల్ సర్కిల్ సీఐ మల్లికార్జున, మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు

**భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 23, ప్రభాతవార్త:** వేమూరు నియోజకవర్గంలోని భట్టి ప్రోలులో ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి రూ.35 లక్షల నిధులు మంజూరైనట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.



మంగళవారం ఆయన మాట్లాడుతూ భట్టి ప్రోలులోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో స్పందించిన వేమూరు శాసనసభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అవసరమైన నిధులను మంజూరు చేయించారని చెప్పారు.నూతన భవన నిర్మాణ పనులకు సంబంధించి బుధవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శంకుస్థాపన చేస్తారని తూనుగుంట్ల సాయిబాబా పేర్కొన్నారు.ఆయుర్వేద వైద్యశాల నూతన భవన నిర్మాణానికి ఆయుష్ విభాగం నుంచి నిధులు సమకూరటం అభినందనీయ మన్నారు. భట్టి ప్రోలు ప్రాంతంలో ఆయుర్వేద వైద్యాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన వివరించారు.భూమి పూజ కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని సాయిబాబా కోరారు.

## భట్టి ప్రోలు పంచాయతీ మాజీ సభ్యుడు కోటేశ్వరరావు మృతి

**భట్టిప్రోలు(రేపల్లె), డిసెంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు,భట్టి ప్రోలు పంచాయతీ మాజీ సభ్యుడు వేల్పూరి వెంకట కోటేశ్వరరావు మంగళవారం మృతి చెందారు.1986-91 కాలంలో భట్టి ప్రోలు వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌గా,1988-1995 కాలంలో భట్టిప్రోలు పంచాయతీ బోర్డు సభ్యుడిగా సేవలు అందించారు.వీరికి భార్య,ఇరువురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కోటేశ్వరరావు రెండో కుమారుడు వేల్పూరి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ యువ కాపునాడు అధ్యక్షునిగా పనిచేస్తున్నారు.కోటేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించిన సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం విద్యాసంస్థ కరస్పాండెంట్ వేల్పూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,దేవినేని రామచంద్రరావు,కుంచే వెంకటేశ్వరరావు ,యర్రంశెట్టి నందీశ్వరరావు,కుంచే శంకరరావు,లక్ష్మీప్రసన్న కుమార్,వివిధ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## వినియోగదారుల హక్కులపై అవగాహన

**రేపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:** వినియోగదారుల హక్కులు,బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవిచంద్ర కుమార్



అన్నారు.మంగళవారం రేపల్లెలోని అనగాని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేయాలన్నారు.మోసపూరిత ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.వాణిజ్య విభాగం అధిపతి మట్టా బుజ్జిబాబు మాట్లాడుతూ మోసపోతే ఫిర్యాదు చేయాల్సిన బాధ్యతను వినియోగదారులు గుర్తించాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం, వినియోగదారుల హక్కులు,ఫిర్యాదుల పరిష్కార విధానాలు,వినియోగదారుల సేవలు తదితర అంశాలపై అవగాహన పెంపొందించు కోవాలని ఆయన పేర్కొన్నారు .వినియోగదారుల అవగాహనపై విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులకు ఆన్‌లైన్ ప్రశంసా పత్రాలు జారీచేశారు.ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఎం.దాసు,కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ పి.మురళీ,కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ వెంకట బాలజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం

**రేపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ప్రపంచ మానవాళికి ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె.సాజిద్ పాషా




అన్నారు. మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపిన భక్తి మార్గం ప్రజలకు మేలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్కె రిజ్వానా,అధ్యాపకులు రవిబాబు, శశికుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీస్తు పుట్టుక ప్రపంచానికే ఆదర్శం : ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్,ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

**తెనాలి టౌన్ డిసెంబర్23(ప్రభాతవార్త):** క్రీస్తు పుట్టుక ప్రపంచానికే రక్షణకరమని ఎస్సీ కమీషన్ చైర్మన్, కొత్తపల్లి జవహర్,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.ఆర్టీసీ బస్టాండ్ ఎస్సీ కార్పొరేషన్ కాంప్లెక్స్ ఆవరణలో 23వ ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు సేవరత్న సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెనీ క్రిస్టినా, వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు,తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరికరి ప్రీతం,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర డీజీపీ కూచిపూడి బాబురావు,హార్వెస్ట్ ఇండియా అధినేత కత్తెర సురేష్ కుమార్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ముఖ్యఅతిథిగాలు విచ్చేశారు.తొలిత జడ్పీ చైర్మన్ హెనీ క్రిస్టినా క్రిస్మస్ ట్రీని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.అనంతరం ముఖ్యఅతిథిలు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తపల్లి జవహర్ మాట్లాడుతూ సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో 23 ఏళ్ల నుంచి సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు.ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక ప్రపంచానికే ఆదర్శమని కంటిన్యూగా 23 ఏళ్ల నుంచి చేయడం సంతోషకరమని అన్నారు.నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ సాధారణంగా సెమి క్రిస్మస్ వేడుకలు కొన్నేళ్ళు నిర్వహిస్తారని కానీ సుద్దపల్లి నాగరాజు 23 ఏళ్ల నుంచి ఆపకుండా చేయడం



అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లవరపు విజయ్ కుమార్,నలుకుర్తి రమేష్,పాలడుగు సురేంద్ర,పరుచూరి రమ్య,భావన, జొన్నాధుల మహేష్,కుద్దూస్,మాస్ రాష్ట్ర అధ్యక్షులు కూచిపూడి మోహన్ మాదిగ,కొలకలూరి కిరణ్,కోట్ల దిలీప్,లింగాల రమేష్, వినయ్,దేవా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగిపై దాడి
## నల్లబ్యాడ్జిలతో ఉద్యోగుల నిరసన

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్ 23, (ప్రభాతవార్త):** తెనాలి పురపాలక సంఘం లోని టౌన్ ప్లానింగ్ ఉద్యోగి వెంకట్రామయ్యపై, జరిగిన దాడిని నిరసనగా, మున్సిపల్ ఉద్యోగులు, కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ,ఫ్లెక్సీ తీయమన్నందుకు,చైన్ మెన్ వెంకట్రామ



నిరసిస్తూ, మంగళవారం పురపాలకసంఘ ఉద్యోగులు పెన్ డౌన్ చేశారు.అనంతరం కమీషనర్ కు వినతిపత్రం అందించారు. విధినిర్వహణలో భాగంగా,పట్టణంలో అనధికార ఫ్లెక్సీలను తొలగించే క్రమంలో, తమ పార్టీ ఫ్లెక్సీలను తొలగించటంపై ఆగ్రహించిన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ భర్త కుర్రా శ్రీను,ప్లానింగ్ విభాగంలో చైన్ మెన్ గా పనిచేసే వెంకట్రామయ్యపై దాడికి య్యపై,13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత భర్త కుర్రా శ్రీను దాడి చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని,సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తూ,వారిపై దాడికి దిగటం బాధాకరం ˜మన్నారు.ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ,విధుల్లో ఉన్న ఉద్యోగిని కొట్టటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం దాడి ఘటనపై ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ధనుర్మాసంలో నగర సంకీర్తన

**భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 23, ప్రభాతవార్త:** భట్టి ప్రోలు మండలంలోని ఐలవరంలో మంగళవారం ధనుర్మాసం




సందర్భంగా సమరసత నగర సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి దేవస్థానం నుండి మేలుకొలుపు,నగర సంకీర్తనలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకుడు దీవి రఘునాథ చక్రవర్తి ప్రభాత సేవ తిరుప్పావై గోత్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.నగర సంకీర్తన కన్వీనర్ కొసనం భాస్కర వెంకటరమణ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అనాదిగా స్వామివారిని కీర్తిస్తూ మేలుకొలుపు, సంకీర్తన వంటి కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జంజనం హేమశంకరరావు,కొడాలి నరసింహారావు,చందలూరి నారాయణ,జొన్నాదుల సాంబశివరావు, జవ్వాది రమేష్, సత్యనారాయణ,జొన్నాదుల సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

## నేటి దర్శకులకు స్ఫూర్తి బాలచందర్

**తెనాలి టౌన్ డిసెంబర్23,(ప్రభాతవార్త):** దర్శకత్వానికే దిక్సూచి అయిన కె.బాలచందర్ దగ్గర కొంత కాలం శిష్యుడిగా పనిచేసే అదృష్టం రావటం నా పూర్వజన్మ సుకృతమని ఖిమా ఏపిఖి వ్యవస్థాపకులు,సినీదర్శకుడు దిలీప్ రాజా పేర్కొన్నారు.దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ గ్రహీత,శతచిత్ర దర్శకుడు స్వర్గీయ



కె.బాలచందర్ 11వ వర్థంతిని స్థానిక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా ఎపి) కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు.ముందుగా దివంగత బాలచందర్ చిత్రపటానికి మా ఏపి సభ్యులు నివాళులర్పించారుఈ కార్యక్రమానికి నటుడు మీసాల భాస్కర్ అలియాస్ వేమూరి విజయభాస్కర్ అధ్యక్షత వహించారు.అనంతరం దిలీప్ రాజా మాట్లాడుతూ, గ్రాఫిక్స్, వి.ఎఫ్. ఎక్స్‌ల మాయాజాలం రానికాలంలో వెండితెరపై అద్భుతాలు సృష్టించిన మహాదర్శకుడు బాలచందర్ అన్నారు.ఎందరో సినీపరిశ్రమలో దర్శకులు కావడానికి కె.బాలచందర్ ని స్ఫూర్తిగా తీసుకుని సినీ చరిత్రలో దర్శకులుగా మిగిలిపోయారన్నారు. రజనీకాంత్, కమలహాసన్, మమ్ముట్టి, శ్రీదేవి, జయప్రద, జయసుధ,సరిత, శ్రీవిద్య, ప్రకాష్ రాజ్,లాంటి అగ్రనటీనటులెందరినో సినిమాకు బాలచందర్ పరిచయం చేశారని ఆయన తెలిపారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన మరోచరిత్ర అంతులేని కథ,ఆకలిరాజ్యం,ఇది కథకాదు, గుప్పెడు మనసు, కోకిలమ్మ,ఏక్ తుఝే కేలియే లాంటీ బ్లాక్‌బస్టర్ చిత్రాలన్నీ సినీపరిశ్రమ బ్రతికున్నంతకాలం చిరంజీవులుగానే ఉంటాయని ఆయన పేర్కొన్నారు. బాలచందర్ సృష్టించిన దాహం..దాహం(తన్నీర్..తన్నీర్) చిత్రానికి జాతీయ అవార్డు,చిరంజీవితో చిత్రీకరించిన రుద్రవీణ చిత్రానికి నర్గీస్ దత్ అవార్డు, మొత్తం64 అవార్డులు సాధించిన బాలచందర్ తనకు ఆత్మీయగురువని దిలీప్ రాజా వివరించారు.సభాధ్యక్షుడు మీసాల భాస్కర్ మాట్లాడుతూ, ఏ హీరో కోసం కథ తయారుచేయకుండా కథ ప్రకారం హీరోలను ఎన్నిక చేసుకున్న ఏకైక దర్శకుడు బాలచందర్ అన్నారు. ఏ.ఆర్.రహమాన్ కు సంగీతం చేసే అవకాశం ఇచ్చారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమలో సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు,నటులు మిలటరీ ప్రసాద్,పినపాటి సురేష్ బాబు, కారుమూరు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

## శివారుప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం : కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్23(ప్రభాతవార్త):** పట్టణంలో శివారు ప్రాంతాల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని చెంచుపేట శివారు ఇందిరాయానాది కాలనీ సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబం లో ఎంతమంది సభ్యులు ఉంటున్నారని ఏఏ వృత్తులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎంత కాలంగా ఇక్కడ ఉంటున్నారు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు అందుతున్నాయా అని ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని అలాగే చిన్నపిల్లలను పాఠశాలకు పంపాలని సూచించారు. కమిషనర్ వెంట పురపాలక సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగే క్రిస్మస్ : ఎంపీపీ

**కొల్లిపర, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** కులమతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రంగారావు, సిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి, వైద్యాధికారులు మాధురీలత, సుప్రీయ, మణికంఠ, నాయకులు భీమవరపు సంజీవరెడ్డి, భీమవరపు కిషోర్‌రెడ్డి, అడపా నారాయణరెడ్డి, భీమవరపు సునీత, కేసన సీత, పాల్గొన్నారు.



## సుమేధ హైస్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**గుంటూరు విద్య డిసెంబర్ 23 ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో చిన్నారులు శాంటా క్లాజ్ వేషధారణలో చూడ ముచ్చటను గొల్పి ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో ఆదరణ కర్త మినిస్ట్రీస్ ఫౌండర్ సుబ్బారెడ్డి దైవ వర్తమానాన్ని అందించారు. క్రీస్తు జననం ,క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రార్థన నడిపింపుతో దైవాశీస్సులు అందించారు. సుమేధా హై స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సకల జీవ మానవాళికి శాంతి సమాధానం క్షమా ప్రేమను పంచడానికి క్రీస్తు జననం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు క్రీస్తు జనన



రూపకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఏ ఈ ఎల్ సి ప్రధాన కార్యాలయంలో క్రీస్తు జన్మదిన వేడుకలు

**గుంటూరు విద్య డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ సంఘం ప్రధాన కార్యాలయంలో క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ సంఘం గత 184 సంవత్సరాలుగా సామాజిక క్రైస్తవ ఆధ్యాత్మిక పరిచర్యలో ఎన్నో కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్లో గొప్ప కార్యములు క్రీస్తు ప్రభు పేరుతో సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని క్రీస్తు ప్రభువు జన్మదినాన్ని ఏఈఎల్సి ప్రధాన కార్యాలయంలో మంగళవారం అత్యంత భక్తి శ్రద్దల మధ్య సంతోషదాయకంగా జరుపుకున్నారు. ఏ ఈ ఎల్ సి ప్రధాన కార్యాలయంలోని ఉద్యోగులు ఇతర గౌరవ సేవకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుత ఏ ఈ ఎల్ సి అడ్మినిస్ట్రేటర్, సీనియర్ డివిజన్ విశ్రాంత సివిల్ జడ్జి జోసెఫ్ పిఎస్ మాట్లాడుతూ క్రీస్తు వారి ప్రేమ శాంతి సమాధానం ప్రజలందరికీ కలగాలని పిలుపునిచ్చారు .ప్రస్తుత ఏ ఈ ఎల్ సి సెక్రటరీ కంట్రోలర్ జూనియర్ డివిజన్ విశ్రాంత జూనియర్ సివిల్ జడ్జి నేలటూరి జేసు రత్నకుమార్ కార్యక్రమంలో పాల్గొని క్రీస్తు పేరిట శుభాకాంక్షలు అందజేశారు.

# డాక్టరు కాక ముందే 'ఊరి చికిత్స'కు ఉత్సాహం



ఓ యువతి అనుకోకుండానే తన ఊరికి సేవ చేయాలన్న సంకల్పాన్ని నెరవేర్చుకుంది. ఊహించని స్థాయిలో వచ్చిన ఆదరణను అది పుచ్చుకుని. 2700 మంది ఓటర్లున్న వైశాఖ పురం సర్పంచ్‌గా ప్రజాసేవకు అంకురార్పణ చేసింది కావలి నిఖిత. ఆ గ్రామంలో 548ఓట్ల మెజారిటీతో విజేతగా నిలిచింది. ఆమె మూడో సంవత్సరం మెడిసిన్ చదువుతున్న నిఖిత రాష్ట్రంలో ఎన్నికైన సర్పంచులలో అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం కూడా. పేరుకు తగ్గట్టుగానే పుట్టిన నేల సొంతూరు సేవకు దిగింది. తల్లి టీచరు, తండ్రి డిప్యూటీ కలెక్టరు. పైగా ఆ గ్రామం బిసి (ఎ)కులానికి రిజర్వ్ కావడంతో ఆమెలో ఉత్సాహం ఉరకలు వేసింది . ఆమె అంతరాంతరాలలో ఉన్న సేవాభావం తట్టిలేపింది. నిఖితకు మహిళా ఓటర్ల నుంచే గట్టి మద్దతు లభించిందని నమ్ముతోంది. తనది మారుమూల పల్లెటూరు, తన గ్రామానికి బస్సే రాదు. ఎందరు మహిళలున్నా బస్సు లేకుంటే మహాలక్ష్మిలేలా? అనుకుంటూనే ముందుకు సాగుతోంది. ఊరికి బస్సు రప్పించడమే ధ్యేయంగా పెట్టుకుంది. తెలంగాణలోని వనపర్తి జిల్లాలోని పెబ్బేరుమండలం వైశాఖపురం గ్రామ సర్పంచ్‌గా గెలిచిన ఆమెకు గ్రామానికి ఏమి చేయాలో స్పష్టమైన అవగాహన కూడా ఉంది. తల్లితండ్రులిద్దరూ ప్రభుత్వ కొలువులో ఉన్నందున సేవా దృక్పథం దానంతటదే పాదుకొల్పింది. ప్రాథమిక, పౌర, మౌలిక సదుపాయాలను మెరుగు పరచకలిగితేనే తనకు సార్థకత ఉంటుందని అలా జరిగి నప్పుడే తనను అందలం ఎక్కించిన అతివల హితైభిలాషిగా మారుస్తుందని భావిస్తోంది. ఆ ఊరికి మరో సమస్య తాగు నీటి సమస్య. పైప్‌లైన్‌ల వంటి మౌలిక వనరులు కూడా మృగ్యమే. దానికి భగీరథ ప్రయత్నం చేయాల్సిందే. ఒక వైద్య విద్యార్థి గా తన గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం తనకు తృప్తి కలిగించే అంశంగా నిఖిత 'చెలి' ప్రతినిధికి వివరించింది.

- నెలవెట్ల సతీష్ కుమార్ రెడ్డి

## అందానికి మెరుగులు



అందా నికి మెరుగులు అందాన్ని అందరూ కోరుకుం టారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. అందాన్ని అందరూ కోరుకుం టారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. అలా కాకుండా ఉండాలంటే.. ఇలా చేయండి. సన్‌స్క్రీన్ లోషన్స్ బయటికి వెళ్లినప్పుడే రాసుకోవాలని చాలామంది అనుకుంటారు. కానీ, ఇంటిలోపల కూడా యూవీ కిరణాల ప్రభావం ఉంటుంది. అందువల్ల ఇంట్లో ఉన్నప్పుడు కూడా సన్‌స్క్రీన్ లోషన్స్ వాడటం మంచిది. అలాగే.. మేకప్ బ్రష్‌లను రెగ్యులర్‌గా శుభ్రం చేస్తుండాలి. లేకుంటే, అందులో బ్యాక్టీరియా చేరి, చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇక మరికొందరైతే రాత్రి పూట మేకప్ తీయ కుండానే పడుకుంటారు. ఇలా చేయడం వల్ల చర్మరంధ్రాలు మూసుకు పోయి.. మొటిమలు, డల్ స్కిన్‌కు దారితీస్తుంది. అందుకని పడుకునే ముందు మేకప్ తీయడం ఉత్తమం. ముఖాన్ని ఎక్కువసార్లు కడగడం కూడా ఇబ్బంది తెచ్చిపెడుతుంది. చర్మంలోని సహజసిద్ధమైన నూనెలను కోల్పోవాల్సి వస్తుంది.

## తిరుప్పావై

### 9వ పాశురము



తూమణిమాడత్తుశుత్తుమ్
విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్
కణ్ వళరుమ్ మామాన్‌మగళే!
మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్,
మామీర్! అవళై యెళుప్పీరో,
ఉన్మగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో,
అనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్
మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్
ఎన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో
ఎమ్బావాయ్.

భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామకూతురైన ఓ గోపిక, ఆ గదితలుపులు మణులతో నిర్మించ బడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్ళెము తీయమని కోరుతున్నారు. ఆమెతల్లిని "నీకూతురు మూగదా? చెవిటిదా? రోగిష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా? అడుగుతున్నారు. మహామాయావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠ వాసా, 'మాధవా' అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు.

ఫలం: 'భక్తి కలుగుతుంది.'

## కెరియర్‌లో ఎదగాలా?

కష్టపడి పనిచేస్తారు... మంచి ఫలితాలు రాబడ తారు... అయినా కెరియర్‌లో ఎదిగే విషయానికి వచ్చేసరికి ఆడవాళ్ళు వెనకబడతారు. దీనికి వాళ్లను వాళ్లు మార్కెటింగ్ చేసుకోలేకపోవ డమే కారణం అంటారు. బెర్నాడెట్ జాయ్. క్రాష్ యువర్ మనీ గోల్స్ సంస్థ సీఈఓ ఈమె ఎదగడానికి ఏం వేయాలో కూడా చెబు తున్నారు....సెల్ఫ్ మేడ్ మిలియనీర్... బెర్నడెటికి ఉన్న పేరు/ కానీ ఈ ఏషియన్ అమెరికన్ ఒకప్పుడు ఓ సాధారణ ఉద్యోగం. హెచ్‌ఎర్ రిక్రూటర్గా పదేళ్ల పనిచేశారు. చాలామంది మహిళలు ఎంత బాగా పనిచేసినా... తమ నైపుణ్యాలను, సాధించిన విజయాలను చెప్పు కోవడంలో తడబడటం గమనిం చారు. బెర్నాడెట్. అదే వారిని వెనకపడేలా చేస్తున్నామని గ్రహించారు. తన విషయంలోనూ ఆత్మపరిశీలన చేసుకున్నాకే ఉద్యోగాన్ని వదిలి వ్యాపారబాట పట్టారు. ఆంత్రప్రెన్యూర్గా రాణిస్తున్నారు. తనకు సాయపడిన 3 సూత్రాలను ప్రపంచంతో పంచుకున్నారిలా...



**లింక్‌లో పంచుకోండి:** కెరియర్లో స్థిరపడాలి. ముందుకు సాగాలనుకునే వారికి సాయపడే వేదిక లింక్డిన్. అయితే దాన్ని రెజ్యూమెకి ప్రతిరూపంలా మార్చొద్దు. సంబంధిత మీ హెడ్లైన్, సమ్మరీ సెక్షన్లలో తాజా విజయాలకు చోటిస్తూ వెళ్లండి. మీ నైపుణ్యాలను పరిచయం చేసే విష యాలకే ఖాతాలో చోటివ్వండి.. మీ ప్రతిభను, ప్రారంభాన్ని చూపే మార్గమిది.

**ఫీడ్బ్యాక్ కోరండి:** ఏదైనా వస్తువును కొనేప్పుడు ఖీఫీడ్‌బ్యాక్ తెలుసుకుంటాం... అవునా? మీ పని, ఉత్పత్తి వంటి విషయాలలోనూ ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం మర్చిపోవద్దు. దాని ప్రకారం మీ పనితీరులో మార్పులూ చేసుకోవాలి. లింక్‌లో అది రెకమెండేషన్‌గా కనిపిస్తుంది. మీరు పనిచేసిన వారి నుంచి రెకమెండేషన్ కోరొచ్చు. నా ఖాతాలో అవి చాలానే కనిపిస్తాయి. నా వ్యాపారాభివృద్ధికి అది చాలా ఉపయోగపడింది. నా బలాలివి అని చెప్పుకొంటే సరిపోదు. ఎదుటివారూ గుర్తించినప్పుడే మరింత ప్రయోజనం.

## 'దమ్ కీ రోటి'



విభిన్న రుచులకు హైదరాబాద్ నెలవు. ఆ వెరైటీలను ఆస్వాదించడంలో హైదరా బాదీలు ముందుంటారు. బేకరీ ఫుడ్‌లో ద బెస్ట్‌గా నిలుస్తుంది'దమ్ కీ రోట్ట్. ముఖ్యంగా ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల ముహర్రమ్ మాసం పది రోజులు దమ్ కీ రోట్ట్‌కు బాగా గిరాకీ ఉంటుంది. నిజాం కాలంలో ముహర్రమ్ సందర్భంగా బీదసాద లకు వీటిని పంచే సంప్రదాయం ఉండేది. టీ సాసర్ పరిమాణంలో ఉబ్బెత్తుగా ఉండే ఈ కుకీస్ రుచి పసందుగా ఉంటుంది. పోషకాల ఖజానాగానూ పేరుంది. గోధుమపిండి, సాబుదానా, తేనె, వెన్న, పాల ఉత్పత్తులు రంగరించి వెజిటబుల్ ఆయిల్‌లో వేయించి చేస్తారు. ఎగ్ ఫ్రీ కావడంతో శాకాహారులూ లాగించేయొచ్చు. సాధారణంగా ముహర్రమ్ మొదటి పదిరోజులూ వీటి విక్రయాలు సాగుతాయి. ఈ దఫా నెలంతా విక్రయించ డానికి బేకరీదారులు సిద్ధమ య్యారు. వీటి ధర రూ.400 నుంచి రూ. 750 వరకు పలుకు తున్నది. ఇంకెందుకు ఆలస్యం దమ్ కీ రోట్ట్‌ను మీరూ ఆస్వాదించేయండి.

## స్పెర్మ్‌తో ఫేషియల్..



ఛీ.. ఏంటిదీ... వినడానికే చాలా ఇబ్బందిగా ఉంది కదూ! ఈమధ్య ఓ టీవీ షోలో హాలీవుడ్ అందాల నటికిమ్క్ర ర్దాషియాన్...నా చర్మ సౌందర్య రహస్యం స్పెర్మ్ ఫేషియల్ అని చెప్పినప్పుడు అందరూ అలానే నోరెళ్లబెట్టారు. ఇంతకీ ఆ స్పెర్మ్ ఎక్కడినుంచి సేకరిస్తారో తెలుసా... ప్రత్యేకంగా పెంచిన సాల్మన్ చేపల నుంచి, వాటి వీర్యంతోనూ, అందులోంచి సేకరించిన ఎన్‌ఎతోనూ రకరకాల సౌందర్యోత్పత్తుల్నీ తయారు చేస్తున్నారు. చర్మాన్ని బిగుతుగానూ, యవ్వనంగానూ మార్చడానికి పలు రసాయనాలతో చేసే బొటాక్స్ ఇంజక్షన్లను వాడుతుంటారు చాలామంది. అయితే ఈ స్పెర్మ్ ఫేషియల్స్, ఫిల్లర్స్ ఇప్పుడు ఆ బొటాక్స్‌కు "ప్రత్యామ్నాయంగా మారాయట. మనదేశంలో కూడా అందుబాటులో ఉన్న ఈ ఫేషియల్ ధర యాభై వేలకు పైమాటే మరి.

## రంగవల్లి



19 చుక్కలు,
5 వరుసలు, ఇటు అటు వదిలి
5 వరకు



- పద్మ పుల్లమరాజు
సీతారాంబాగ్



### ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

# తెర

## 'దండోరా' .. ప్రీ రిలీజ్ ఈవెంట్



వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందించిన తాజా చిత్రం 'దండోరా' ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మోనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ ఈవెంట్‌లో..అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. .. 'దండోరా' నిర్మాత బెన్నీ గారి చిత్రాలంటే నాకు చాలా ఇష్టం. ఆయనకు సినిమా మీద ఉండే అభిరుచి నాకు చాలా ఇష్టం. ఆయనెప్పుడూ టేస్ట్ ఉన్న చిత్రాల్నే నిర్మిస్తుంటారు. మళ్లీ డిసెంబర్ 25న ఈ'దండోర్రాతో ఆయనకు విజయం దక్కాలి. అని అన్నారు...శివాజీ మాట్లాడుతూ.. ..'నా సోదరుడు అనిల్ రావడంతో మా సినిమా మరింత మందికి రీచ్ అవుతుంది. డప్పు సౌండ్ వింటే నాకు పూనకం వస్తుంది. నిర్మాత బెనర్జీ ఎంతో అభిరుచి ఉన్న వ్యక్తి. మంచి కథల్ని సెలెక్ట్ చేసుకోవడం అంత సులభమైన పని కాదు. బెనర్జీ గారికి కథల మీద మంచి పట్టు ఉంది.'దండోర్రా తరువాత ఆయన్ను చూసే తీరు మారుతుంది. అని అన్నారు...నవదీప్ మాట్లాడుతూ.. ..'దండోర్రాలో ఏదో ఒక కొత్త విషయం, మ్యాటర్ ఉందని మాత్రం జనాల వరకు రీచ్ అయింది. డిసెంబర్ 23 నుంచే మేం ప్రీమియర్లను వేస్తున్నాం. ర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మాట్లాడుతూ.. ..మురళీ నాకు మూడేళ్ల క్రితం స్టోరీ చెప్పాడు. అప్పటి నుంచి మా ప్రయాణం కొనసాగుతూనే ఉంది.'దండోర్రా లాంటి చిత్రాన్ని సపోర్ట్ చేయాలంటే ఆర్టిస్టులు, టెక్నీషియన్ల సపోర్ట్ ఎంతో అవసరం.

## 'రౌడీ జనార్ధన' తో విజయ్ దేవరకొండ అందరినీ అలరిస్తాడు: దిల్‌రాజు



స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న క్రేజీ మూవీ 'రౌడీ జనార్ధన' స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తు న్నారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా 'రౌడీ జనార్ధన' సినిమా రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను ఈ రోజు హైదరాబాద్‌లో విజయ్ దేవరకొండ అభిమానుల కేరింతల మధ్య గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలోప్రొడక్షన్ డిజైనర్ డినో శంకర్ మాట్లాడుతూ డైరెక్టర్ రవికిరణ్ ఈ సినిమా కోసం నన్ను అప్రోచ్ అయ్యాడు. ఆయనను మొదటిసారి కలిసినప్పుడే ఎంత పెద్ద విజన్ తో ఉన్నాడు డీవోపీ ఆనంద్ సి చంద్రన్ మాట్లాడుతూ రౌడీ ఫ్యామిలీ అందరికీ హాయ్. మీకు రౌడీ జనార్ధన టైటిల్ గ్లింప్స్ నచ్చిందని నమ్ముతున్నాను. డైరెక్టర్ రవికిరణ్ కోలా మాట్లా డుతూ మీ అందరి లాగే నేను కూడా విజయ్ దేవరకొండ అభిమానిని. నేను అభిమానించే కీర్తి సురేష్, రాజు గారు వంటి వారితో కలిసి ఈ సినిమా చేస్తున్నాను. రౌడీ జనార్ధన టైటిల్ మీకు నచ్చిందని అనుకుంటున్నా.. అన్నారు.ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ రౌడీ జనార్ధన టైటిల్ గ్లింప్స్ మీకు చూపించేందుకు రవి కిరణ్ కొద్ది రోజులుగా తన టీమ్‌తో వర్క్ చేస్తూ వచ్చాడు. మూడు రోజుల క్రితం ఈ సినిమాను ఎలా చూపించబోతున్నాం అనేది చిన్న స్టోరీ రివీల్ చేశాడు. విజయ్ దేవరకొండ డిఫరెంట్ డిఫరెంట్ మూవీస్ చేస్తూ వచ్చాడు కానీ తొలిసారిగా ఈ మూవీలో ఆంధ్రలోని ఈస్ట్ గోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. విజయ్ ఈస్ట్ గోదావరి యాసలో మాట్లాడటం ఈ స్టోరీ విన్నప్పుడు నాకు యూనిక్‌గా అనిపించింది.

## 'వృషభ' ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది




ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీవాస్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'వృషభ'. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ నెల 25న గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొ స్తోంది. 'వృషభ' ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది 'వృషభ' చిత్రాన్ని కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభాకపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరబ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహిపరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న 'వృషభ' సినిమాను దర్శకుడు నందకిషోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్య క్రమంలోనటుడు బలగం సంజయ్ మాట్లాడుతూ ఏడాది కిందట 'వృషభ' సినిమా షూటింగ్ చేశాం. షూటింగ్ మొత్తం ముంబైలో జరిగింది. మోహన్ లాల్ గారితో కలిసి నటించడం మర్చిపోలేను. నటుడు అలీ మాట్లాడుతూ ఈ చిత్ర దర్శకుడు నందకిషోర్ కన్నడలో చేసిన ప్రతి సినిమా హిట్టే. పొగరు, కరెంట్ తీగ వంటి చిత్రాలు ఆయనవే. ఈ సినిమాను ఎంతో కష్టపడి నందకిషోర్ రూపొందించారు. హీరో సమర్జిత్ లంకేష్ మాట్లాడుతూ 'వృషభ' బిగ్గెస్ట్ యాక్షన్ ఫిలిం. అలాగే లవ్, ఫాదర్ సన్ మధ్య ఎమోషన్ కూడా చాలా ఉంటుంది. మోహన్ లాల్ గారితో నటించేప్పుడు మొదట భయం వేసింది. ఆయనే నన్ను ఎంకరేజ్ చేసి నటించేలా చేశారు.

## 'ఆర్‌కె దీక్ష' చిత్ర నూతన పోస్టర్ లాంచ్



ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఆరే దీక్ష. తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా చిత్ర ప్రముఖుల చేతుల మీదగా ఈ చిత్ర నూతన పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్శక నిర్మాత పితాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు సమర్పకులు డి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. దీక్ష అనే చిత్రంలో నటీనటులు ఎంతో ఉత్సాహంగా నటించి సినిమాలో చేశారు.నటుడు కిరణ్ మాట్లాడుతూ... వేదికను అలంకరించిన అందరికీ నా నమస్కారం. దీక్ష చిత్రంలో హీరోగా నటించినందుకు గర్వంగా ఉంది. ఎన్నో విషయాలలో బిజీగా ఉండే రామకృష్ణ గారు అన్ని బాధ్యతలు నిర్వహిస్తూ ఈ సినిమా చేయడం గొప్ప విషయం. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈరోజు మా దీక్ష చిత్ర పోస్టర్ లాంచ్ విడుదలకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు.

## ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా 'ఈషా'



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుక రాబోతున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల25న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో అఖిల్‌రాజ్ విలేకరులతో మాట్లాడారు.ఆ విశేషాలివి.

**రాజు వెడ్స్ రాంబాయి సక్సెస్ తరువాత కొంత గ్యాప్ లోనే ఈషా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు?**

అనుకోకుండా ఈసినిమా విడుదల డేట్ కుదిరింది. రాజు వెడ్స్ రాంబాయి కంటే ముందు ఒప్పుకున్న సినిమా ఇది. అడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయిన సినిమా ఇది. దర్శకుడు 'ఈషా' శ్రీనివాస్ మన్నె, దర్శకుడు శ్రీనివాస్ రాగా గారు నన్నుఎంపిక చేసుకున్నారు. ప్రేక్షకులు ఈ సినిమా ను కూడా ఆదరిస్తారని నమ్మకం ఉంది.

**ఈషా కథ వినగానే మీకు ఎలా అనిపించింది?**

ఈ కథ చెప్పగానే ఎంతో షాకింగ్‌గా అనిపించింది. నేను ఎంతో ఎంగేజ్ అయ్యాను.

**కథ వినగానే మీరు ఉలిక్కిపడ్డారా?**

కథ చెప్పినప్పుడు నేను కూడా ఉలిక్కి పడ్డాను.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

వినయ్ అనే పాత్రను చేస్తున్నాను. నలుగురు చిన్నప్పటి స్నేహితుల్లో నేను ఒకర్ని. త్రిగుణ్, సిరి, హెబ్బా పటేల్, మైమ్ మధు వంటి మంచి నటులతో తో కలిసి నటించడం సంతోషంగా ఉంది.

**దర్శకుడు శ్రీనివాస్ మన్నె గురించి?**

సినిమా పట్ల కన్విక్షన్, క్లారిటి ఉన్న దర్శకుడు. థ్రిలింగ్ ఎలిమెంట్స్ విషయంలో ఆయన చాలా స్ట్రాంగ్. ఇది తప్పకుండా విజయవంతం అవుతుందని అనుకుంటున్నాను.

## డైమండ్ డెకాయిట్ మూవీ టీజర్ రిలీజ్



హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో సినీ ప్రముకుల సమక్షంలో విన్నుత్నం గా హీరో పార్ధ గోపాల్ మరియు హీరోయిన్ మేఘన టీజర్ ని ప్రేక్షకులు మరియు పాత్రికేయ మిత్రుల కరత్వాలా ధ్వనుల మధ్య మూవీ టీజర్ ని రిలీజ్ చేసారు ముందుగా హీరో పార్ధ గోపాల్ మాట్లాడుతూ నేను మా డైరెక్టర్ సూర్యజి యాదవ్ గారు గత మూడు సంవత్సరాలనుండి జర్నీ చేస్తూ చాలా ఒడి దుడుకులు ఎదుర్కొని ఇ చిత్రాన్ని తెర కెక్కించ్చినాము ఈరోజు మీ అందరి సమక్షంలో టీజర్ రిలీజ్ చేయటం చాలా ఆనందంగా వుంది, డైమండ్ డెకాయిట్ ఒక ఫ్యామిలీ ఎమోషనల్ రివంజ్ డ్రామా 2026 ఫిబ్రవరి లో ప్రేక్షకులు ముందుకు తీసుకువస్తున్నాం హీరోయిన్ మేఘన మాట్లాడుతూ ఇ సినిమాని చాలా కష్ట పడి పనిచేసాము ముఖ్యంగా మా డైరెక్టర్ గారు మరియు హీరో ప్రొడ్యూసర్ గా చేసిన పార్ధ గోపాల్ గారు అందరం కష్ట పడి పనిచేసాము మీ అందరి సపోర్ట్ కావాలి థాంక్ యు. మ్యూజిక్ డైరెక్టర్ పెద్దపల్లి రోహిత్ మాట్లాడుతూ ఇ మధ్య చిన్న సినిమాలు బాగా ఆడుతున్నాయి ఇ సినిమా కూడా అదే కోవలోకి వస్తుంది అని ఆశిస్తున్నాను డైరెక్టర్ సూర్య జి యాదవ్ గారు మాట్లాడుతూ ఇ సినిమా అంత కడప జిల్లాలో అరవై లొకేషన్స్ లో చాలా వ్యయ ప్రయాసలు పడి మా హీరో మరియు ప్రొడ్యూసర్ పార్ధ గోపాల్ గారు ఎక్కడ రాజి పడకుండా నిర్మించి నటించారు

24-12pg8exM 8 VJA_24-12pg8exM.qxd 24/Dec/25 12:10 AM Page 1



# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ రేస్ నుంచి భారత్ ఔట్

## 6వ స్థానానికి దిగజారిన టీమిండియా



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు నుండి టీమిండియా దాదాపు ఔటయినట్లే. తాజాగా పాయింట్ల పట్టికలో టీమిండియా 6వ స్థానానికి పడిపోయింది. టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌ను న్యూజిలాండ్ శుభారంభం చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ 2-0 తేడాతో గెలుచుకుంది. ఈ విజయం తర్వాత కొత్త ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలోకూడా మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆసీస్ ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడి అన్నింటిలోనూ విజయం సాధించింది. దీంతో 100 శాతం విజయ శాతంతో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఇక వెస్టిండీస్‌పై సిరీస్ విజయంతో న్యూజిలాండ్ రెండవ స్థానానికి చేరుకుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో కివీస్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఉంది. 77.780 విజయ శాతంతో జాగిది స్టాండింగ్స్‌లో రెండవ స్థానంలో నిలిచింది. ఇక టీం ఇండియాను 2-0 తేడాతో ఓడించిన దక్షి ణాఫ్రికా మూడో స్థానంలో ఉంది. ఆఫ్రికన్ జట్టు ఇప్పటివరకు 4 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి ఈ నాలుగు మ్యాచ్‌ల్లో 3 గెలిచింది. దీంతో దక్షి ణాఫ్రికా 75 విజయ శాతంతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. అదేవిధంగా, నాల్గవ స్థానంలో ఉన్న శ్రీలంక జట్టు కూడా ఇప్పటివరకు 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఈ మ్యాచ్‌లలో ఒక విజయం, ఒక డ్రాతో 66.67 శాతం పాయింట్లు సంపాదించింది. ఈసారి పాకిస్తాన్ ఐదవ స్థానంలో ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌లలో పాకిస్తాన్ జట్టు ఒక మ్యాచ్ గెలిచి, ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది.
50 శాతం విజయశాతంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సిరీస్ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానానికి చేరుకుంది. అయితే ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో 4 గెలిచి, 1 డ్రాగా ముగించిన టీం ఇండియా మిగిలిన 4మ్యాచ్‌ల్లో కూడా దారుణమైన ఓటమిని చవిచూసింది. చి.369ఈ విజయాలు, ఓటములతో 48.150 శాతం సాధించిన భారత జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. కాగా యాషెస్ సిరీస్ కోల్పోయిన ఇంగ్లాండ్ 27.080 శాతంతో 7వ స్థానంలో, బంగ్లాదేశ్ 16.67 శాతంతో 8వ స్థానంలో ఉంది. ఏడు మ్యాచ్‌ల్లో ఏడు మ్యాచ్‌ల్లో ఓడిన వెస్టిండీస్ 4.170 శాతంతో 9వ స్థానంలో ఉంది.



## సబ్ జూనియర్ హాకీ ..
## పంజాబ్, సెల్యూట్ క్రీడా సంస్థలు గెలుపు

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా సబ్‌జూనియర్ మెన్ అకాడమీ ఛాంపియన్‌షిప్ 2025లో తొలి రోజు వివిధ జట్లు గెలుపొందాయి. జోన్ ఎ, బి మొదటి రోజున రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్, సెల్యూట్ హాకీ అకాడమీ, సెయిల్ హాకీ అకాడమీ, ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ, ఎస్‌జిపిసి హాకీ అకాడమీ విజయం సాధించాయి. పూల్ సి లో రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీపై 11-1 తేడాతో విజయం సాధించింది. వరీందర్ సింగ్ (9వ నిముషం, 53, 54) మరియు కరణ్ కుమార్ (22, 29, 38) ఇద్దరూ హ్యాట్రిక్‌లు సాధించగా, అర్జన్‌దీప్ సింగ్ (7, 60), అర్ష్‌దీప్ సింగ్ (19, 34) తలా ఒక బ్రేస్ సాధించారు. విజేతల తరపున అంకిత్ (14) కూడా గోల్ చేయగా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీ తరపున అల్పేష్ రాజక్‌భాయ్ ముసాగర (50) ఏకైక గోల్ చేశాడు. అదే పూల్‌లో, సెల్యూట్ హాకీ అకాడమీ చీమా హాకీ అకాడమీపై 7-1 తేడాతో విజయం సాధించింది. సౌరభ్ కుమార్ (21, 39, 40) తన జట్టు తరపున హ్యాట్రిక్ సాధించాడు, సైబాజ్ సింగ్ (7) చీమా హాకీ అకాడమీ తరపున స్కోరింగ్ ప్రారంభించిన తర్వాత యోగేందర్ సైని (12), అరుణ్ (14), సన్నీ (49), పంకజ్ (56) కూడా స్కోర్‌షీట్‌లో ఉన్నారు. ఇక పూల్ బి లో, సెయిల్ హాకీ అకాడమీ హెచ్‌ఎఆర్ హాకీ అకాడమీపై 3-1 తేడాతో విజయం సాధించింది. విజేతల తరపున బికాష్ కేత (36), అరుణ్ లక్రా (40), కెప్టెన్ దినేష్ బార్లా (60) గోల్స్ సాధించారు. హెచ్‌ఎఆర్ హాకీ అకాడమీ తరపున జతిన్ (50) ఏకైక గోల్ చేశాడు.

## బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తొలిసారి అగ్రస్థానానికి దీప్తి




**న్యూఢిల్లీ:** భారత ఆల్ రౌండర్ దీప్తి శర్మ తన కెరీర్‌లో తొలిసారిగా ఐసిసి మహిళల టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. గత నెలలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన దీప్తి, శ్రీలంకతో జరిగిన తొలి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఒక వికెట్ తీసింది. 737 పాయింట్లతో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించడానికి ఆమెకు ఆ ఒక్క వికెట్ తోడ్పడింది. మరోవైపు, వోల్వార్ట్ ఐర్లాండ్‌తో జరిగిన దక్షిణాఫ్రికా స్వదేశీ సిరీస్‌లోని రెండు, మూడవ మ్యాచ్‌లలో వరుసగా 124, 100 నాటౌట్‌గా సెంచరీలు చేసి, భారత ఓపెనర్ స్మృతి మంధానపై తొమ్మిది పాయింట్ల ఆధిక్యాన్ని సాధించి కెరీర్‌లో అత్యుత్తమ 820 రేటింగ్ పాయింట్లను చేరుకుంది. విశాఖపట్నంలో భారత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జెమిమా రోడ్రిగ్స్ 44 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచిన తర్వాత ఐదు స్థానాలు ఎగబాకి బ్యాటర్లలో తొమ్మిదో స్థానానికి చేరుకోగా, శ్రీలంక ఓపెనర్ విష్మి గుణరత్నే 39 పరుగులు చేసి ఆరు స్థానాలు ఎగబాకి 64వ స్థానానికి చేరుకుంది.



## సూపర్ కప్ ఛాంపియన్‌గా నాపోలి


**న్యూఢిల్లీ:** సౌదీ అరేబియాలో ఇటాలియన్ సూపర్ కప్-2025 ఛాంపియన్‌గా నాపోలి నిలిచింది. బోలోగ్నాను 2-0 తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. జెడ్డాలో జరిగిన ఫైనల్‌లో బోలోగ్నాపై ప్రస్తుత సీరీ ఎ ఛాంపియన్‌గా డేవిడ్ నీరెస్ రెండుసార్లు గోల్ చేయడంతో నాపోలి ఇటాలియన్ సూపర్ కప్‌ను దక్కించుకుంది. గత సీజన్‌లో ఇటాలియన్ కప్ విజేతగా నిలిచిన నెపోలితో జరిగిన మ్యాచ్‌లో బ్రెజిలియన్ వింగర్ నీర్స్ అద్భుతమైన షాట్ కొట్టి నాపోలికి ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో బోలోగ్నా గోల్ కీపర్ ఫెడెరికో రావగ్లియా ఇచ్చిన పాస్‌ను అడ్డుకున్న తర్వాత అతను మళ్ళీ గోల్ చేశాడు. గత వారం తిది మిలన్‌పై 2-0 సెమీఫైనల్ విజయంలో గోల్ చేసిన తర్వాత నీర్స్ సూపర్ కప్‌లో మూడు గోల్స్ చేశాడు. 1990, 2014 తర్వాత నాపోలి ఈ పోటీని గెలవడం ఇది మూడోసారి.

# నేటి నుండి విజయ్ హజారే ట్రోఫీ
## రోహిత్, విరాట్ సహా 8 మంది స్టార్లు



**న్యూఢిల్లీ:** భారత దేశవాళీ క్రికెట్ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హజారే ట్రోఫీ-2025-26లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో సహా టీమ్ ఇండియాలోని 8 మంది స్టార్ ప్లేయర్లు ఆడుతున్నారు. ఈ నెల 24 నుండి ప్రారంభం కాబోతోన్న ఈ టోర్నమెంట్ ఫైనల్ జనవరి 18న జరుగుతుంది. అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనప్పుడు టీమ్ ఇండియా క్రికెటర్లు దేశీయంగా ఆడటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో పలువురు స్టార్ క్రికెటర్లు విజయ్ హజారేలో ఆడుతున్నారు. ముంబై జట్టులో భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చోటు దక్కించుకున్నాడు. ఇక్కడ శార్దూల్ ఠాకూర్ కెప్టెన్‌గా ఉన్నాడు. రోహిత్ దాదాపు 7 ఏళ్ల తర్వాత ఈ ట్రోఫీలో ఆడుతున్నాడు. ఢిల్లీ జట్టులో విరాట్ కోహ్లీ చోటు దక్కించుకున్నాడు. బెంగళూరులో జరిగే 1, 2 మ్యాచ్‌లలో కోహ్లీ ఆడనున్నాడు. దాదాపు 15 సంవత్సరాల తర్వాత విజయ్ హజారేలో ఆడుతున్నాడు. టీం ఇండియా వెటరన్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఢిల్లీ కెప్టెన్‌గా ఉన్నాడు. అన్ని మ్యాచ్‌లలో అతను పాల్గొనడం ఖాయం. పేలవమైన ఫామ్ కారణంగా భారత్ టీ20 జట్టు నుంచి ఔట్ అయిన టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ టోర్నీలో పంజాబ్ జట్టులో భాగమైయ్యాడు. తన ఫామ్‌ను తిరిగి పొందడానికి ఇది ఒక సువర్ణావకాశం. పంజాబ్ జట్టులో అభిషేక్ చోటు దక్కించుకున్నాడు. ఈ వన్డే టోర్నీలో బలమైన ప్రదర్శన ద్వారా అభిషేక్ టీమ్ ఇండియాకు టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ స్థానంలో దక్షి ణాఫ్రికా మ్యాచ్‌లో భారత్ కెప్టెన్‌గా ఉన్న కెఎల్ రాహుల్ ఈ టోర్నీలో కర్ణాటక జట్టు తరపున ఆడుతున్నాడు. హార్దిక్ పాండ్యా వడోదర జట్టులో చోటు సంపాదించాడు. డాషింగ్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా ఉన్నాడు.

## దేశంలో అతిపెద్ద సిమెంట్ కంపెనీగా
# ‘అంబుజా సిమెంట్స్’
### అదానీ గ్రూప్‌లో కొత్త సిమెంట్ కంపెనీల విలీన ప్రక్రియ జోరు




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలోని దిగ్గజపారిశ్రామికగ్రూపుల్లో ఒకటిగా ఉన్న గౌతమ్ ఆదాని ఆధ్వర్యంలోని ఆదానిగ్రూప్‌లో కీలకపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో సిమెంట్ కంపెనీల్ని కొనుగోలు చేసి ఈ ఇండస్ట్రీలో ప్రకంపనలు సృష్టించిన ఆదాని ఇప్పుడు వాటిని విలీనం చేయబోతున్నారు. ఇకపై అదానీ గ్రూప్‌లోని దిగ్గజ సిమెంట్ మేకర్ అంబుజా సిమెంట్స్ పెద్ద సంస్థగా అవతరించనుంది. అంబుజా సిమెంట్స్ అనుబంధ సంస్థలుగా ఉన్నటువంటి ఎసిసి, ఓరియెంటి సిమెంట్ ఇప్పుడు అంబుజాలో విలీనం కానున్నాయి. తాజాగా అంబుజా సిమెంట్స్ బోర్డు ఈ విలీన ప్రతిపాదనకు ఓకే చెప్పింది. ఇప్పుడు ఈ రెండు కంపెనీల విలీనంతో దేశంలోనే అతిపెద్ద సిమెంట్ తయారీ కంపెనీల్లో అంబుజా సిమెంట్స్‌ను ముందు స్థానంలో నిలపాలన్నదే లక్ష్యంగా ఉంది. విలీనం తర్వాత కూడా ఈ కంపెనీలు తమ కార్యకలాపాల ఉనికి ఉన్నటువంటి ప్రాంతాల్లో వాటి బ్రాండ్లపైనే విక్రయాలు నిర్వహిస్తాయని ఆదాని గ్రూపు వెల్లడించింది. ఎసిసి వంద ఈక్విటీషేర్లపై రూ.2 ముఖవిలువలున్న 328 అంబూజాషేర్లు కేటాయిస్తారు. ఓరియంట్ సిమెంట్ పరంగా వాటాదారులవద్ద ఉన్న ఒకరూపాయి ముఖవిలువతో ఉన్న 100 ఓరియంట్ షేర్లపై రూ.2 ముఖవిలువ కలిగిన 33 అంబూజి సిమెంట్స్ ఈక్విటీషేర్లు కేటాయిస్తారు. ఈ విభజనకు ఒక ఏడాది పట్టవచ్చని అంబూజా సిమెంట్స్ చెపుతోంది. అయితే గడువుతేదీలేవీ కంపెనీ ప్రకటించలేదు. విలీనం ప్రతిపాదనతో అంబూజా సిమెంట్స్ షేర్లు మంగళవారం ఇంట్రాడేలో ఐదు శాతానికి పెరిగాయి. చివరకు 1.26శాతం లాభంతో రూ.546.75 వద్ద స్థిరపడింది. ఓరియంట్ సిమెంట్‌ధర 4.51శాతం పెరిగి రూ.170.90వద్ద ముగిసింది. ఎసిసి షేర్లుమాత్రం 1.74శాతం నష్టంలో రూ.1751.50వద్ద ట్రేడింగ్ ముగించాయి.

# రెండురోజుల లాభాలకు సెన్సెక్స్ బ్రేక్




## నిఫ్టీ స్వల్పలాభాలకే పరిమితం

**ముంబయి, డిసెంబరు 23:** ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగడంతో సెన్సెక్స్,నిఫ్టీలు మంగళవారం మిశ్రమంగా ముగిసాయి. ఆర్థిక, ఎఫ్‌ఎంసిజి, మెటల్ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు నష్టాలను పరిమితం చేసింది. ఫలితంగా, రెండు రోజుల లాభాలకు బ్రేక్ వేస్తూ సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోగా, నిఫ్టీ వరుసగా మూడో రోజూ లాభాలను నమోదు చేసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బిఎస్ఇ సెన్సెక్స్ 0.05 శాతం స్వల్పంగా తగ్గి 85,524.84 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఇ నిఫ్టీ 4.75 పాయింట్లు లాభపడి 26,177.15 వద్ద ముగిసింది. నిఫ్టీ వీక్లీ డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ కారణంగా కూడా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. సెన్సెక్స్ సూచీలో ఐటిసి అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్ షేర్లు ప్రధాన లాభాల్లో నిలిచాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో కోల్ ఇండియా, శ్రీరామ్ ఫైనాన్స్, ఐటీసీ టాప్ గెయినర్లుగా ఉండగా, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ నష్టాలను చవిచూశాయి. విస్తృత మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.37 శాతం పెరగ్గా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 దాదాపు యథాతథంగా ముగిసింది. రంగాలవారీగా చూస్తే, ఐటీ ఇండెక్స్ 0.80 శాతంతో అత్యధికంగా నష్టపోగా, మీడియా ఇండెక్స్ 0.84 శాతంతో టాప్ గెయినర్‌గా నిలిచింది. టెక్నికల్‌గా నిఫ్టీకి 26,000-26,100 స్థాయి కీలక మద్దతు జోన్‌గా ఉందని, ఈ స్థాయి పైన నిలదొక్కుకుంటే మార్కెట్ సానుకూలంగా ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. మరోవైపు, ఏడాది ముగుస్తున్న సందర్భంలో సమన్వయం కారణంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిసింది. మంగళవారం 89.65వద్ద ట్రేడింగ్ ముగిసింది. బిఎస్ఇలో 2292 కంపెనీల షేర్లు లాభాల్లో ముగిస్తే 1892 కంపెనీలు క్షీణించాయి. 198 కంపెనీల్లో ఎలాంటి మార్పులు కనిపించలేదు. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.07శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.38శాతం పెరిగాయి. సానుకూలంగానే ఉన్నప్పటికీ ట్రేడింగ్ చివరిలో మిశ్రమంగా కనిపించింది. ఇక కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్‌ముడిచమురు ఫిబ్రవరినెల సెటిల్‌మెంట్లకుగాను మూడు సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 62.10 డాలర్లుగా నడిచింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి ఐదోతేదీనాటికి సెటిల్‌మెంట్ 1.06శాతంపెరిగి రూ.1,38,188లుగా కొనసాగింది.

## విద్యుత్ వాహనరంగంలో టాటా ఇవి రికార్డ్




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** విద్యుత్ వాహనాల రంగంలో టాటా మోటార్స్ మరో రికార్డు నమోదు చేసింది. భారత రోడ్లపై 2.5 లక్షలకు పైగా టాటా ఎలక్ట్రిక్ కార్లు పరు గులు తీస్తున్నాయని టాటామోటార్స్ ప్రకటించింది. ఇది భారత ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన మార్కెట్లో టాటా మోటార్స్ ఆధిపత్యాన్ని తెలియజే స్తోంది. ఒకప్పుడు ఎలక్ట్రిక్‌వాహనాలు కేవలం ప్రయోగాత్మకంగా భావించ బడితే, ఇప్పుడు అవి సాధారణ వినియోగదారుల మొదటి ఎంపికగా మారుతున్నాయి. ఈ మార్పులో టాటా మోటార్స్ కీలకంగా నిలిచింది. 2020లో దేశంలోనే తొలి మాస్‌మార్కెట్ ఎలక్ట్రిక్‌కారుగా నెక్సాన్‌ను ప్రవేశపెట్టిన టాటా, ఆ తర్వాత ఎలక్ట్రిక్ విభాగంలో వేగంగా విస్తరించింది. నెక్సాన్ దేశంలో లక్షకుపైగా అమ్మకాలు సాధించిన తొలి ఎల క్ట్రిక్ కారుగా చరిత్ర సృష్టించింది. భారత్‌లో అమ్ముడయ్యే ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాల్లో సుమారు 66 శాతం వాటా టాటా మోటార్స్‌దే. అంటే రోడ్లపై కనిపించే ప్రతి మూడు ఇవిల్లో రెండు టాటా వాహనాలే. టియాగో ఇవి పంచ్, నెక్సాన్, కర్వ్, హారియర్, వంటి విభిన్న మోడళ్లతో అన్ని ధరల శ్రేణుల్లో వినియోగదారులకు టాటా అందిస్తోంది. ట్రావెల్ ఏజెన్సీల కోసం కూడా అందుబాటులోకి తెచ్చింది. పభుత్వ విధానాలు, చార్జింగ్ మౌలిక వసతులు, వినియోగదారుల నమ్మకం కలిసి ఈ విజయంలో భాగమని తెలిపారు. చార్జింగ్ సౌకర్యాల పరంగా కూడా టాటా ముందంజలో ఉంది. దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా చార్జింగ్ పాయింట్లకు టాటా యాక్సెస్ కల్పిస్తోంది. ఇప్పటికే ప్రధాన రహదారులు, నగరాల్లో 100 మెగా ఫాస్ట్ ఛార్జింగ్ హబ్‌లు పనిచేస్తున్నాయి.



## ఒక్కరోజులోనే 1% పెరిగిన పసిడి వెండి మార్కెట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం, వెండి ధరలను కొత్త రికార్డు స్థాయిలకు తీసుకెళ్లాయి. ముఖ్యంగా అమెరికా-వెనిజులా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు సేఫ్ హేవన్ డిమాండ్‌ను పెంచడంతో మంగళవారం బంగారం, వెండి ధరలు ఒక్కరోజులోనే 1 శాతం కంటే ఎక్కువ పెరగడం గమనార్హం. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్) లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 1.2 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,38,381 వద్ద ఆల్‌టైమ్ హైను తాకాయి. ఇవాళ ఉదయం 10.48 గంటల సమయానికి ఇవి 1.01 శాతం లాభంతో ట్రేడ్ అవుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మరింత వేగంగా దూసుకెళ్లాయి. ఎంసీఎక్స్‌లో సిల్వర్ 1.7శాతం పెరిగి కిలోకు రూ.2,16, 596 వద్ద కొత్త రికార్డు నెలకొల్పింది. ఇదే సమయానికి వెండి ధరలు 1.30 శాతం లాభంతోకొనసాగాయి. డాలర్ ఇండెక్స్ 0.20శాతం తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ఇతర కరెన్సీల్లో చౌకగా మారింది. దీనికి తోడు అమెరికా కోస్ట్ గార్డ్ వెనిజులా చమురు తరలిస్తున్న సూపర్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకోవడం, ఇతరనౌకలను అడ్డుకునే ప్రయత్నాలుచేయడం వంటి ఘటనలు మార్కెట్లలో ఆందోళనను పెంచాయి. అలాగే, ఒక బాంబు దాడిలో రష్యా ఆర్మీ జనరల్ హత్యకూడా భద్రతా భయాలను పెంచింది. నిపుణుల ప్రకారం అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందనే అంచనాలు, కేంద్రబ్యాంకుల భారీగాబంగారం కొనుగోళ్లు, ఇటిఎఫ్‌లలో బలమైన పెట్టుబడులుకూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి.

## కొత్త యేడాదిలో బ్యాంకు సెలవులు ఇవే: ఆర్బీఐ

**ముంబయి, డిసెంబరు 23:** కొత్త సంవత్సరం జనవరి 2026 నెలలో బ్యాంకులకు మొత్తం 15 రోజులు సెలవులు ఉన్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఇందులో జాతీయ, రాష్ట్ర పండుగలు, అలాగే వారాంతాలైన ఆదివారాలు, రెండు,నాల్గవ శనివారాలు ఉన్నాయి. ఈ సెల వులు అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా వర్తించవని, రాష్ట్రాల వారీగా స్థానిక పండుగల ఆధారంగా మారుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. బ్యాంక్ బ్రాంచ్‌లు మూసివున్నా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు, యూపీఐ, నెఫ్ట్, ఐఎంపీఎస్, మొబైల్ బ్యాంకింగ్ ఎప్పటిలాగే అందుబాటులో ఉంటాయి. జనవరి 1వ తేదీ న్యూ ఇయర్ డే / గాన్‌న్గై (కొన్ని రాష్ట్రాలు)రెండోతేదీ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ / మన్నం జయంతి12వ తేదీ స్వామి వివేకానంద జయంతి, 14వ తేదీ మకర సంక్రాంతి / మాఘ్ బిహు15వ తేదీ ఉత్తరాయణ పుణ్యకాలం/పొంగల్/ మాఘే సంక్రాంతి16వ తేదీ తిరువళ్లువర్ డే ప్రధానంగా తమిళనాడులో జరుపుకుంటారు. అలాగే 17వ తేదీ ఉజవర్ తిరునాళ్ 23వ తేదీ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి / సరస్వతీ పూజ / బసంత పంచమి 26వ తేదీ యధావిధిగా గణతంత్ర దినోత్సవం సెలవులుంటాయి. వీకెండ్స్ బ్యాంక్ సెలవుల్లో వచ్చేనెల నాల్గవతేదీ ఆదివారం 10వ తేదీ రెండో శనివారం, 11వ తేదీ ఆదివారం18వ తేదీ ఆదివారం, 24వతేదీ నాలుగో శనివారం25వ తేదీ ఆదివారం యధా విధిగా బ్యాంకులు మూతపడతాయి. కచ్చితమైన బ్యాంక్ సెలవుల జాబితా కోసం సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ లేదా ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు. బ్యాంక్ సెలవులను దృష్టిలో పెట్టుకుని చెక్ క్లియరెన్స్, లోన్ పేమెంట్స్ వంటి ఆర్థిక లావాదేవీలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ యేడాదిలో ఐపిఒలదే హవా!
## 103 కంపెనీలు రూ.1.76 లక్షల కోట్ల సమీకరణ




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** యేడాదిపూర్తి కావస్తున్న సందర్భంలో ఈ ఏడాది స్టార్ మార్కెట్లలో ఐపిఒల హవా కొనసాగిందనేచెప్పాలి. మొత్తం 103 కంపెనీలు ఐపిఒలకు రావడంద్వారా రూ.1.76 లక్షలకోట్లు నిధులు రాబట్టుకోగలిగాయి. మార్కెట్‌కు నగదు లభ్యత, ఇన్వెస్టర్లలో విశ్వాసం, దేశీయ స్థూల ఆర్థికపరిస్థితులపై ఇన్వెస్టర్లకు నమ్మకం పెరగడం, కంపెనీల ఆర్థికపరిపుష్టిని అనుసరించి పెట్టుబడులకు ముందుకువచ్చారు. తొలి నాళ్లలో అంత ఊపులేక పోయినా ఆగస్టునుంచి ఐపిఒలు దూకుడు పెరిగింది. గత ఏడాది 90 కంపెనీలు మొత్తంగా రూ.1.60 లక్షలకోట్లు నిధులు రాబడితే ఈ యేడాది 103 కంపెనీలు మొత్తం రూ.1.76 లక్షలకోట్లు సమీకరించాయి. 2023లో 57 కంపెనీలు రూ.49,436 కోట్లు మాత్రమే సేకరించుకోగలిగాయి. 18 స్టార్టప్ కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి. వీటిలో లెన్స్‌కార్ట్, గ్రో, మీషో, ఫిజిక్స్‌వాలా వంటిసంస్థలు మొత్తంగా రూ.41 వేలకోట్లు మార్కెట్లనుంచి నిధులు సమీకరించాయి. 2024లో కంపెనీలు సేకరించిననిధులు మొత్తంగాచూస్తే రూ.29వేల కోట్లుమాత్రమే.
ఐపిఒకు వచ్చిన పెద్దకంపెనీల్లో ఆఫర్‌ఫర్‌సేల్‌దే ప్రధానవాటా. పబ్లిక్ ఇష్యూల సందర్భంగా ఒఎఫ్‌ఎస్‌లనుంచి సొమ్ముచేసుకున్నారు. మొత్తం నిధుల్లో 60శాతం ఒఎఫ్‌ఎస్‌రూపంలోనే వచ్చాయి. కేవలం 23 కంపెనీలుమాత్రమే పూర్తిస్థాయి షేర్లజారీద్వారా నిధులు వచ్చాయి. 15 కంపెనీలు ఆఫర్‌పర్‌సేల్‌రూపంలోనే జరిగాయి. ఇక ఎస్‌ఎంఇలోకూడా 252 కంపెనీలు ఐపిఒకు వచ్చాయి. రూ.11,400 కోట్లు సమీకరించాయి. 2023లో 222 కంపెనీలు ఐపిఒకు వస్తే ఆనాడు 9580 కోట్లు సమీకరించాయి. ఈ ఏడాది 103 కంపెనీల్లో 70 కంపెనీలు లిస్టింగ్ లాభాలు సాధించాయి. 32 కంపెనీలు డిస్కౌంట్‌ప్రైస్‌కే లిస్ట్ అయ్యాయి. ఇప్పటివరకూ ఎన్‌ఎస్ఇ నిఫ్టీ 50 పదిశాతంమేర పెరిగితే బిఎస్ఇసెన్సెక్స్ 9శాతం రిటర్నులు ఇన్వెస్టర్లకు చేరవేసాయి. రానునన ఏడాదిలోకూడా 75 కంపెనీలు సెబీనుంచి ఆమోదం పొందాయి. 100 కంపెనీలు సెబీవద్ద ఐపిఒకోసం డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసాయి. టెక్నాలజీ, ఫైనాన్షియల్ ఇన్‌ఫ్రా, ఎనర్జీ, కన్స్యూమర్ సెక్టార్‌కు సంబంధించినవి ఉన్నాయి. జియో, ఎస్‌బిఐ మ్యూచువల్‌ఫండ్; ఓయో, ఫోన్‌ఫే వంటిసంస్థలు వచ్చే ఏడాదే ఐపిఒకు వస్తున్నాయి.

24-12Pg 9_24-12Pg5.qxd 23/Dec/25 10:00 PM Page 1




# వాయుకాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరి బిక్కిరి

## ప్రమాదకర స్థాయికి చేరిన గాలి నాణ్యత, కాలుష్యానికి తోడు కమ్మేసిన పొగమంచు



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఓవైపు చలి తీవ్రత, మరోవైపు తీవ్ర కాలుష్యంతో ఢిల్లీ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలో గాలి నాణ్యత సూచిక మరోసారి ప్రమాదకరస్థాయిలో నమోదైంది. మంగళవారం ఉదయం 8:30 గంటల సమయంలో ఏక్యూఐ లెవెల్స్ 415గా నమోదయ్యాయి. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. ఫలితంగా రోడ్డు, రైలు, విమాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం ఢిల్లీలోని దాదాపు 30 ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత తీవ్ర స్థాయిలో నమోదైంది. కొన్ని ఏరియాల్లో ఏక్యూఐ 450ని దాటింది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 466గా నమోదయ్యాయి. ఆ తర్వాత జహన్‌గిర్‌పురిలో 447, అశోక్ విహార్‌లో 444, ద్వారకా సెక్టార్ 8లో 440, ఐటీవోలో 436, ఛాందినీ చౌక్ ప్రాంతంలో 425, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వద్ద 417, అలీపూర్‌లో 408, బురారీ క్రాసింగ్ వద్ద 390, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు టెర్మినల్3 వద్ద 379, దిల్‌షద్ గార్డెన్‌లో 336, ఐఐటీ ఢిల్లీ ప్రాంతంలో 387, లోధి రోడ్డులో 368గా గాలి నాణ్యత సూచిక నమోదైంది. గురువారం వరకూ ఢిల్లీలో గాలి నాణ్యత విషపూరితంగా ఉంటుందని, రాబోయే ఆరు రోజుల్లో చాలా పేలవమైన, తీవ్ర స్థాయిల్లో నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగకమ్మేసింది. దీంతో దృశ్యమానం దారుణంగా పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. పొగ మంచు విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఇవాళ ఉదయం ఢిల్లీకి రాకపోకలు సాగించే పది విమానాలు రద్దయ్యాయి. అందులో ఆరు అరైవల్స్ కాగా, నాలుగు డిపార్చర్స్ ఉన్నాయి. మరికొన్ని విమానాలు దారి మళ్లించగా, కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం విమాన కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని తెలిపింది. అయితే, ప్రయాణికులు తమ ఫ్లైట్ స్టేటస్ కోసం విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. పొగ మంచు రైలు సేవలకు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. విజిబిలిటీ తగ్గిపో వడంతో పలు రైళ్లుఆలస్యంగా నడుస్తున్నాయి. మరికొన్ని రద్దయ్యాయి.

దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.





## విడియోగేమ్స్ సృష్టికర్త విన్స్ జంపెల్లా మృతి

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కాల్ ఆఫ్ డ్యూటీ వీడియో గేమ్ సిరీస్ సృష్టికర్త విన్స్ జంపెల్లా మృతి చెందారు. వీడియో గేమ్ రంగంలో నిష్ణాతుడిగా ఆయనకు పేరుంది. ఆయన వయసు 55 ఏళ్లు. ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ అనే వీడియో గేమ్ కంపెనీ ఆయన స్థాపించారు. ఏ కారణం చేత ఆయన మరణించారో చెప్పలేదు. కాలిఫోర్నియాలో జరిగిన కారు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. 2010లో రెస్పాన్ ఎంటర్‌టైన్మెంట్ కంపెనీని జంపెల్లా స్థాపించారు. ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ కంపెనీకి ఇది అనుసంధానమైంది. వీడియో గేమ్ డెవలపర్ కంపెనీ ఇన్ఫినిటీ వార్డు కంపెనీలోనూ ఆయన చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా చేశారు. కాల్ ఆఫ్ డ్యూటీ సిరీస్‌ను ఆ కంపెనీయే డెవలప్ చేసింది. వీడియో గేమ్ పరిశ్రమలో జంపెల్లా ప్రభావం చాలా గాఢమైందని ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ ప్రతినిధి ఓ ప్రకటనలో చెప్పారు.

## 30 దేశాల దౌత్యవేత్తలకు ట్రంప్ రీకాల్

**వాషింగ్టన్, డిసెంబరు 23:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ తన అమెరికా ఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ నినాదాన్ని నలుదిశలా వ్యాపింపచేస్తున్నారు. ఇందులో భాగంగానే తనకు విదేయులైనవారిని నియమించుకునేందుకు విదేశాంగశాఖను సైతం ఇపుడుప్రక్షాళనచేస్తున్నారు. సుమారు 30 దేశాల్లోని అమెరికా రాయబారులు, సీనియర్ దౌత్యాధికారులను వెనక్కి పిలిపించారు. వీరిలో ఎక్కువ శాతం ఆఫ్రికాలోని 13దేశాలు, ఆసియాలోని ఆరుదేశాలు, యూరోప్ నాలుగు, మధ్యప్రాచ్యంలో రెండుదేశాలు, దక్షిణ, మధ్య ఆసియాలో రెండుదేశాలు, పశ్చిమహేంప్‌షైర్‌లోని రెండుదేశాల్లోని దౌత్య అధికారులు ఉన్నారు. ఆఫ్రికాలో నైజీరియా, రువాండా, ఉగాండా, ఐవరీకోస్ట్, సెనెగల్ వంటివి ఉంటే ఆసియాలో ఫిలిప్పీన్స్, వియత్నాం, ఫిజి, లావోస్, మార్షల్ ఐలాండ్స్, పపువాన్యూగునియాలున్నాయి. యూరోప్‌లో ఆర్మేనియా, స్లోవేకిఅ, మాంటెనెగ్రో, ఉత్తర మెసిడోనియాలున్నాయి. ట్రంప్ అనుసరిస్తున్న ఈ విధానాన్ని అమెరికా విదేశీ సేవల సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ విధానం అత్యంత లోపభూయిష్టమని, అధికారుల నైతికతను దెబ్బ తీస్తుందనికూడా వాదించింది. కొందరు ప్రజాప్రతినిధులు అయితే ఆందోళన కూడా వ్యక్తం చేసారు. కానీ ట్రంప్ మాత్రం విదేశాంగ విధానం, ఇతర ప్రపంచదేశాలసంబంధాలపరంగా తమ వారిని నియమించుకుంటేనే తనకు ప్రయోజనం అన్నట్లుగా తనదైన రీతిలో ముందుకు పోతున్నారు. కానీ విదేశాంగ నిపుణులు, మాజీ దౌత్యవేత్తలు మాత్రం అమెరికా దౌత్యవిధానాన్ని కూడా ట్రంప్ రాజకీయం చేస్తున్నారని, సంస్థాగత విద్రోహచర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికీ 80మందికిపైగా విదేశాంగశాఖలో ఖాళీలున్నాయని, ఇపుడు తొలగింపులు, మార్పులతో మరికొన్ని ఖాళీలు రావచ్చని చెపుతున్నారు.

## వేతనం ఆధారంగా హెచ్1బి: వీసా ఎంపికలో కీలక మార్పులు





**వాషింగ్టన్, డిసెంబరు 23:** విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్ 1 బి వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులకు అమెరికా సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమ్మిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ కథనాలు వెల్లడయ్యాయి. ఫెడరల్ నిబంధనల మార్పుల ప్రక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా పరిగణిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత నిబంధనలు ఖరారు చేసి వాటి కాపీని త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది నుంచే హెచ్1బి వీసాల జారీకి ఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని అమెరికా సర్కార్ భావిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన తేదీ వెలువడలేదు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్‌బి వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే ఇకపై అధిక వేతనం కలిగి ఉద్యోగులకు హెచ్1 బి వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది.





## ఉత్తర కొరియాలో అమెజాన్‌కు నో ఎంట్రీ

**ప్యాంగ్యాంగ్ , డిసెంబరు 23:** తన సంస్థలో ఉద్యోగాల కోసం ఉత్తరకొరియా పౌరుల నుంచి వచ్చిన దరఖాస్తులను ప్రముఖ ఇ కామర్స్ సంస్థ అమెజాన్ బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని లింక్డిన్ పోస్ట్ ద్వారా అమెజాన్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ స్టీఫెన్ స్మిత్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా మరీ ముఖ్యంగా అమెరికాలో రిమోట్ ఐటి ఉద్యోగాలను పొందేందుకు నార్త్‌కొరియన్లు ప్రయత్నిస్తున్నారు. గత ఏడాది కాలంలో ఉత్తర కొరియా నుంచి తమ సంస్థకు వచ్చిన అప్లికేషన్లలో 30శాతం పెరుగుదల కనిపించిందని స్టీఫెన్ పేర్కొన్నారు. ఇలాంటివారు ల్యాప్‌టాప్ ఫార్మ్స్ పై ఆధారపడతారని స్మిత్ హెచ్చరించారు. దీనిలోఉద్యోగుల ఫోన్ నంబర్లు, విద్యార్హతలు వంటి వాస్తవ వివరాలు తెలుసుకోవడం కష్టమవుతుందన్నారు. ఈ సమస్య అమెజాన్ ఒక్కటే ఎదుర్కోవడం లేదు. ఇలాంటి మోసాలు కేవలం ఉద్యోగాలకే పరిమితం కావని, ఆర్థిక దోపిడీ, డేటా ఉల్లంఘనలకు దారి తీయొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఆరిజోనాలో ల్యాప్‌టాప్ ఫార్మ్స్ నిర్వహిస్తూ ఉత్తరకొరియా ప్రభుత్వానికి 17 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరిందని అధికారులు దర్యాప్తులో గుర్తించారు. పేదరికంలో కొట్టుమిట్టాడుతోన్న కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం నిధుల కోసం తన పౌరులను ఇతర దేశాల్లో ఉద్యోగాల్లోకి చొప్పిస్తుంటుంది. వారి జీతం అణుకార్యక్రమాలకు మళ్లిస్తుం దన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రముఖ కంపెనీల్లో ఉత్తరకొరియా వాసులు, అమెరికా వారిలా నటిస్తూ ఉద్యోగాలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

వీరు దొంగిలించిన తప్పుడు ఐడిలతో ఉద్యోగాలు సంపాదించినట్లు గుర్తించారు. ఐక్యరాజ్యసమితి ప్రకారం ఉత్తరకొరియా ఐటి వర్కర్స్ స్కామ్ రూపంలో 2018 నుంచి ఏటా ఆ దేశానికి 250 నుంచి 600 మిలియన్ డాలర్ల వరకు చేరుతున్నట్లు తేలింది. ముఖ్యంగా ఎఐ వినియోగంలోకి వచ్చాక ఉత్తరకొరియా వాసుల స్కామ్‌లు పెరిగిపోయినట్లు పేర్కొంది.

# బంగ్లా హైకమిషన్ ఎదుట విహెచ్‌పి నిరసనలు







**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ హత్యకు నిరసనగా న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. గత వారం మైమెన్సింగ్ జిల్లాలో ఇస్లామిస్ట్ గుంపు దాడిలో దీపు దారుణంగా హత్యకు గురికావడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, దేవాలయాల ధ్వంసం తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు. నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైకమిషన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు వరుసల బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు, పారా మిలిటరీ దళాలను మోహరించారు. అయినప్పటికీ కొంతమంది నిరసనకారులు బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీపు దాస్‌కు న్యాయం చేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈరోజు మనం గొంతెత్తక పోతే, రేపు ప్రతి ఒక్కరూ దీపాదాసే అవుతారు అంటూ ఒక నిరసనకారి చేసిన వ్యాఖ్య అక్కడి ఉద్రిక్తతను ప్రతిబింబించింది. ఈ నెల 19న బంగ్లాదేశ్ మైమెన్సింగ్‌లోని బలూకాలో 25 ఏళ్ల గార్మెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు దీపు చంద్ర దాస్‌పై దైవదూషణ ఆరోపణలతో గుంపు దాడి చేసి, అతని మృతదేహాన్ని తగలబెట్టడం కలకలం రేపింది. ఈ ఘటనలో ఇప్పటివరకు కనీసం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌లోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాలపై జరిగిన నిరసనలపై బంగ్లాదేశ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో భారత హైకమిషనర్‌ను పిలిపించి నిరసన తెలిపింది. దౌత్య కార్యాలయాలపై హింస, బెదిరింపులు అంతర్జాతీయ ప్రమాణాలకు విరుద్ధమని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నెల 20న ఢిల్లీలో నిరసన, 22న సిలిగురిలోని బంగ్లాదేశ్ వీసా కేంద్రంపై జరిగిన విధ్వంసాన్ని ప్రస్తావిస్తూ,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకోవాలని భారత్‌ను కోరింది.

### భారత్ హైకమిషన్‌తో ఢాకా అధికారుల భేటీ

**ఢాకా, డిసెంబరు 23:** భారత్‌లో ఉన్న బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక దౌత్య చర్యకు దిగింది.

మంగళవారం బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించుకుంది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి ఆసద్ ఆలం సియాం ధృవీకరించారు. ఢిల్లీ, కోల్‌కతా సహా భారత్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల చుట్టూ ఇటీవల ఏర్పడిన పరిస్థితులే ఈ సమావేశానికి కారణమని దౌత్య వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చోటుచేసుకున్న నిరసనలు, ఆందోళనలు బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతపై ప్రభావం చూపవచ్చన్న భయం వ్యక్తమవుతోంది. ఈ భేటీలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించాల్సిన అవసరాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌కు స్పష్టం చేసినట్లు సమాచారం. దౌత్య సిబ్బంది రక్షణతో పాటు కార్యాలయాల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది.


## న్యాయం చేయాలంటూ మోడీని వేడుకొన్న ముంబయి అండర్‌వరల్డ్ డాన్ కుమార్తె



**ముంబయి, డిసెంబరు 23:** ముంబై అండర్ వరల్డ్ డాన్ హాజీ మస్తాన్ కుమార్తె హసీన్ మస్తాన్ మీర్జా తాను ఏళ్ల తరబడి లైంగిక హింసకు గురయ్యానని, తనకు న్యాయం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. తన మాజీ భర్త, ఆయన కుటుంబంపై తాను చేస్తున్న న్యాయపోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. డబ్బు, రాజకీయ అండ లేకపోవడం వల్ల తనకు న్యాయం జరగడంలేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటేనే తనకు న్యాయం జరుగుతుందని అన్నారు. తన తండ్రి హాజీ మస్తాన్ ఎంతోమందికి సాయం చేశాడని, ఆయన చనిపోయాకే తనకు కష్టాలు మొదలయ్యాయని హసీన్ తెలిపారు. 12 ఏళ్ల వయసులోనే తనకు బలవంతంగా పెళ్లి చేశారని, 14 ఏళ్ల వయసులో తనకు అబార్షన్ అయిందని ఆమె చెప్పారు. తన తండ్రి చనిపోయాక ఆయన ఆస్తుల కోసం తనను వేధింపులకు గురిచేశారని మాజీ భర్త కుటుంబంపై ఆరోపణలు చేశారు. ఏళ్ల తరబడి లైంగిక హింసకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. హాజీ మస్తాన్ ఆస్తులన్నీ తమకే దక్కుతాయని తన మాజీ భర్త కుటుంబం ఆశించిందని చెప్పారు. అందుకోసమే తనపై అత్యాచారం చేశానని తన మాజీ భర్త చెప్పాడన్నారు. ఆస్తులు దక్కకపోవడంతో విడాకులు ఇచ్చి తనను నడిరోడ్డుపై వదిలేశారని, తన వద్ద డబ్బు ఏమీ లేదని హసీన్ వాపోయారు. మాజీ భర్త, ఆయన కుటుంబంపై 2013 నుంచి న్యాయపోరాటం చేస్తున్నానని హసీన్ చెప్పారు. డబ్బు లేకపోవడంతో తన కేసు ముందుకు సాగడం లేదన్నారు. పోలీసులుకూడా తనకు ఎలాంటి సాయం చేయలేదని విమర్శించారు. పోలీసులు ఈ కేసును పక్కన పడేయకుండా ఉండేందుకు, తనకు న్యాయం జరిగేందుకు ప్రధాని మోడీ సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్ననేతలు చాలామంది తనకు తెలుసుని, అయితే రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం తనకు లేదని హసీన్ స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ జస్టిస్ పై హసీన్ పొగడ్తలు కురిపించారు. యోగి బుల్డోజర్లు ముంబైకి కూడా రావాలని ఆమె ఆకాంక్షించారు.

## భారత్ ఎన్నికల ప్రక్రియలో భారీ అవకతవకలు

### బెర్లిన్ సదస్సులో రాహుల్ గాంధీ



**బెర్లిన్, డిసెంబరు 23:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ జర్మనీ పర్యటనలో మాట్లాడుతూ భారతీయ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా అంశంలో తీవ్ర సమస్యలు ఉన్నాయని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటిక్స్ ఈజ్ ద ఆర్ట్ ఆఫ్ లిజనింగ్ అన్న టాపిక్‌పై రాహుల్ గాంధీ ప్రసంగించారు. 2024లో హర్యానా, మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను సమర్పించినా, ఎన్నికల సంఘం నుంచి తమకు సంతృప్తికరమైన సమాధానాలు రాలేదన్నారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో తమ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించిందని, కానీ హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఎన్నికలు సజావుగా జరగలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటరు లిస్టుల్లో డూప్లికేట్ ఎంట్రీలు ఉన్నట్లు పేర్కొన్నారు. హర్యానా ఓటరు జాబితాలో ఓ విదేశీ వ్యక్తి పేరు అనేక సార్లు రిపీట్ అయినట్లు చెప్పారు. భారతీయ వ్యవస్థీకృత ఫ్రేమ్‌వర్క్‌ను క్రమంగా నిర్వీర్యం చేస్తున్నట్లు రాహుల్ ఆరోపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ లాంటి సంస్థలతో ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతిపక్షాలకు సపోర్టు ఇస్తున్న వ్యాపారవేత్తలను వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న బీజేపీకి అండగా ఉన్నవారికి రక్షణ కల్పిస్తున్నారన్నారు. దీంతో దేశంలో అసమతుల్య రాజకీయ పరిస్థితులు నెలకొన్నట్లు చెప్పారు. అయిదు రోజుల పర్యటన కోసం రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. తన పర్యటనలో రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు.



# భారత్-పాక్ అణు యుద్ధం ఆపిందినేనే..

### మరోసారి ట్రంప్ నోట ఆపరేషన్ సిందూర్

**న్యూఢిల్లీ, డిసెంబరు, 23:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మళ్లీ మళ్లీ పాతపాటే పాడారు. ఇండియా, పాకిస్థాన్ మధ్య సంక్షోభాన్ని తానే పరిష్కరించినట్లు చెప్పారు. లక్షల సంఖ్యలో ప్రజల జీవితాలను కాపాడారని, పాక్ సర్కారు తనను మెచ్చుకున్నట్లు కూడా ఆయన తెలిపారు. భారత్, పాక్ మధ్య అణ్వాయుధ యుద్ధాన్ని నిలువరించామని, పాకిస్థాన్ అధినేత, ఫీల్డ్ మార్షల్‌తో పాటు ఆ దేశ ప్రధాని కూడా తన మధ్యవర్తిత్వాన్ని మెచ్చుకున్నట్లు చెప్పారు. ప్రెసిడెంట్ ట్రంప్ సుమారు కోటి మంది లేదా అంత కన్నా ఎక్కువ మంది ప్రాణాలు కాపాడినట్లు పాకిస్థాన్ ప్రశంసించినట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని మార్‌ఏలాగో ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. డిఫెన్స్ సెక్రటరీ ఈట్ హెగ్‌సేథ్, నేవీ మంత్రి జాన్ పెలాన్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీకు తెలుసు కదా 8 విమానాలను కూల్చేశారని, ఆ యుద్ధం మళ్లీ ఉగ్రంగా మారే సమయంలో, ప్రెసిడెంట్ ట్రంప్ కోటి మంది ప్రాణాలను కాపాడారని అన్నారని, అన్ని యుద్ధాలను పరిష్కరించామని, కానీ ఒకే ఒక్క యుద్ధం పరిష్కరించలేదని, ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని తాను ఆపలేకపోయినట్లు ట్రంప్ తెలిపారు. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7వ తేదీన ఆపరేషన్ సింధూర్ చేపట్టగా, ఇండియా పాక్ మధ్య సంధి కుదిరినట్లు మే 10వ తేదీన ట్రంప్ ప్రకటించారు. వాషింగ్టన్‌లో రాత్రంతా జరిగిన చర్చల తర్వాత పూర్తి స్థాయిలో కాల్పుల విరమణ కుదిరినట్లు ట్రంప్ తన సోషల్ మీడియాలో వెల్లడించారు. అయితే ఆ నాటి నుంచి ఇప్పటి వరకు కనీసం 60 కన్నా ఎక్కువ సార్లు ఇండియా, పాక్ యుద్ధాన్ని ఆపినట్లు ఆయన చెబుతూనే ఉన్నారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చెప్పారు. కానీ భారత ప్రభుత్వం మాత్రం మూడవ దేశ జోక్యాన్ని ఖండించింది. రెండు దేశాలు ఓ ఒప్పందం ప్రకారం సంయుక్తంగా మే 10వ తేదీన యుద్ధాన్ని ఆపేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## ప్రియుడి మోజులో భర్తను ముక్కలు చేసిన భార్య

### బాగోతం బయటపడి కటకటాల వెనక్కి



**చందౌసి,(యుపి) డిసెంబరు 23:** సంచలనం సృష్టించిన బ్లైండ్ మర్డర్ కేసు మిస్టరీని ఉత్తర ప్రదేశ్ పోలీసులు ఛేదించారు. ప్రియుడితో కలిసి భర్తను కిరాతకంగా హత్య చేసిన భార్య ఆట కట్టించి కటకటాల వెనక్కి పంపారు. ఈ నెల 15న చందౌసి ప్రాంతంలోని ఒక ఈద్గా వెనుక నల్లటి బ్యాగులో కుళ్లిన స్థితిలో ఒక మనిషి మొండెం లభ్యమైంది. తల లేకపోవడంతో ఆ వ్యక్తి ఎవరో గుర్తు పట్టడం పోలీసులకు సవాలుగా మారింది. అయితే, ఆ మొండెం చేతిపై రాహుల్ అనే పేరు టాటూగా ఉండటాన్ని పోలీసులు గమనించారు. అదే ఈ కేసులో కీలకంగా మారింది. రాహుల్ అనే పేరుతో ఉన్న మిస్సింగ్ కేసులను ఆరా తీయగా రూబీ అనే మహిళ తన భర్త రాహుల్ కనిపించడం లేదని నవంబర్ 24న ఫిర్యాదు చేసినట్టు తేలింది. పోలీసులు ఆమెను పిలిపించి ఆ మొండెం పక్కన ఉన్న బట్టలను చూపించారు. కానీ ఆ కిలాడీ భార్య ఏమాత్రం తడబడకుండా ఇవి నా భర్తవి కావు అని చెప్పింది. అయితే ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమె మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తనిఖీ చేశారు. పోలీసులు రూబీ ఫోన్ గ్యాలరీని వెతుకుతుండగా ఒక ఫోటో కనిపించింది. అందులో తన భర్త రాహుల్ వేసుకున్న టీషర్ట్, ఆ బ్యాగులో దొరికిన టీషర్ట్ ఒకటేనని పోలీసులు నిర్ధారించుకున్నారు. ఆ ఫోటోను చూపించి గట్టిగా నిలదీయడంతో రూబీ అసలు విషయాన్ని ఒప్పుకుంది. రూబీకి గౌరవ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది. నవంబర్ 17 అర్ధరాత్రి రూబీ తన ప్రియుడిని ఇంటికి పిలిపించుకుంది. అదే సమయంలో హఠాత్తుగా భర్త రాహుల్ రావడంతో వారిద్దరినీ అభ్యంతరకర స్థితిలో చూశాడు. గొడవ మొదలవడంతో రూబీ, గౌరవ్ కలిసి రాహుల్ తలపై బలంగా కొట్టి అక్కడికక్కడే చంపేశారు. నేరం బయటపడకుండా ఉండేందుకు మరుసటి రోజు కట్టర్ మెషీన్‌ను తెప్పించి రాహుల్ శరీరాన్ని ముక్కలుగా కోశారు. వాటిని ఒక బ్యాగులో పెట్టి 50 కిలోమీటర్ల దూరంలోని గంగా నదిలో పడేశారు. మొండాన్ని మరో బ్యాగులో పెట్టి ఊరి బయట పడేశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు వారం రోజుల తర్వాత స్వయంగా పోలీసుల వద్దకు వెళ్లి భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. పోలీసులు తాజాగా ఆ కట్టర్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రూబీ, ఆమె ప్రియుడు గౌరవ్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. నదిలో పడేసిన మిగిలిన శరీర భాగాల కోసం గాలింపు కొనసాగుతోంది.

# సంక్షిప్తంగా..

## తమిళనాడు ప్రజలకు సంక్రాంతి ఆఫర్..



**చెన్నై, డిసెంబరు 23:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు సర్కారు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి సంక్రాంతి కానుక ప్రకటించింది. ఎన్నికల ముంగిట వస్తున్న పండుగ కావడంతో ఈసారి పొంగల్ కానుక భిన్నంగా ఉండనుంది. పొంగల్ సందర్భంగా తమిళనాడులోని రేషన్ కార్డుదారులకు నగదు, నిత్యావసరాలతో పాటు ఓ ధోతి, చీర కూడా ఇవ్వనున్నట్లు పేర్కొంది. తమిళనాడు పొంగల్ గిఫ్ట్ పథకం 2026 లో భాగంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి రూ.3 వేల నగదుతో పాటు గిఫ్ట్ హ్యాంపర్‌ను అందించనున్నట్లు తెలిపింది. జనవరి రెండవ వారంలో సీఎం ఎంకే స్టాలిన్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడానికి జనవరి మొదటి వారంలో రేషన్ షాపు సిబ్బంది ఇంటింటికీ తిరిగి టోకెన్లు పంపిణీ చేస్తారు.

## నితీష్ సర్కారుపై శశిథరూర్ ప్రశంసలు



**తిరువనంతపురం, డిసెంబరు 23:** బీహార్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై శశి థరూర్ ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై నితీశ్ ప్రభుత్వం ఎక్కువగా దృష్టిపెట్టిందన్నారు. నేను ఇంతకు ముందు విన్న దానికంటే రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు చాలా మెరుగ్గా ఉన్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. రోడ్లు మెరుగుపడ్డాయి. ప్రజలు అర్ధరాత్రి కూడా వీధుల్లోకి వస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయి. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయ్ అని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ థరూర్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో నితీశ్ కుమార్ గురించి థరూర్‌ను ప్రశ్నించగా నన్ను ఇక్కడ రాజకీయాల్లోకి లాగొద్దు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉంది అని సమాధానమిచ్చారు.

## దౌత్యం కాదు ఇపుడు శస్త్రచికిత్స అవసరం: అసోం సిఎం



**గువాహతి, డిసెంబరు 23:** బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఆందోళన, అశాంతిపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. ఆ దేశంతో దౌత్యానికి సమయం మించిపోయిందని, ఇక శస్త్రచికిత్స అవసరమని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆందోళన అంతా వ్యూహాత్మకంగా కీలకమైన 'చికెన్స్‌నెక్' గురిం చేసని ఆయన అన్నారు. దౌత్యం, ఇతర మార్గాల ద్వారా 20 నుంచి 22 కిలోమీటర్ల భూభాగాన్ని భారత్ కాపాడుకోవాల్సి ఉందని వ్యాఖ్యానించారు. మందులు పని చేయనప్పుడు ఆపరేషన్ అవసర మవుతుందని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటన సందర్భంగా చికెన్స్ నెక్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు.

## మంగోలియా తీరంలో చైనా భారీగా క్షిపణుల మోహరింపు



**ఉలాన్ బాటర్(మంగోలియా), డిసెంబరు 23:** అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగించే స్థాయిలో చైనా తన అణ్వాయుధ సామర్థ్యాన్ని శరవేగంగా విస్తరిస్తోంది. మంగోలియా సరిహద్దుకు సమీపంలో కొత్తగా నిర్మించిన మూడు క్షిపణి క్షేత్రాలలో (సైలో ఫీల్డ్స్) 100కి పైగా ఘన ఇంధన ఆధారిత డీఎఫ్31 (దీసీ31) ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను చైనా మోహరించినట్లు అమెరికా రక్షణశాఖ కార్యాలయం పెంటగాన్ రూపొందించిన ఒక ముసాయిదా నివేదిక వెల్లడించింది. గతంలో ఈ సైలో క్షేత్రాలనిర్మాణం గురించి పెంటగాన్ ప్రస్తావించినప్పటికీ, వాటిలో క్షిపణులను లోడ్ చేశారన్న విష యాన్ని బయటపెట్టడం ఇదే తొలిసారి. పెంటగాన్ నివేదిక ప్రకారం, చైనా తన అణు ఆయుధాగారాన్ని ఇతర అణ్వస్త్ర దేశాల కంటే వేగంగా విస్తరిస్తోంది, ఆధునీకీకరిస్తోంది. 2024 నాటికి చైనా వద్ద సుమారు 600 అణు వార్‌హెడ్‌లు ఉండగా, 2030 నాటికి ఆ సంఖ్య 1,000 దాటుతుందని అంచనా వేస్తున్నారు.

## ముంబయి-యుఎఇ మధ్య సముద్ర గర్భంలో హైస్పీడు రైలు



**ముంబయి, డిసెంబరు 23:** భారత్ యూఏఈ మధ్య ప్రయాణాన్ని సమూలంగా మార్చేసే ఒక భారీ ప్రాజెక్టుకు అడుగులు పడుతున్నాయి. ముంబై నుంచి దుబాయ్‌కి అరేబియా మహా సముద్రం అడుగున హైస్పీడ్ రైలును నడపాలనే ప్రతిపాదన ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కలగనుక నిజమైతే గంటకు 600 నుంచి 1,000కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ డీప్ బ్లూఎక్స్‌ప్రెస్ విమానం కంటే వేగంగా గమ్యస్థానానికి చేరుస్తుంది. ఈ ప్రాజెక్టులో అత్యంత ఆకర్షణీయమైన అంశం ఏమిటంటే సముద్ర మట్టానికి 200 మీటర్ల లోతులో ఉండే ఈ టన్నెల్‌కు పనోరమిక్ కిటికీలను ఏర్పాటు చేయనున్నారు.

24-12Pg6exHMNWJQE 10_24-12Pg6exHMNWJQE.qxd 23/Dec/25 10:40 PM Page 1



# వినియోగంలోకి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విద్యుత్ సాంకేతికత!

## నిల్వ చేసే విద్యుత్ ద్వారా రూ.910 కోట్లు ఆదా!

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విద్యుత్ సాంకేతికత వినియోగంలోకి రానున్నట్లు ఇంధనశాఖ వెల్లడించింది 2,000 మెగావాట్ అవర్ (1000 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్ల ద్వారా ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున విద్యుత్ నిల్వ) బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇంధన శాఖ టెండర్లు ఖరారు చేసింది. మెగావాట్‌కు నెలకు సగటున రూ.1,58,575 చొప్పున అతి తక్కువ రేటును గుత్తేదారులు కోట్ చేశారు. రాష్ట్రంలో ఏడు ప్రాంతాల్లో వీటి ఏర్పాటుకు ఆ శాఖ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా నిల్వ చేసిన విద్యుత్ 12 ఏళ్ల పాటు అందుబాటులో ఉంటుంది. దీనివల్ల పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ విద్యుత్ రూ.4.38కే లభిస్తుంది. సుమారుగా ఏడాది కాలంలో ఇవి అందుబాటులోకి రావచ్చని అంచనా.! రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్రాజెక్టుల ద్వారా 12 ఏళ్ల పాటు సేవలు అందుతాయని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. వీటి ద్వారా 95 శాతం విద్యుత్ నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉంటుందని అంచనా వేస్తున్నారు. యూనిట్ విద్యుత్ నిల్వకు సగటున రూ. 1.68 చొప్పున ఖర్చు అవుతుందని అధికారులు లెక్కలు తేల్చారు. నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ నిర్వహించే బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా యూనిట్ విద్యుత్ నిల్వకు రూ. 2.15 చొప్పున ఖర్చు అవుతోందని నిపుణులు వివరిస్తున్నారు. ఈ లెక్కన రాష్ట్రంలో ఏర్పాటు చేసే 1,000 మెగావాట్ల ప్రాజెక్టులో నిల్వ చేసే విద్యుత్ ద్వారా రూ.910 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కలు వేశారు. పీక్ డిమాండ్ సమయంలో ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో రూ.10 చొప్పున డిస్కంలు కొంటున్నాయి. దీనివల్ల కొనుగోలు వ్యయం పెరిగి వినియోగదారులపై ట్రూఅప్ భారం పడుతోంది. బ్యాటరీ ప్రాజెక్టుల ఏర్పాటుతో విద్యుత్ కొనుగోలు వ్యయం భారీగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఉదయం పీక్ డిమాండ్ సమయంలో రెండు గంటలు, సాయంత్రం పీక్ డిమాండ్ వేళల్లో రెండు గంటల చొప్పున బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ విద్యుత్ రూ.4.38 ధరకు అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులకు యూనిట్‌కు చెల్లించే స్థిర ఛార్జీలు రూ.1.68, యూనిట్ విద్యుత్ కొనుగోలుకు రూ.2.70 చొప్పున (మైలవరం సౌర ప్రాజెక్టు ద్వారా యూనిట్ రూ.2.70 చొప్పున అందుతుంది) డిస్కంలు చెల్లిస్తాయి. రాష్ట్ర విద్యుత్ రంగంలో కొత్త సాంకేతికత అందుబాటులోకి రానుంది. ఇప్పటివరకు సౌర, పవన, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులు మాత్రమే ఉండగా ఇకపై బ్యాటరీ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులూ ఏర్పాటు కానున్నాయి. ఏపీలో వెయ్యి మెగావాట్ల నిల్వ సామర్థ్యంతో వాటిని నెలకొల్పేందుకు కేంద్రం అనుమతించింది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నాలుగుచోట్ల ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.



ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రసంగిస్తున్న సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత

## సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండవ అంతస్థులో గల సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని సెమీ క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయం తెలిపారు. ఉద్యోగులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం వంటి విలువలను క్రిస్మస్ సందేశం ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడేలా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే శాంతి, సమాధానాలకు నిదర్శనం అని అన్నారు. ప్రపంచ ఐకమత్యానికి క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. క్రిస్మస్ పండుగ అంటేనే ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో శాఖ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ సందేశాలు, శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజు గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, తిరుపాలయ్య, ఎస్ వీ మోహనరావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, పీఆర్వోలు, సూపరింటెండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తులే భగవంతులు : వారి సేవతోనే మంచి పేరు

### ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్

### ఆకస్మిక పరిశీలనలు: అధికారులతో సమావేశం



ఆలయంలో ఏర్పాటు చేస్తున్న కొత్త కౌంటర్లను తనిఖీ చేస్తున్న ప్రిన్సిపల్ కార్యదర్శి, వివరాలను అందిస్తున్న ఇఇ శ్రీనివాసులురెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త** ఆలయాలకు వచ్చే భక్తులు భగవత్ స్వరూపులు.వారి సేవతోనే పని చేసే సిబ్బందికి పాలకులకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. ఇక్కడ అమలు జరుగుతున్న ఆన్‌లైన్ సేవలకు సంబంధించి వాకబు చేసారు. ఆలయంలో మొదటి విడత రూ.1.4కోట్లతో ఏర్పాటు చేస్తున్న కౌంటర్లను అలాగే ప్రస్తుతం నిర్వహిస్తున్న కౌంటర్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఇక్కడ దర్శనాలకు సంబంధించి భక్తులతో మమేకమయ్యారు. అంతేకాక ప్రస్తుతం అన్ని సేవలు,పూజలు, అభిషేకాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో పొందు పరుస్తున్నాము కాబట్టి ఆ సమాచారాన్ని భక్తులకు అందు బాటులో ఉండేటట్లు చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే ఒకటవ, ¯ ౦oడవ గోపురాల మధ్య ఏర్పాటు చేస్తున్న 8కౌంటర్లను అలాగే ఇక్కడే నిర్వహిస్తున్న సాంస్కృతిక వేదికను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్‌చార్జి ఇఇ శ్రీనివాసులురెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధికారు లతో సమీక్షా సమావేశం రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ వచ్చిన ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ ఆలయంలో పలు పరిశీలనలు జరిపిన ఆయన ఆలయంలోని అర్చకులు,అధికారులు, సిబ్బం దితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసారు. పది అంశాలకు సంబంధించి ఒక్కొక్కటిగా ఆయన సమీక్షించారు. ముఖ్యంగా భక్తుల సదుపాయాలపై ఆయన దృష్టి కేంద్రీకరించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గతంలో ఎలా ఉంది? ప్రస్తుతం ఎలా? ఉంది. దీనికి తగ్గట్లు ఇక్కడ ఏర్పాట్లు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. రోజు రోజుకు ఆలయాలకు భక్తుల సంఖ్యవిపరీతంగా పెరుగుతుంది కాబట్టి అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలన్నారు. వచ్చిన భక్తులు మరీ మరీ రావాలని కోరుకోవాలి తప్ప ఎందుకొచ్చామా?అని బాధ పడకూడదన్నారు. ఇందుకు సిబ్బంది భక్తులను భగవంతులుగా భావించాలి సేవలందించాలి. వచ్చిన భక్తులు సత్వరంగా సుదర్శనం చేసుకోవాలి. సాధారణంగా ఆలయాల్లో దళారుల బాధ ఎక్కువ ఉన్నట్లు విమర్శలున్నాయి? ఈ విమర్శలనురాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులను గౌరవంగా స్వాగతించాలి వారితో అలాగే మెలగాలని ప్రిన్సిపల్ కార్యదర్శి సూచించారు. ఇక భక్తులకు అందించే నిత్యాన్న ప్రసాదం, అలాగే విక్రయించే ప్రసాదాలకు సంబంధించి తయారు చేసే భోజనాలు, ప్రసాదాలకు ఉపయోగించే సరకులు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు.

నాణ్యతలో రాజీ పడవద్దని ఆయన సూచించారు. ఇక భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా సత్వర దర్శనానికి అవకాశం కల్పించాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది కల్గినపుడు అధికారులు వవెంటనే స్పందించాలని మరో సారి అలాంటి విమర్శలు,ఆరోపణలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు బస సదుపాయాలకు సంబంధించి సమీక్షించారు.

## పరశురామేశ్వరాలయంలో ఆరుద్ర వస్త్ర సేవ

### చైర్మన్ బత్తల గిరినాయుడు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గుడిమల్లంలో వెలసిన ఆనందవల్ల పరశురామేశ్వరాలయంలో కొత్త సేవకు శ్రీకారం చుట్టినట్లు ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు మంగళవారం తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ తమ కమిటి జనవరి 3న జరిగే 'ఆరుద్ర'సందర్భంగా 'వస్త్ర సేవను ప్రవేశ పెట్టినట్లు వివరించారు. ఈ సేవలో పాల్గొనే భక్తులు కుటుంబంతో పాల్గొనవచ్చునన్నారు.ఈ సేవలో పాల్గొనే భక్తులు స్వామి వారికి 9కి 5 పట్టు పంచెలు ఆరుఅడుగుల పూల మాల పూజా సామగ్రితోపాటు ఆలయానికి రూ.5వేలు రుసుము చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

## భక్తులందరికీ సంతృప్తికర దర్శనం

**- ఆన్‌లైన్ సేవలు విస్తృత పరచాలి - వైదిక కార్యక్రమాలు శాస్త్రసోక్తంగా నిర్వహించాలి**

**- దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్**



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్

**కాణిపాకం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులందరికి సంతృప్తికర దర్శనం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్ ఆలయ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కాణిపాకం దేవస్థానంలో పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె. పెంచల కిషోర్,ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈమేరకు ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులందరికి సంతృప్తికర దర్శనం కల్పించాలని సూచించారు. అలాగే భక్తుల పట్ల ఆలయ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.అలాగే భక్తుల సౌకర్యార్థం అమలు చేస్తున్న ఆన్‌లైన్ సేవలను దేవస్థానంలో విస్తృత పరచాలని, పేపర్ లెస్ ఈఆఫీస్‌ను నిర్వహించాలని సూచించారు. అలాగే దేవస్థానంలో అర్హులైన అర్చకులకు ప్రమోషన్‌లు కల్పించాలని ఆలయ అధికారులను హరిజవహర్‌లాల్ ఆదేశించారు. ముఖ్యంగా ఆలయంలో ప్రతి రోజూ స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు, వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించాలని ఆలయ అర్చకులు, వేదపండితులకు సూచించారు. అలాగే దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధ కార్యక్రమాలపై ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్ ధనపాల్, ధనుంజయ, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.





## మమ్మల్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచండి

### కలువాయి సేవ్ ఉద్యమకారులు

**కలువాయి (నెల్లూరు), డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించే దిశగా ప్రభుత్వ పెద్దలు ,అధికారులు, కలువాయి మండల వాసుల మొర ఆలకించాలని కలువాయి సేవ్ ఉద్యమకారులు వెల్లడించారు. ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ పరిధిలోకి మార్చేందుకు ప్రభుత్వం నుండి విడుదలైన గెజిట్‌ను మండల ప్రజలు వ్యతిరేఖిస్తు 25 రోజుల నుండి నిరసనలు,నినాదాలతో హోరెత్తించారు. అదే విధంగా మంగళవారం 15 వ రోజుకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తు ప్రజలు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిదులను కలిసిన జెఏసీ నేతలు జిల్లాలోని ప్రజా ప్రతినిదులను కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగే విధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతు మంగళవారం జెఏసి ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి వారికి వినతి పత్రాలు అందజేశారు.

## పోలీసులకు రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలు, బ్రీత్ అనలైజర్ల పంపిణీ





**రేణిగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త.** రేణిగుంట విమానాశ్రయ ప్రాంగణంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని ప్రసాద్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తిరుపతి జిల్లా పోలీసులకు మంగళవారం 25 రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలు,36 అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల బ్రీత్ ఎనలైజర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. అందుకోసం వివిధ రకాల ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. గత ఏడాది జిల్లాలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. 1300 మంది క్షతగాత్రులు అయ్యారని 500 మంది పైగా ప్రాణాలు కోల్పోయినట్టు వెల్లడించారు. ప్రమాదాలపై అధ్యయనం జరిగిందన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణించడం, హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు ,మద్యం సేవించి ,అత్యధికమైన వేగంతో వాహనాలు నడపడం, రాత్రి సమయంలో నిద్ర లేకుండా డ్రైవింగ్ చేయడం కారణాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖ ద్వారా అనేక భద్రత ప్రమాణాలను అమలు పరుస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పకుండా స్వీయ భద్రతను పాటించాలన్నారు.

## రాజంపేట జిల్లా కేంద్రం కోసం జాతీయ రహదారి దిగ్బంధం

### ఉద్రిక్తంగా రాజంపేట, రైల్వే కోడూరులో జెఏసి సిద్ధం





రాజంపేట బంద్‌లో కడప రేణిగుంట జాతీయ రహదారిపై బైఠాయించిన జెఏసి నేతలు

**రాజంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త** రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి కడప రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరు లో జరిగిన బంద్ ఉధృతంగా మారింది.రాజంపేటలో జాతీయ రహదారిని జేఏసీ నేతలు దిగ్బంధం చేశారు.జాతీయ రహదారిపై బైఠాయించి రాకపోకలు అడ్డుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఉద్యమకారులకు నచ్చ చెప్పారు. రెండు గంటల తర్వాత రహదారిపై రాకపోకలు సాధ్యమయ్యాయి. రైల్వే కోడూరులో కడప రేణిగుంట జాతీయ రహదారి పై ఉద్యమకారులు టైర్లు కాల్చివేసి ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరులో ప్రజలు బంద్ పాటించారు. ప్రజలు స్వచ్ఛతంగా సహకరించారు. వ్యాపారులు దుకాణాలు మూసివేసి ఉద్యమంలో పాల్గొన్నారు. తెల్లవారుజామున జేఏఎస్ నేతలు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు వెళ్లి గేట్ ముందు బైఠాయించారు. బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. మరోవైపు రాజంపేట నియోజక వర్గ జనసేన నేత ఎల్లటూరి శ్రీనివాసరాజు, టిడిపి,బిజెపి, సిపిఐ ,సిపిఎం నేతలు బందులో పాల్గొన్నారు. ఆర్యవైశ్యులు బంద్ సందర్భంగా ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని వినతిపత్రం అందజేశారు. మహిళలు ఉద్యమంలో మేము సైతం అంటూ రాజంపేట పాత బస్టాండ్ లో గొబ్బియలు పాడుతూ రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో మహిళలు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జేఏసీనేతలు మాట్లాడుతూ ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలు గుర్తించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. రాజంపేట బంద్ లో జెఏసి నేతలు టి లక్ష్మీనారాయణ ,పూల భాస్కర్, ఎల్లటూరి శ్రీనివాసరాజు, పట్టుపోగుల ఆదినారాయణ, గీతాంజలి వెంకటరమణ, మహిళా నేతలు శ్రీలత ,వాణి వర్మ, రైల్వేకోడూరులో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి శెట్టి నాగేంద్ర , హేమరాజు, రమేష్,పఠాన్ మోలా ,డాక్టర్ సయ్యద్, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## లోకేష్ గుప్పిట్లో బందీగా హోంశాఖ

**రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాపై సిబిఐతో విచారణ జరిపించాలి : రామచంద్ర యాదవ్ డిమాండ్**

**పుంగనూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీ ణించాయని, మహిళలు, చిన్నపిల్లలపై దాడులు, అరాచకాలు నిత్యకృత్యమయ్యాయని భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆయన చిత్తూరు జిల్లా పుంగనూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం వల్లే ప్రజలు మార్పు కోరుకున్నారని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో ప్రతిరోజూ మహిళలు, చిన్నారులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, తీసుకున్న చర్యలు శూన్యమని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పుంగనూరులో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారాయో చెప్పడానికి తన కుటుంబానికి ఎదురైన ఘటనే ప్రత్యక్ష సాక్ష్యమని బోడె రామచంద్ర యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న తన కుమార్తె, ఆమె స్నేహితురాళ్లు ప్రయాణిస్తున్న కారును ఒక ఆకతాయి సుమారు పది కిలోమీటర్లు వెంబడించి, పుంగనూరు సమీపంలో అడ్డగించి, అయ్యప్ప మాలలో ఉన్న డ్రైవర్‌ను దుర్భాషలాడుతూ ఆడపిల్లలను భయభ్రాంతులకు గురిచేశాడని తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, నిందితుడిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, అలా చేయకపోగా బాధితులైన తన సిబ్బందిని, డ్రైవర్‌ను రాత్రంతా పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించి, మరుసటి రోజు కూడా డీఎస్పీ ఆఫీసులో గంటల తరబడి వేధించారని మండిపడ్డారు.

ఒక చిన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ పరిష్కరించగల సమస్యను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షి ంచడం వెనుక ఉన్న రాజకీయ కుట్ర ఏమిటని ప్రశ్నించారు.

## చర్మవాధులతో ఇబ్బంది పడుతున్న వైసిపి నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కాం కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చర్మ సంబందిత వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు .ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జైల్లో ఉన్న ఆయన చర్మవాధిలతో పాటు పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు.ఇదే విషయాన్ని జైలు అధికారులకు ఆయన తెలియజేశారు. దీంతో, ఈ విషయాన్ని జైలు అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు చెవిరెడ్డిని జైలు సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం మళ్లీ జైలుకు తరలించారు. ప్రస్తుతం చెవిరెడ్డి ఆరోగ్యం బాగుందని అధికారులు వెల్లడించారు. మరోవైపు, గత నెల కూడా వైద్య పరీక్షల నిమిత్తం చెవిరెడ్డిని ఆసుపత్రికి తీసకెళ్లారు. వెరికోస్ వెయిన్స్ తో బాధపడుతున్న ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

## కొబ్బరి రైతుల ఆదాయాన్ని పెంచుతాం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త :** కొబ్బరి ద్వారా విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు ఎకరాల్లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్,ఐదు ఎకరాల్లో ఇంక్యూబేషన్ సెంటర్‌తోపాటు రైతు ఉత్పత్తి సంస్థలను ప్రోత్సహించడం ద్వారా కొబ్బరి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి కార్యాలయం నుంచి కొబ్బరి పరిశ్రమ అభివీద్ధిపై వివిధ శాఖల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన రాజోలు నియోజకవర్గంలోని తూర్పుపాలెం,అమలాపురం నియోజకవర్గం మామిడికుదురు మండలం పెదపట్నం లంక ఉప్పలగుప్తంలో ఈ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.రాజోలు నియోజకవర్గంలో కొబ్బరి సాగు విస్తీర్ణం 25వేల ఎకరాల్లో ఉందని,వార్షిక ఉత్పత్తి 30నుంచి 40కోట్ల కొబ్బరికాయలు ఉంటుందన్నారు.ప్రస్తుతం రైతులు కొబ్బరి కాయల తొక్కలు తీసి,ఎండుకొబ్బరి కాయలను తమిళనాడు,కేరళ,కర్ణాటక రాష్ట్రాల మార్కెట్లకు పంపుతున్నారని,అక్కడే ప్రాసెసింగ్ చేసే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తున్నారన్నారు.

## సంస్కృత వర్సిటీలో భారతీయ విజ్ఞాన సమ్మేళనం





**తిరుపతి విద్య,డిసెంబర్ 23 ప్రభాత వార్త :** సమగ్రవికాసానికి భారతీయ చింతన అనే భావనతో డిసెంబర్ 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు దేశంలోని 32 రాష్ట్రాలనుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చే 1250 మంది ప్రతినిధులతో భారతీయ విజ్ఞాన సమ్మేళనం వైభవంగా జరుగనుంది. డిసెంబర్ 26 వ తేదీన జరగనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి, ప్రధానవక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఫ్, సర్ సంఘచాలక్ పరమ పూజనీయ మోహన్ భగవత్ జీ రానున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట, గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డా. జితేంద్ర సింగ్, ఎన్ఎస్ఎ బోర్డు సభ్యులు , డిఆర్‌డిఓ పూర్వ ఛైర్మన్ డా. సతీశ్ రెడ్డి, సిఎస్ఐఆర్ పూర్వ డైరక్టర్ జనరల్ డా. శేఖర్ మాండే , జాతీయ సంస్కృత వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి రానున్నారు.ఈ సమ్మేళనంలో 900 మంది ప్రతినిధులు శాస్త్రసాంకేతిక రంగాలలోని నూతన ఆవిష్కరణలు, భారతీయవిజ్ఞాన వైభవం గురించి తమ పరిశోధనాత్మకమైన , ఆలోచనాత్మకమైన పరిశోధనాపత్రాలను, పోస్టర్స్‌ను సమర్పించ నున్నారు. ఈ సమ్మే ళనంలో వివిధ పరిశోధన సంస్థల డైరక్టర్లు, విశ్వవిద్యాలయాల ఉపకుల పతులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగిం చనున్నారు.ఈ భారతీయ విజ్ఞాన సమ్మేళనం ఆధునిక సాంప్రదాయిక ల మధ్య ఒక వారధిగా నిలిచి అధ్యయన విషయాలని భారతీయ భాషల మాధ్యమంగా అందించనుంది. సాంకేతిక అధ్యయనానికి ఇంగ్లీషు మాత్రమే మాధ్యమం అనే భావనను తొలగించనుంది.విజ్ఞానం కేవలం ఆధునిక కాలంలో పాశ్చాత్యుల నుండే వచ్చింది అనే అభిప్రాయం సమాజంలో చాలామందిలో ఉంది, కానీ ఈ నాలుగు రోజుల సమ్మేళనం ద్వారా ప్రాచీనకాలంలోనే భారతదేశంలో ఖగోళ గణితవిజ్ఞానం, సిద్ధాంతవేదాంత జ్యోతిషం, పరిపూర్ణ ఆరోగ్యవిజ్ఞానం, వాస్తువిజ్ఞానం, భాషావిజ్ఞానం, వ్యవసాయం, పశుపాలన విజ్ఞానం, నిర్వహణవిజ్ఞానం, ధాతువిజ్ఞానం, శక్తి, వనరుల సంరక్షణ విజ్ఞానం, జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ విజ్ఞానం, వాతావరణ సముద్ర విజ్ఞానం, భారతీయ కళావిజ్ఞానం, సాంప్రదాయిక , పారంపరిక విజ్ఞానం వంటి అనేక జ్ఞాన విజ్ఞాన సంప్రదాయాలు ఏ విధంగా ఉన్నాయో సమాజానికి తెలియచెప్పాలన్నారు.

## ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉంది: మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమం,గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి డిఎస్ బివి స్వామిని దివ్యాంగులు కలసి...ఇటీవల దివ్యాంగులు 7వరాలు (ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,అమరావతిలో దివ్యాంగ్ భవన్,స్థానిక సంస్థల్లో ప్రాతినిద్యం,క్రీడలకు ప్రోత్సాహం ప్రత్యేక ఆర్థిక సబ్సిడీలు,బహుళ అంతస్తుల ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్‌ఫ్లోర్ కేటాయింపు,వైద్య సామాజిక భద్రత) ప్రకటించినందుకకు గాను సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్,మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం,గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో దివ్యాంగులకు రూ.6ఫించన్లు ఇస్తున్నాం,దివ్యాంగులు ఉచితంగా త్వరలో త్రీ వీలర్స్ (రెట్రోఫిటెడ్ మోటారు వాహనాలు) అందిస్తాం.రూ.17.50కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 10మంది చొప్పున 1750మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందిస్తాం,దివ్యాంగుల కోసం విశాఖలో రూ.200కోట్లతో పారా స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తున్నాం,దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# క్రీస్తు సందేశం ప్రపంచానికి దిక్సూచి

## ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి

**పొన్నూరు, డిసెంబర్ 23,ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు సందేశం ప్రపంచానికి దిక్సూచి అని, ఆయన సూచించిన మార్గం అనుసరణీయమని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి అన్నారు. స్థానిక సివిల్ కోర్టులో సోమవారం రాత్రి సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రుక్మిణి మాట్లాడుతూ ప్రేమ, జాలి, కరుణ, నిజాయితీ తదితరాలను సమాజంలోని పేదలపై సూచించాలని ఏసుక్రీస్తు బోధించారన్నారు. ఆయన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజానికి మేలు చేసే విధంగా మసలుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజు మాట్లాడుతూ సమాజంలోని పేదలను, పీడితులను, బాధితులను ఆదుకోవాలని ఏసుక్రీస్తు సూచించిన వాక్యాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజంలోనివారికి చేయూతనివ్వాలన్నారు. తొలత క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. పాస్టర్ లెనిన్ క్రీస్తు జననాన్ని, సమాజానికి చేసిన సేవలను వివరించారు.ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది తుమాటి రమేష్, ఎజిపి వట్టికూటి లీలాప్రసాద్, మల్లెల ఈరేషు, కంచర్ల సుబ్బారావు, అంకమ్మరావు, బొనిగల రాజారావు తదితరులు పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తు పుట్టిన రోజు పండుగే క్రిస్మస్

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 23,ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు పుట్టిన రోజును పండుగగా జరుపుకునే వేడుకలనే క్రిస్మస్ అని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వివిధ కార్యాలయాలు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమకు పుట్టినరోజు, శాంతికి సందేశం, సమాజాంలో ఉన్న అసమానతలను అధిగమిస్తూ, మతాలకు అతీతంగా అందరూ సమానంగా జీవించాలన్నారు. ప్రతి వ్యక్తిలోనూ ఉన్న మంచితనాన్ని గుర్తించి, పరస్పర గౌరవంతో ముందుకు సాగినప్పుడే నిజమైన మానవత్వం వెలుగులోకి వస్తుందన్నారు. తొలుత క్రిస్మస్ కేక్ కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ వేమూల శ్రీనివాసరావు, ఎపిఎం జోజిబాబు, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ మదల వెంకటేశ్వరరావు, గుంటూరు రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు, నిడుబ్రోలు టిడిపి అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్‌బాబు, మాజీ మునిసిపల్ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, చలమశెట్టి సీతారామయ్య, జిల్లా మహిళా ప్రతినిధి దొక్కు రామాదేవి, జనసేన నాయకులు దేశంశెట్టి సూర్య, తాళ్ళూరి అప్పారావు, ఆరిమండ విజయకుమార్, తాడికొండ రవిచంద్ర, చిలకా రవి, అద్దేపల్లి ప్రవీణ్, నిమ్మగడ్డ వెంకట ధర్మారావు, చల్లా సుశీలరావు, నన్నం రాజు, కూరపాటి శ్రీను, బద్దెల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు : ఎడిఎ

**పొన్నూరు, డిసెంబర్ 23,ప్రభాతవార్త:** ఎరువుల వ్యాపారులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి హెచ్చరించారు. స్థానిక ఎడిఎ కార్యాలయంలో మంగళవారం ఎరువుల దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రైతులకు యూరియా అవసరమైనందున దుకాణదారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రోజు డీలర్లు తమ వద్ద ఉన్న స్టాకు వివరాలను తెలియజేయాలని, అంతేకాకుండా షాపు వద్ద బోర్డుపై స్టాకు వివరాలను తప్పని సరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎరువులు కొనుగోలు చేసే రైతులకు ఇతర పురుగుమందులు తదితరాలను అంటగట్టరాదన్నారు. వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు, రైతు సేవా కేంద్రాలకు ఆయా గ్రామాల్లో వేసిన పంట విస్తీర్ణమును బట్టి యూరియాను కేటాయించనున్నట్లు చెప్పారు. రైతుల వద్ద నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన సంబంధితులపై కఠిన చర్యలు తీసుకొంటామని, అవసరమైన కేసులు కూడా నమోదు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, ఎంపిఈఓ సురేష్‌బాబు తదితరులున్నారు.



# నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి

## -మండల వ్యవసాయ విస్తరణాధికారి ప్రియదర్శిని

**చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 23,ప్రభాతవార్త:** రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని ఆదేశించారు. మండల కేంద్రమైన చేబ్రోలు వ్యవసాయశాఖ కార్యాలయంలో మంగళవారం ఎరువుల డీలర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులకు అవసరమైన మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర తదితర విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలు తదితరాలకు షాపుల వద్ద నుంచి రశీదులు పొందాలని వ్యవసాయాధికారి ప్రియదర్శిని కోరారు.



# ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

## -కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు

**ములుకుదురు(పొన్నూరు), డిసెంబర్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీభూ నీళా రాజ్యలక్ష్మి సమేత శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ముక్కోటి పర్వదినానికి సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 6గంటలకు స్వామి, అమ్మవార్లను ఉత్తర ద్వారా నుంచి భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. భక్తులకు రాకకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు కూడా క్యూ పద్ధతి పాటించి ప్రశాంతమైన వాతావరణంలో సా ్వమివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందాలని కార్యనిర్వహణాధికారి కోరారు.



# ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టడం వలన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు

## -శ్రేష్ఠ రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఛైర్మన్ కుటుంబరెడ్డి

**కొల్లిపర, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టడం వలన ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడపవచ్చునని శ్రేష్ఠ రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఛైర్మన్ నేర్ల కుటుంబరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర ఆరిమండ వారి కళ్యాణ మండపంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రేష్ఠ డైరెక్టర్ ఉయ్యూరు సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుటుంబరెడ్డి మాట్లాడుతూ రైతులు నూతన పరిజ్ఞానంతో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రతిరైతు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన బిపి, షుగర్ లాంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మంచి ఆదరణ లభిస్తుందని, అంతే కాకుండా మార్కెట్‌లో కూడా మంచి ధర రావడానికి అవకాశం ఉందన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన పంటలకు రైతులే సొంతంగా ధర నిర్ణయించే అవకాశం ఉందన్నారు. అనంతరం విజ్ఞాన్ యూనివర్శిటి విద్యార్థులు, రైతులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విహెచ్‌ఎలు రవితేజ, మాధవి, శ్రేష్ఠ డైరెక్టర్లు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉయ్యూరు నాగిరెడ్డి, రైతులు కల్లం వీరారెడ్డి, బొంతు గోపాలరెడ్డి, భీమవరపు శేషరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ వద్దు బ్రో

**గుంటూరు క్రైమ్, డిసెంబర్23,ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలు రహిత సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేయాలని పోలీసు ఉన్నతాధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.డ్రగ్స్ వద్దు బ్రో,సంకల్పం కార్యక్రమానికి పోలీసు అధికారులు శ్రీకారం చుడుతూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్,విద్యార్థిని,విద్యార్థులు భారీ ర్యాలీతో గాంధీ పార్క్ నుండి ఈస్ట్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వరుకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐజీ సర్వ శ్రేష్ఠి త్రిపాఠి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి పోలీస్ శాఖ,ప్రజాప్రతినిధులు మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరం అని అన్నారు. సమిష్టిగా కృషి చేసినప్పుడు మాత్రమే సామాజిక శత్రువును ఓడించగలమని తెలిపారు. ఈగల్ ఐజీ ఆర్కే రవికృష్ణ మాట్లాడుతూ నేటి యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య మాదకద్రవ్యాల వ్యాసనమన్నారు. యువ శక్తి సమృద్ధిగా ఉన్న భారత దేశాన్ని దెబ్బతీయలనే ఉద్దేశ్యంతో శత్రు దేశాలు నార్కోటిక్ టెర్రరిజాన్ని ప్రోత్సాహిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలను కేవలం అవగాహన ద్వారా మాత్రమే నిర్మూలించగలమని తెలిపారు. ప్రజలు,నేటి యువత మాదకద్రవ్యాల మహమ్మారికి దూరంగా ఉండాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా యూనివర్సిటీలు, కాలేజీలు, పాఠశాలలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్ల రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశ నిర్దేశంతో రాష్ట్రంలో మాదకద్రవ్యాలను మూలాలతో సహా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారని తెలియజేశారు. ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించడం వల్ల యువత తమ ఉజ్వాల భవిష్యత్ ను కోల్పోతారని మాదకద్రవ్యాలు అనేవి కుటుంబాన్ని కుంటుపరుస్తాయని,వాటి జోలు వెళ్లి బంగారు భవిష్యత్తును ఎవ్వరూ నాశనం చేసుకోవద్దని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్,లాలాపేట సిఐ,పాత గుంటూరు సిఐ పాల్గొని ఎటువంటి అవాంఛనియ సంఘటనలకు తావివ్వకుండా సమర్ధవంతమైన బందోబస్తు ను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.





# నేర సమీక్షా సమావేశం

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 23జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులతో మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠి త్రిపాఠి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు,మాదకద్రవ్యాల నివారణ వల్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రతి రోజు రెండు పూటలా రోల్ కాల్ నిర్వహించి వారు చేస్తున్న విధులు గురించి సమీక్ష నిర్వహించాలన్నారు. ప్రజల ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కార చర్యలు చూపించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, రోడ్డు భద్రత నియమాలు ఉల్లంగించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి పోలీసు స్టేషన్ లో ముఖ్యమైన10మంది రౌడీషీటర్లను ఎంపిక చేసి వారిపై నిఘా ఉంచి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నివారణ కొరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఏ వ్యక్తి పై అయిన ఒక్క మాదకద్రవ్యాలు కేసు నమోదు అయిన అతని పై సస్పెక్ట్ షీట్ నమోదు చేయాలని అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పోలీసు అధికారి రోడ్డు ప్రమాద నివారణ కొరకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలియ జేశారు. ఎక్కువగా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయో ఆ ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్ లు,జీబ్రా లైన్స్, మొబైల్ స్టాప్ బోర్డు లు,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. డయల్ 100,112 అందే కాల్స్ కు స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి.రమణమూర్తి(అడ్మిన్), ఏ.హనుమంతు(అడ్మిన్), డిఎస్పీలు,సిఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఒరిస్సా గవర్నర్ కంభంపాటికి స్వాగతం పలికిన అధికారులు

**పొన్నూరు, డిసెంబర్ 23,ప్రభాతవార్త:** ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు మంగళవారం నిడుబ్రోలు బంధువుల ఇంటిలో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. నిడుబ్రోలుకు వచ్చిన గవర్నర్ కంభంపాటి హరిబాబును తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. పలువురు కూటమి నాయకులు కూడా గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా పోలీసులు దారి పొడవునా పెద్ద ఎత్తున పోలీసులను మోహరింపజేశారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



**కంభంపాటిని కలిసిన బిజెపి నాయకులు:** నిడుబ్రోలుకు వచ్చిన ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబును బిజెపి నాయకులు గుండు శ్రీనివాసరావు, భట్టిప్రోలు రామకృష్ణ, గురుబాలు, కంచాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, తోట జనార్ధనరావు, చిలకపాటి లక్ష్మీనారాయణరావు తదితరులున్నారు.

# క్రీస్తు జన్మదినం లోకానికి వెలుగు

**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** క్రీస్తు జన్మదినం లోకానికి వెలుగును తీసుకొచ్చిందని ప్రత్తిపాడు శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని పుల్లడిగుంట ఎస్టీ కాలనిలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభకాంక్షలు చెప్పారు. అనంతరం అయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఏసు చూపిన శాంతిమార్గంలో పయనించాలని, ఏసుక్రీస్తు ప్రేమ, శాంతి, కరుణకు ప్రతిరూపమన్నారు. అందరు సోదర భావంతో జీవించాలన్నారు.లోకకళ్యాణం నిమిత్తం యేసుక్రీస్తు మనుష్య కుమారునిగా కన్యక గర్భంనందు ఈ లోకంలో జన్మించారని తెలిపారు. ప్రతిఒక్కరు మంచి నడవడిక, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రపంచానికి శాంతియుత మార్గాన్ని చూపి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని తన రక్తాన్ని చిందించిన త్యాగమూర్తి యేసుప్రభువు అన్నారు.యేసు జన్మదినం ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన జరుపుకుంటామని, ఆ రోజుకు నెలరోజులు ముందునుంచి ప్రపంచ వ్యాప్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలు, ప్రార్థనలు జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. కులమతాలకు అతీతంగా ఈ వేడుకలు అందరము కలిసికట్టుగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ కలిసి మంచి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చుకున్నామని గుర్తుచేశారు. అందరు అన్నదమ్ములవలె కలిసి మెలిసి జీవించి, అన్నిరంగాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. యేసు చూపిన మార్గంలో కలిసి వెళ్దామని పిలుపునిచ్చారు. అనంతరం క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉప్పుటూరి చారిటబుల్ సేవాట్రస్టు అధినేత ఉప్పుటూరి చిన్నారాములు, గింజుపల్లి వెంకటేశ్వరావు, కాలనీ వాసులు, కూటమి నేతలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ వార్షిక సదస్సులో మల్లిక స్పైయిన్ సెంటర్‌కు 3 జాతీయ అవార్డులు

**గుంటూరు వెస్ట్, డిసెంబర్ 24,ప్రభాతవార్త:** గుంటూరులోని మల్లిక స్పైయిన్ సెంటర్ చీఫ్ ఆఫ్ స్పైయిన్ సర్వీసెస్ అయిన డా. జె. నరేష్ బాబు ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ నిర్వహించిన 70వ వార్షిక జాతీయ సదస్సులో మూడు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు గెలుచుకుని ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలుగు రాష్ట్రాలకు గొప్ప గుర్తింపు తీసుకొచ్చారు.అందులో మొదటిగా హెచ్‌కే టీ రజా గోల్డ్ మెడల్ - 2024 ఉత్తమ స్పైయిన్ పరిశోధన వెన్ను నొప్పి తో బాధపడే వారిలో ఎవరికి ఎండోస్కోపిక్ స్పైయిన్ సర్జరీ సరైనది అన్న అంశంపై చేసిన వినూత్న పరిశోధనకు గాను డా. నరేష్ బాబుకు హెచ్‌కే టీ రజా గోల్డ్ మెడల్ - 2024 లభించింది. ఈ అవార్డు గువాహటిలోని సరూసజాయ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన ఘనమైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ల సమక్షంలో అందజేయబడింది. రెండవది ఎస్.పీ. మండల్ గోల్డ్ మెడల్ - 2025 ఇన్నోవేటివ్ రేషనల్ ఆర్థోపెడిక్రోస్ జువారీ జీవన శైలీ కార్యకలాపాలు లంబార్ డిస్క్ ఆరోగ్యం, అరుగుదల మరియు నడుము నొప్పిపై ఎలా ప్రభావం చూపుతాయో విశ్లేషించిన పరిశోధనకు గాను డా. నరేష్ బాబుకు ఎస్.పీ. మండల్ గోల్డ్ మెడల్ - 2025 వరించింది.ఈ అధ్యయనంలో 100 లంబార్ డిస్కులపై డైనమిక్ ఎంఆర్ఐ రేడియోమిక్స్ విశ్లేషణ చేయడం ద్వారా, డిస్క్ డిజెనరేషన్‌ను శాస్త్రీయంగా, ఆబ్జెక్టివ్‌గా వివరించారు. ఈ అవార్డు రాబోయే ఏడాది అహ్మదాబాద్ లో జరిగే ఐఓఏ వార్షిక సదస్సు ప్రారంభోత్సవంలో అధికారికంగా ప్రదానం చేయనున్నారు.మూడవది గోల్డెన్ జూబిలీ ఒరేషన్ అవార్డు - 2025 ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్‌లో అత్యున్నత గౌరవంగా భావించబడే గోల్డెన్ జూబిలీ ఒరేషన్ అవార్డు - 2025 కు డా. నరేష్ బాబు సర్వైకల్ స్పాండిలైటిస్ తద్వారా వచ్చే నరముల పై వత్తిడి గురించి జరిపిన పరిశోధనకు గెలుచునున్నారు. ఈ పరిశోధన విశేషాలను ప్రతిష్టాత్మక ప్లీనరీ సమావేశంలో ప్రసంగించారు. ఇది ఇప్పటివరకు ప్రచురితమవని , ఒరిజినల్ పరిశోధనకు ఇచ్చే అత్యంత ప్రతిష్ఠాత్మక అవార్డు. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పరిశోధనకు ఈ అవార్డు లభించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ప్లీనరీ సమావేశానికి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించడం విశేషం.డా. నరేష్ బాబు పరిశోధనలు రోజువారీ వెన్ను సమస్యల మూలాలను గుర్తించి వాటిని సమర్థవంతంగా పరిష్కరించడానికి అవసర మైన సూచనలు ప్రతిపాదించడం క్రేంద్రీకరించడమే కాక, ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతలు, మరియు రోగి ప్రయోజనాలపై స్పష్టమైన దృష్టి కలిగి ఉన్నాయని పలువురు జాతీయ స్థాయి సీనియర్ ఆర్థోపెడిక్ నిపుణులు ప్రశంసించారు.ఈ మూడు జాతీయ అవార్డులు డా. నరేష్ బాబు వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా, తెలుగు రాష్టాలకు చెందిన గుంటూరులోని మల్లిక స్పైయిన్ సెంటర్ జాతీయ స్థాయిలో ఒక ప్రముఖ వెన్నెముక చికిత్సా కేంద్రం గా గుర్తింప బడటం గర్వకారణం.






# ఈనెల 31న పెన్షన్లు పంపిణీ : ఎంపీడీవో విజయలక్ష్మీ

**కొల్లిపర, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** ప్రతి నెలా 1వ తేదిన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఈనెల 31వ తేదిన పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీడీవో విజయలక్ష్మీ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ ్మ మాట్లాడుతూ జనవరి 1వ తేదిన నూతన సంవత్సరం కావడంతో ఆరోజున పెన్షన్లు పంపిణీ ఉండదని, అందుకని ఈనెల 31వ తేదిన పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 9,526మందికి రూ.3కోట్ల99లక్షల5వేల500లను పెన్షన్ల క్రింద పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఎవరైనా 31వ తేదిన పెన్షన్లు తీసుకోకపోతే జనవరి 2వ తేదిన మిగిలిన వారికి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో పరిపాలనాధికారి కిషోర్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, తదితరులు ఉన్నారు.



# ఇంటి పన్ను చెల్లింపులను వేగ వంతం చేయాలి : ఎంపీడీవో

**కొల్లిపర, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :** ఇంటి పన్ను చెల్లింపులను వేగ వంతం చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మీ అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టి కాల్వలో ఉన్న మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లించాలన్నారు. గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా చూసుకోవాలన్నారు. దోమల మందులను కూడా పిచికారి చేయించాలని చెప్పారు. అదే విధంగా ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో చెల్లించే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. అంతే కాకుండా గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. సమావేశంలో పరిపాలనాధికారి కిషోర్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, తదితరులు ఉన్నారు.

# సీఎస్ఎస్ నిధులు నూరుశాతం వినియోగించాలి

**గుంటూరు వెస్ట్, డిసెంబర్ 23ప్రభాతవార్త:** జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాలకు మంజూరు చేసిన నిధులు నూరుశాతం నిర్దేశించిన కాలపరిమితి లో వినియోగించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా మంజూరు చేసిన నిధులు వినియోగం పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి, త్రాగునీరు,శానిటేషన్, విద్య, ఆరోగ్యం,పోషణ, మహిళ-బాలల అభివృద్ధి తదితర కార్యక్రమాలకు కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా మంజూరు చేసిన నిధులు, వాటి ద్వారా నిర్వహిస్తున్న పనులపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శాఖల వారీగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన విధులు, వాటిలో వినియోగించిన నిధులు, మిగిలిన నిధుల వినియోగానికి కార్యాచరణ ప్రణాళికను సోమవారం నాటికి పూర్తిస్థాయి నివేదిక విభాగాధిపతులు అందించాలని సూచించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఏపిసీ పద్మావతి, డీఈఓ సలీం భాష, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పురస్కారంతో కుమార్ రాజుకు సత్కారం

**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** విశ్వసాహితి కళావేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం వై జంక్షన్ వద్దనున్న ఎస్కేవీటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఆదివారం నిర్వహించిన గోదావరి కవితా తరంగాలు జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రచయితల సంఘం కార్యదర్శి బుర్రి కుమార్ రాజు పాల్గొని తన కవిత గానంతో, అందరిని ఊర్రుతలూగించి గోదావరి పురస్కారానికి ఎంపికైనట్లు విశ్వసాహితీ కళావేదిక చైర్పర్సన్ కొల్లి రమాదేవి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కవి కుమార్రాజును విశ్వసాహితీ కళావేదిక బృందం ఘనంగా శాలువా, మెమెుండో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్, విశ్వసాహితీ రథసారదులు రంగిశెట్టి రమేష్, మహమ్మద్ రఫీ, జంధ్యాల శరత్ బాబు, పరిమి సత్యమూర్తి, దుబ్బా తురగా సూర్యారావు, దుబ్బ భాస్కర్ రావు, తదితరులు కుమార్ రాజుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కుమార్ రాజు వివిధ సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ కవిత గానంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.



# క్రికెట్ స్టేడియం తయారీలో హర్షన్ కు జిల్లాలో 3వ స్థానం

**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని నాజ్ సెంటర్ వద్దనున్న సెయింట్ జోసెఫ్ బీఈడీ కళాశాలలో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి కెరీర్ గైడెన్స్ పోటీల్లో వట్టిచెరుకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తన ప్రతిభను చాటి బహుమతి గెలుచుకున్నట్లు బిసి బాలుర హాస్టల్ వార్డెన్ తోట సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ..మా వసతి గృహంలో ఉంటూ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న కన్నెబోయిన హర్షన్ అనే విద్యార్థి క్రికెట్ ఆటపై తనకున్న ఇష్టాన్ని తెలియజేస్తూ, తన సొంత పరిజ్ఞానముతో అట్టముక్కలను వినియోగించి క్రికెట్ స్టేడియాన్ని తయారుచేసినట్లు చెప్పారు. న్యాయనిర్ణేతలు విద్యార్థి హర్షన్ తయారుచేసిన క్రికెట్ స్టేడియాన్ని పరిశీలించి జిల్లా స్థాయిలో మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతమ్మ, కోచ్ యుగంధర్, మోటివేటర్ ఎస్.కె భాష, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయిలో బహుమతి సాధించిన విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు నిర్వహించి రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఉత్తమ బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.



भारतीय गुणवत्ता परिषद
QUALITY COUNCIL OF INDIA
QCI Creating an Ecosystem for Quality

Honouring the legacy of our beloved former Prime Minister, Bharat Ratna Late Shri Atal Bihari Vajpayee, aligned with the **Hon'ble Prime Minister Shri Narendra Modi**'s vision of Viksit Bharat 2047, and under the guidance of Shri Piyush Goyal, Hon'ble Minister of Commerce and Industry, on the eve of **Sushasan Divas**,

## Quality Council of India is Raising the Benchmark for Growth

# Introducing Next-Gen Reforms




QCI's Commitment

**In the last few years, QCI has been trying to transform India's quality ecosystem, making accreditation faster, smarter, and more accessible, with reforms that have delivered:**

**Clean Air Priority**
New accreditation scheme for calibration of air quality monitoring equipment

**Digital Ease**
NABL Portal revamp with **23,000+** test options and **2,500+** equipment types for smooth, hassle-free processing

**Rewarding Excellence with Ease**
Labs with **10+ years** of strong performance get simple desktop surveillance

**ZED Made Faster, Digital**
ZED Bronze Certification in **24 hours** and end-to-end online process for ZED Certification

**Fast Recognition**
**48-hour** recognition for Soil Health Card Labs and MELT Scheme Labs

**Longer Accreditation for Labs**
Labs now get **4-year** accreditation instead of **2 years**

*Our Humble Attempts: Listening to Stakeholders, Driving Change*

## QCI's Bold Reforms for Viksit Bharat

Building on the progress of our quality journey, we now accelerate the trajectory, driving the next wave of transformation.

*The Big Leap Forward*

### Powering the Quality Engine

**Unveiling the Q Mark - *Desh ka Haq***
Know your lab, hospital, and MSME through the QR-coded Mark of Quality. Full Disclosure, No Fake Certificates

**From Inspection to Trust**
Less paper. Less time. Fewer inspections. Higher trust. A low-friction ecosystem

**Expanding Assessor Pool across Boards and Divisions**
Lowering entry barriers to bring young experts to reach the last mile

**Quality Setu**
A secure ticket-based system for time-bound grievance and feedback resolution

**One-Stop Accreditation Platform**
Launching a single, paperless modular platform to replace multiple accreditation portals

### Industry & MSMEs

NDIE — National Division for Industry Excellence

***Empowering India's Economic Backbone-Our 6 Crore+ MSMEs***

**QCI-Industry Partnership**
QCI to mentor & support Tier-2 & Tier-3 suppliers to achieve ZED and Lean certification

**Making Indian products ready for global standards**
**1,00,000 MSMEs** and **SHGs (ODOP)** to be trained in quality, packaging and branding in 2026

**Shop floor Best Practices Playbook for MSMEs**
Empowering every small business to get accustomed to global quality practices, strengthening everyday shop floor performance

**Reducing Fees for ZED and Lean Certification**
Ensuring access affordability, quality and recognition to India's last mile entrepreneur

### Industry & Labs

NABL — National Accreditation Board for Testing and Calibration Laboratories

***Endeavouring to make India the Testing Capital of the World***

**Introducing Model Scope for Medical Testing Laboratories**
Ensuring uniformity in accredited scope of medical laboratories

**Technical Skilling for Laboratory Personnel**
**5,000** lab personnel to be trained in technical skills in 2026 to build a stronger, safer national testing ecosystem

**Self-declaration for Authorized Signatories**
Approval of proposed signatory for NABL assessor within **48 hours**

**Allowing 48-hour Scope Extension**
Removing long waits for laboratories to expand services-approval for similar product/method/test/analyte under existing scope

**Zero Additional Fee**
Eliminating additional fee for product-based accreditation when test parameters are already covered

### Healthcare

NABH — National Accreditation Board for Hospitals and Healthcare Providers

***Driving Patient Safety First, in Every Hospital, Every Pincode***

**Direct, trusted guidance through NABH's MITRA programme-no middlemen**
Trained, verified mentors officially empanelled to guide hospitals, especially in smaller towns

**Relaxed Occupancy Norm**
Opening accreditation to hospitals at **20% occupancy**

**Graded Penalties**
Shifting from blanket bans to graded penalties with guidance and course correction

**Gunvatta Pathshala**
Role-based skilling for doctors, nurses, and technicians in patient safety and accreditation

**Desktop Surveillance for Consistent Performers**
AI-assisted form filling and desk-based monitoring to reduce on-site inspections for consistently performing hospitals

NABCB — National Accreditation Board for Certification Bodies

***Ensuring Local Products Reach Global Markets***

**Introducing Accredited Certification for Indigenously Manufactured Products**
Ensuring seamless acceptance of Indian Products across Global Supply Chain

**Quality Passport for Indian Products & Services**
Globally aligned NABCB accredited Certifications for Faster Market Access

**Quality in New-Age Tech Areas**
Fast track accreditation of Certification Bodies for Drones and Cybersecurity Sectors

*As we soar towards our national vision, we remain firmly grounded in our purpose.*

*Scan to Know more*

QCI BOARDS: NABCB, NABH, NABL, NABET, NBQP

QCI DIVISIONS: PADD Project Analysis and Documentation Division; PPID Project Planning & Implementation Division; NDIE; QCI Strategy & Policy Division

QCI INITIATIVES: गुणवत्ता गुरुकुल; गुणवत्ता संकल्प; SARPANCH SAMVAAD; Quality City Nashik; ONDC FOUNDED & SUPPORTED BY QCI

*This pictorial representation of map of India does not purport to be the political map of India and is not in conformity with the map of India as published by Survey of India

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14